
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

మంగళవారం 22 ఆగస్టు 2017



బ్రాందీషాపును ముట్టడించేందుకు తరలివస్తున్న మహిళలు

ఊరంతా కదిలింది

- వడ్డిగూడెం సరిహద్దుల్లో మద్యం దుకాణం ఏర్పాటు
- 700 మంది మహిళల ఆందోళన.. షాపు ముట్టడి
- పరిస్థితి ఉద్రిక్తం.. పోలీసుల మోహరింపు
- షాపు తొలగింపునకు యజమాని అంగీకారం

అది సంపూర్ణ మద్య నిషేధ గ్రామం. ఆ ఊరిలో ఎక్కడా మద్యం దొరకదు. మద్యపాన ప్రియులు సైతం ఊరవతల మద్యం సేవించి వెళ్లాలే తప్ప.. ఊరిలోకి మద్యం సీసాను కూడా పట్టుకుని వెళ్లనివ్వరు. అంతటి కట్టుబాటు ఆ ఊరి సొంతం. అటువంటి గ్రామ సరిహద్దులో మద్యం దుకాణం వెలిసింది. ఇది ఆ ఊరి మహిళలకు ఆగ్రహం తెప్పించింది. అంతే నడుం బిగించారు. ఆ షాపును తొలగించాలని ఉద్యమించారు. షాపు యజమానితో వాగ్వాదానికి దిగారు. ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు వచ్చారు. ఇరు వర్గాలతో చర్చించారు. 20 రోజుల్లో దుకాణం తొలగించేందుకు యాజమాన్యం అంగీకరించడంతో పరిస్థితి చక్కబడింది. 16లో



వ్యర్థం.. అనర్థం

- జంగారెడ్డిగూడెం బైపాస్‌లో రసాయన వ్యర్థాలు
- నెల రోజులవుతున్నా పట్టించుకోని అధికారులు

జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డును ముంచెత్తే రసాయన వ్యర్థాలు

జంగారెడ్డిగూడెంలోని లక్షలాది మంది ప్రజలకు నెల రోజులుగా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న సమస్య ఇది. జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డుపై వెళుతున్న వేలాది వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సమస్య ఇది. స్థానికంగావున్న ఓ కర్మాగారం నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాలు.. పొంగిపొర్లి రోడ్డుపైకి చేరినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇవి తెట్టులా తేరి.. దుర్వాసన వెదజల్లుతూ.. ప్రమాద భరితంగా మారాయి. ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదానికి గురవుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

■ వివరాలు 16వ పేజీలో..



ఇప్పట్లో బదిలీ కాను

కలెక్టర్ కె.భాస్కర్

'మీరందరూ అనుకుంటున్నట్లు ఇప్పట్లో నేను ఎక్కడికీ బదిలీ కాను. ఇక్కడే ఉంటాను. నా బదిలీపై ఊహాగానాలు.. పుకార్లతో కాలం గడపవద్దు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దు' అని జిల్లా కలెక్టర్ భాస్కర్ అధికారులకు తేల్చి చెప్పారు. 3లో..

ఉద్యాన వర్శిటీకి అటవీ భూములిస్తే

పరిశోధన ఫలాలు


- భూముల బదలాయింపుపై చిగురిస్తున్న ఆశలు
- ఫారెస్ట్ కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- అంతరించే వృక్ష జాతుల పరిరక్షణకు అవకాశం
- వైస్ ఛాన్సలర్ చిరంజీవిచౌదరి హామీతో కదులుతున్న ఫైల్



(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి): వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయానికి అటవీ భూముల బదలాయింపుపై ఆశలు చిగురిస్తున్నాయి. ఒకప్పటి ఐఎఫ్ఎస్ అధికారి.. ప్రస్తుతం ఉద్యానవన శాఖ కమిషనర్‌గావున్న చిరంజీవిచౌదరి వైస్ ఛాన్సలర్‌గా కూడా ఉండటమే దీనికి కారణం. అటవీ శాఖపై పూర్తి పట్టువున్న ఆయన ఈ భూములను డీనోటిఫై చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. స్థానిక అవసరాల కోసం బదలాయించే అవకాశం ఉందని వివరించారు. దీంతో విశ్వ విద్యాలయ - మిగతా 15లో..



విశ్వ విద్యాలయంలో పండ్ల జాతి చెట్లతో పచ్చదనం



తీరంలో.. డాల్ఫిన్‌లు

- రెండేళ్లుగా సంచారం
- ఈ మధ్యనే పెరిగిన డాల్ఫిన్ల సంతతి
- తీరం నుంచి ఐదు కిలోమీటర్ల ఎగువున సంచారం
- అప్పుడప్పుడు తీరానికి రాక.. పర్యాటకానికి ఇదొక ఊతం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మన సముద్రతీరంలో డాల్ఫిన్ల కదలికలు కనిపిస్తున్నాయి. అప్పుడప్పుడు తెల్లవారు జామున పదుల సంఖ్యలో తీరంలో కనిపిస్తున్నాయి. సముద్ర కెరటాలు నిలకడగా ఉన్నప్పుడు పశ్చిమ తీరాన వచ్చిపోతూ ఆనందం కలిగిస్తున్నాయి. కొన్నాళ్ళ క్రితం మోళ్ళపర్రు తీరానికి చేరువగా వచ్చేవి. రానురాను తీరం అభివృద్ధి చెందితే పర్యాటకులను ఆకర్షించవచ్చని - మిగతా 15లో..





● కామెంట్

కాపులను బీసీల్లో చేర్చొద్దు..



కాపులను బీసీల్లో చేరిస్తే సహించేది లేదు ఉద్యమిస్తాం. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో బీసీల సంక్షేమానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా హక్కులను కాలరాస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకపడ్డ బీసీల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టింది ఏమీ లేదు.. కాపులను బీసీల్లో చేరిస్తే వచ్చే ఎన్నికల్లో మా మద్దతును ఉపసంహరించుకుంటాం..

బీసీ సంఘం జాతీయ నాయకుడు జి.వెంకటేశ్వరరావు

● మానని గాయం..

చెయ్యిని మాత్రమే కోల్పోయా ఆత్మస్థయిర్యాన్ని కాదు..

అందరిలా నాకు రెండు చేతులూ సక్రమంగా లేవు..అయితేనే పని చేయడానికి చేతులే కాదు అత్మవిశ్వాసం కూడా ఉండాలని నమ్మినదాన్ని.. ఆత్మస్థయిర్యాన్ని కోల్పోకుండా స్వశక్తిపై జీవిస్తూ నాబతుకు నేను బతుకుతున్నా అంటున్నారు పెంటపాడు మండలం రాచర్లకు చెందిన తాడి వెంకటలక్ష్మీ.. ఒక ఫ్యాక్టరీలో విధి నిర్వహణలో ఉండగా 2014 మార్చి 5న కుడిచేయి మిషన్‌లో పడింది. దీంతో ఆమెను విజయవాడ ఆస్పత్రికి తరలించగా ఆ చెయ్యిని తొలగించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఆమెను తిరిగి తీసుకుని పెరట్లో మొక్కలు పెంచేందుకు ఉపాధి కల్పించారు. కొద్ది నెలలు తరువాత ఆ ఉద్యోగం నుంచి కూడా తొలగించారు. ఒక పెట్రోలు బంకు యజమాని మార్క్ ఆమెకు ఉపాధినిచ్చి ఆదుకున్నాడు. ఇప్పుడు బంక్‌లో అందరితో సమానంగా పెట్రోల్ కొడుతూ తన ప్రతిభను నిరూపించుకుంటోంది. - తాడేపల్లిగూడెం అర్బన్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

ఓటును అమ్ముకోవద్దు.. నమ్ముకోండి..

వెంపరాల నారాయణమూర్తి, ఎన్నికల నిఘా వేదిక జిల్లా కో-ఆర్డినేటర్



ఓటు హక్కు విలువను, ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఓటును వ్యక్తిగతంగా కాక సామాజిక బాధ్యతగా గుర్తెరగాలి. ఓటు చాలా విలువైంది. దీని ద్వారా మనం సరైన పాలకులను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ప్రజలు డబ్బులు, ప్రలోభాలకు లొంగి సరైన వ్యక్తికి ఓటు వేయకపోతే రాబోయే ఐదేళ్లు చాలా నష్టపోవాల్సి వస్తుంది. సరైన వ్యక్తికి ఓటు వేయకపోతే మన సమాజాన్ని మనమే పాడుచేసుకున్నట్టు అవుతుంది. ఓటు హక్కు విలువ, దాని ప్రయోజనాల గురించి ఎన్నికల నిఘా వేదిక జిల్లా కో-ఆర్డినేటర్ వెంపరాల నారాయణమూర్తి మాటల్లోనే తెలుసుకుందాం..

ఓటు విలువ గురించి తెలపండి?

ప్రజాస్వామ్యమనే మహా వృక్షానికి ఓటు విత్తనంలాంటిది. విత్తనం మంచిదైతే ఆశించిన ఫలాలు సాధించగలం. విత్తనం సరైనది కానప్పుడు ఆకుల మీద పురుగు మందు చల్లినా ఉపయోగం ఉండదు. ప్రతి పౌరుడికి తాగు, సాగు నీరు, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, విద్యుత్, రహదారులు, ఆహారం, రక్షణ, న్యాయం మొదలైనవి అవసరం. వీటిని పొందడానికి ప్రజల తరపున ప్రతినిధిని ఎన్నుకుంటాం. ఆ ప్రతినిధి ద్వారానే పై అవసరాలు తీర్చుకుంటాం. అందుకే స్వచ్ఛమైన వ్యక్తిని ఎన్నుకోవాలి. అది ఓటు ద్వారానే సాధ్యమవుతుంది. ఓటును విలువైనదిగా ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

ఓటు ఏఏ అంశాలను ప్రభావితం చేస్తుంది?

కుటుంబ పోషణ, సమాజ సంక్షేమం, దేశ రక్షణను ఓటు ప్రభావితం చేస్తుంది. పాలనలో ప్రజలను భాగస్థులు చేయాలని 18 ఏళ్లు నిండిన స్త్రీ, పురుషులకు రాజ్యాంగం ఓటు హక్కు కల్పించింది. ఓటు హక్కు వంశ పారంపర్యంగా సంపాదించింది కాదు. వ్యక్తి తన ఇష్టం వచ్చినట్టు ఓటును ఉపయోగించుకోకూడదు. దేశ సంక్షేమం, రక్షణను కాపాడే ఓటు ద్వారా సమర్థులైన వారిని ఎన్నుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును పొందాలి. దానిని సామాజిక బాధ్యతగా గుర్తెరగాలి.

ఓటు హక్కుపై ప్రజలకు ఎలాంటి అవగాహన అవసరం?

ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత. నా ఓటు నా ఇష్టం అనే భావనను పోగొట్టాలి. ఓటు విలువపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నికల సంఘం ముందుకు రావాలి. ఓటు హక్కు ద్వారా మంచి పాలకులను ఎన్నుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందనే భావన ప్రజల్లో కలిగించాలి. పాఠశాల, కళాశాల విద్యలో విద్యార్థులకు ఓటు విలువ ప్రాధాన్యతను తెలియజేయాలి. ఓటుపై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ సేవా సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, కళాకారులు, సీనియర్ సిటిజన్ల సహకారం తీసుకోవాలి.

మనిషితో ఓటు బంధం ఎలాంటిది?

తుది శ్వాస విడిచే వరకు ఓటు మనతోనే ఉంటుంది. అటువంటి ఓటును అమ్ముకోకుండా, నమ్ముకోవాలి. ఓటు అనే ఆయుధాన్ని ఏ అర్హత లేకుండా రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించింది. దీనిని సక్రమంగా వినియోగించుకోవాలి. ఎన్నికల వ్యయాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ఎన్నికలకు వేల కోట్లు ఖర్చుచేయడం దేశ సంక్షేమానికి మంచిది కాదు. సమాజ సంక్షేమమే ధ్యేయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. అప్పుడే ఉన్నతమైన సమాజం రూపుదిద్దుకుంటుంది..

- ఏలూరు టూ టౌన్



మహిళలు ఏర్పాటు చేసుకున్న స్టాల్స్

ఆసరా..



కుటుంబాలను తీర్చిదిద్దుకుంటున్న డ్వాక్రా సంఘాలు

స్వయంగా స్టాల్స్ ఏర్పాటు చేసుకుని వస్తువుల విక్రయాలు

లాభాలు వస్తున్నాయంటూ మహిళల ఆనందం

స్వావలంబన దిశగా మహిళలు అడుగులు వేస్తున్నారు. తాడేపల్లిగూడెం ఒక్క పట్టణంలోనే 1,410 గ్రూపులు ఉన్నాయి. వీటన్నింటికి రుణాలు అందజేస్తున్నారు.. కొన్ని సంఘాలు స్వయంగా వస్తువులను తయారు చేసుకుంటే, మరి కొన్ని సంఘాలు బయట మార్కెట్‌లో తయారు చేసిన వస్తువులను తెచ్చి విక్రయాలు సాగిస్తున్నారు. ప్రభుత్వ రుణాలను వీరంతా సద్వినియోగం చేసుకుని ఆర్థిక సమస్యలను అధిగమిస్తున్నారు. వీరందరికీ ఇప్పుడు రెండు విడతలుగా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా రూ.3.55 కోట్లు, రెండో విడతగా రూ.3.25 కోట్లు విడుదలయ్యాయి. వీరందరికి మార్కెట్ వసతులను కల్పించేలా మంత్రి మాణిక్యాలరావు చర్యలు చేపట్టారు. స్థానిక బలుసులమ్మగుడి ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేయించారు. ఇటీవల తాడేపల్లిగూడెం పరిధిలోని డ్వాక్రా ఉత్పత్తుల మేళాను కూడా నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్వాక్రా ఉత్పత్తులను విక్రయించేందుకు బలుసులమ్మ గుడి ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు మంత్రి సాయం చేశారు. స్టాల్స్‌లో గాజులు, ఫాన్సీ, తినుబండారులు, చీరలు, చెప్పులు, బ్యాగులు తయారు చేసి విక్రయిస్తున్నారు. ఇలా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని ఆర్థికంగా మెరుగు పర్చుకుంటున్నారు. పిల్లల చదువు మొదలుకుని, కుటుంబ పోషణలో డ్వాక్రా మహిళల పాత్ర ఎంతగానో పెరిగింది. - తాడేపల్లిగూడెం అర్బన్

రుణసదుపాయం పెంచాలి : బేతా రత్నం, చీరల వ్యాపారం



నేను చీరలను విక్రయిస్తాను.. ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందజేయడం ఆనందదాయకం. ప్రభుత్వం బ్యాంకు ద్వారా మరిన్ని రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. వ్యాపారాన్ని విస్తరించకునే అవకాశం ఉంటుంది.

మంచి స్పందన వస్తోంది : అబ్దుల్ మాణిక్యం



తినుబండారాలు సొంతంగా తయారు చేస్తున్నాం. దీని వల్ల లాభాలు బాగానే ఉన్నాయి. క్యాలీటీలో రాజీపడకుండా తయారు చేయడం వల్ల ఇంటికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల స్టాల్స్ ఏర్పాటు చేసిన సమయంలో కూడా ప్రజల నుంచి స్పందన వచ్చింది.

పిల్లలను చదివించుకుంటున్నాం : ఎస్.కె.పర్వీనా



చెప్పులు, బ్యాగ్స్ వ్యాపారం బాగుంది. వీటిని విక్రయించడం ద్వారా కుటుంబానికి ఆసరగా ఉంది. పిల్లల చదువులకు దోహదపడుతున్నాయి. పిల్లల్ని చదివించుకునేందుకు ఈ వ్యాపారం ఎంతో ఉపయోగపడుతోంది.

ప్రగతి పథంలో ఉన్నాం : జాన్సిరాణి, సీఎంఎం



ఇక్కడ ఉన్న డ్వాక్రా మహిళలు ఎంతో శ్రద్ధగా వ్యాపారలు సాగిస్తున్నారు. తీసుకున్న రుణాలకు నూరశాతం న్యాయం చేస్తున్నారు. పట్టణంలో 1,410 డ్వాక్రా సంఘాలు ఉంటే అన్నీ సంఘాలు ప్రగతిపథంలో నడుస్తున్నాయి.

రజకుల చెరువులను రద్దుచేయొద్దు

సంఘ జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య

ఏలూరు రూరల్ : రజక వృత్తి చెరువులు రద్దుపర్చినా, విడకొట్టినా సహించేదిలేదని రజక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య హెచ్చరించారు. రజక కార్యకర్తల సమావేశంలో సోమవారం పలు గ్రామ సంఘాల సమస్యలు సంఘం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కట్లయ్య మాట్లాడుతూ రాజకీయ కారణాల వల్ల రజకులను ఇబ్బంది పెట్టేలా కొన్ని పంచాయతీలు, అధికారులు, వృత్తిదారుల చెరువులు విడగొట్టడానికి, రద్దుపర్చడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ఆలోచనలు విరమించుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. వృత్తిదారులకు కేటాయించిన చెరువుల్లో అనేక చెరువులు ఆక్రమణలపాలై చాలా చోట్ల ఆక్రమణదారులకు, రజకులకు ఘర్షణ జరిగి కోర్టులకు వెళ్లే పరిస్థితి తలెత్తుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం చెరువులపై సర్వే చేయించి అద్దెలు నిర్ణయించి రజకులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 909 గ్రామాల్లో 30 శాతం చెరువులు ఇవ్వలేదని, అధికారుల అలసత్వంతోనే ఈ పరిస్థితి నెలకొందన్నారు. సమావేశంలో సంఘ గౌరవాధ్యక్షుడు విదాల శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట నాగన్న, రజక నాయకులు ఊడిగ కోటయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నాయకుడు కట్లయ్య

ఇప్పట్లో ఎక్కడికీ వెళ్లను..

• నా బదిలీపై ఊహాగానాలు వద్దు • విధి నిర్వహణలో క్రమశిక్షణకు కృషి : కలెక్టర్ భాస్కర్



అధికారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భాస్కర్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

'నేను ఎప్పుడు బదిలీ అవుతానా.. అని చాలా మంది ఊహల్లో విహరిస్తున్నారు. నేనెక్కడికీ వెళ్లను. ఇక్కడే ఉంటా. ప్రభుత్వ ఆదేశాల మేరకే వ్యవహరిస్తా. లేనిపోని పుకార్లతో కాలం గడపవద్దు..' అంటూ జిల్లా కలెక్టర్ భాస్కర్ తెగేసి చెప్పారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో సోమవారం మాట్లాడారు. బయోమెట్రిక్ హాజరు, ఇ-ఫైలింగ్ విధానంలో టెక్నికల్ కష్టాలను సాకుగా చూపుతున్నారని, ఇది మంచి పద్ధతికాదని, తీసుకుంటున్న జీతానికి న్యాయం చేస్తున్నామా, లేదా అనే ఆత్మవిమర్శ చేసుకోవాలని అధికారులు, సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడానికే ఉద్యోగులు, అధికారులు కచ్చితంగా బయోమెట్రిక్ వేసి తీరాలని స్పష్టం చేశారు. ఏ ఉద్యోగి ఏ సమయంలో హాజరు ఎక్కడ వేస్తున్నారో సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీవారం ఇలాంటి సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. బయోమెట్రిక్‌ను పూర్తి స్థాయిలో అమలు చేస్తాం.. ఈ విషయంలో దాపరికంలేదని స్పష్టం చేశారు. జిల్లాలో 2,500 పాఠశాలల్లో 15 రోజుల్లోగా బయోమెట్రిక్‌కు సంబంధించి పరికరాలను ఏర్పాటు చేసి నూరు శాతం టీచర్ల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఈవో గంగాభవానిని ఆదేశించారు.

18 వేల మందికి గృహ నిర్మాణం

జిల్లాలో 18 వేల మందికి ఇళ్ల స్థల పట్టాలతోపాటు గృహాలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణశాఖ పీడీ శ్రీనివాస్‌ను ఆదేశించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలన్నింటిని అమలుచేసి తీరాలని సూచించారు.

మారకపోతే కఠిన చర్యలు

శిశు సంక్షేమశాఖ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పని విధానంలో మార్పు తెచ్చుకోవాలని, లేకుంటే చర్యలు కఠినంగానే ఉంటాయని కలెక్టర్ భాస్కర్ హెచ్చరించారు. ఐసీడీఎస్ పీడితో సహా మిగతా వారితో సోమవారం ఆయన సమీక్షించారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో గృహ హింస చట్టం కేసులకు సంబంధించిన ఐదు బెడ్‌ల భవన నిర్మాణం 'వన్ స్టాఫ్ సెంటర్' ఏర్పాటుకు చర్యలు వేగంగా ఉండాలన్నారు. 14-18 సంవత్సరాల మధ్య ఆడ పిల్లలకు అవగాహన కల్పించేందుకు 2,800 మంది బాలికలకు శిక్షణ ఇవ్వాలన్నారు. మునిసిపాలిటీల్లో అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ స్థలాల కొనుగోళ్లపై కేసులు

ఏలూరు రూరల్: ప్రభుత్వ స్థలాల క్రయ విక్రయాలు నేరమని, అటువంటి చర్యలకు ఎవరు పాల్పడినా ఛీటింగ్ కేసులు నమోదుచేయాలని కలెక్టర్ భాస్కర్ పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మీ-కోసం కార్యక్రమంలో ప్రజా ఫిర్యాదులను కలెక్టర్ భాస్కర్ స్వీకరించారు. నిడదవోలులో ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని కొనుగోలుచేసి రూ.60 వేలు నష్టపోయానని సైదు శ్రీను కలెక్టర్‌కు తెలిపారు. ఆయన స్పందిస్తూ ప్రభుత్వ పోరంబోకు స్థలాలను ఎవరైనా అమ్మినా, కొన్నా కేసులు నమోదుచేసి పోరంబోకు స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను, భూమి పట్టాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తున్నామని, వాటిని విక్రయించి మళ్ళీ స్థలాల కోసం దరఖాస్తు చేస్తే వారిని గుర్తిస్తామన్నారు. లింగపాలెం మండలం కలరాయినగూడెం గ్రామానికి చెందిన ముసునూరు రాంబాబు అటవీభూమి కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణం చర్యలు తీసుకోవాలని అటవీశాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు, అడిషనల్ జేసి ఎంహెచ్ షరీఫ్, డిఆర్‌వో కట్టా హైమావతి, తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు.

పందుల సంచారం అరికట్టండి

జిల్లాలో పందుల సంచారం ఎక్కడా కనిపించకూడదని, ఎక్కడైనా పందులు కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ భాస్కర్ హెచ్చరించారు. సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంతోపాటు ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. 36 మంది ఫోన్‌లో చెప్పిన సమస్యల పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో పందుల సంచారంపై పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారం రోజుల వ్యవధిలో ప్రతీ పల్లెలో ప్రతీ పట్టణంలో పందుల నిర్మూలనకు పంచాయతీ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గృహ నిర్మాణాలు పూర్తిచేయండి

ఏలూరు సిటీ: ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకంలో ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భాస్కర్ సంబంధిత ఏఈలను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి గృహనిర్మాణశాఖ ఏఈలతో సోమవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహనిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పాడైన గుడ్లు ఇస్తే చర్యలు : డీఈవో

ఏలూరు రూరల్: విద్యార్థులకు పాడైన, నిల్వ గుడ్లు ఇస్తే చర్యలు తీసుకుంటామని డీఈవో కె.గంగాభవాని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం పథకంలో పంపిణీ చేస్తున్న నాసిరకం కోడిగుడ్లపై 'వడ్డించేవారు తింటారా' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించారు. ఈ నెల సరఫరా చేసిన కోడిగుడ్లు ఉడకబెట్టిన అనంతరం రంగుమారడాన్ని గుర్తించారు. పాఠశాలలో కేవలం ఒక వారానికి మాత్రమే కోడిగుడ్లు తీసుకోవాలని డీఈవో ఆదేశాలు జారీచేశారు. పాడైన గుడ్లు విద్యార్థులకు పెట్టవద్దని, దూరంగా పడవేయాలన్నారు. నాణ్యమైన గుడ్లు సరఫరా చేసేవారి నుంచే తీసుకోవాలని హెచ్ఎంలను ఆదేశించారు.

ఐదుగురు కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈపై వేటు..?

ఏలూరు రూరల్: వెంకటాపురం పంచాయతీలో గత నాలుగేళ్ల కాలంలో అవినీతి, మరుగుదొడ్ల అవకతవకలపై కలెక్టర్ కొరడా ఝుళిపించారు. ఐదుగురు కార్యదర్శులు మరుగుదొడ్ల అవకతవకల్లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారిని సస్పెండ్ చేసినట్టు సమాచారం. ఎంపీడీవోగా పనిచేసి ప్రస్తుతం మెప్మా పీడీగా ఉన్న అధికారి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. 2013 నుంచి సుమారు కోటి రూపాయలకుపైగా ప్రజా సొమ్ము దుర్వినియోగమైందని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. డీపీవోను విచారణకు ఆదేశించినా నిరక్ష్యం చేయడంతో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. నెల రోజుల్లో విచారణ చేసి నివేదిక అందించాలని కోర్టు ఆదేశించింది. ఇన్‌చార్జి డీఎల్‌పీవో ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. విచారాణ నివేదిక ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు ఐదుగురిని సస్పెండ్ చేసినట్టు తెలిసింది. సర్పంచ్‌కు కూడా షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సమాచారం.

ముంపు భూములు సర్వే చేయండి

గిరిజనుల ఆందోళన



ధర్నా చేస్తున్న పార్ట్‌టైం కంటెంజెంట్ సిబ్బంది

ఏలూరు రూరల్: పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామంలో భూములను సర్వేచేసి పరిహారం ఇవ్వాలని కోరుతూ వేలేరుపాడు మండలం యడవల్లి, యర్రతోగు గిరిజనులు సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. యడవల్లి, యర్రతోగు గ్రామాల్లో సుమారు 35 గిరిజన కుటుంబాలు అసైన్‌మెంట్ భూముల్లో జీడిమామిడి, జామాయిల్, ఇతర పంటలు సాగు చేస్తున్నామన్నారు. ముంపు ప్రాంతమని చెప్పి తమకు వేరేచోట ఇళ్లు ఇచ్చారని, భూములకు కూడా పరిహారం ఇప్పించాలని కోరారు. ఐటీడీఏ పీవోకు దరఖాస్తు చేసుకున్నామన్నారు. భూములు సర్వే చేయలేదని, ముంపు పరిధిలో లేవని అధికారులు చెబుతున్నారన్నారు. ఇళ్లు ముంపు ప్రాంతమైతే భూమి ముంపు ప్రభావం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. కబాడి పెంటయ్య, పిచ్చుల మాధవరెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, పిచ్చుల వెంకటరెడ్డి, మాలే పెద్ద లచ్చిరెడ్డి, కచ్చెల దుర్గారెడ్డి, వరలక్ష్మి, అంబాల లక్ష్ముడు పాల్గొన్నారు.

జీతాల బకాయి చెల్లించాలి

జడ్పీ, ఉన్నత పాఠశాలల్లో పార్ట్‌టైం సిబ్బందికి జీతాల బకాయి చెల్లించాలని, పెరిగిన జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అధ్యక్షుడు కడలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో 30 ఏళ్లుగా స్వీపర్లు, వాటర్ కారియర్లు, గార్డినర్స్, నైట్ వాచ్‌మెన్‌లుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమకు నెలకు రూ.1623 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఇది కూడా 18 నెలలుగా చెల్లించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది అక్టోబర్ 7న తమ వేతనం రూ.4వేలకు పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. నేటికీ పెరిగిన జీతాలు విడుదలకాలేదన్నారు. వేతనం తక్కువ, పని ఎక్కువతో సతమతం అవుతున్నామన్నారు. చిరుద్యోగులమైన తమకు బకాయి జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సెక్రటరీ కె.సత్యనారాయణ, అప్పాయమ్మ, సరోజిని పాల్గొన్నారు.

కమలేష్ సిఫార్సులు అమలు చేయాలి



ఆందోళన చేస్తున్న యడవల్లి, యర్రతోగు గిరిజనులు

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతనాలు, ఇతర సౌకర్యాల కోసం ఏర్పాటు చేసిన కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను గత ఏడాది నవంబర్ 24న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినా ఇంతవరకు అమలుకు నోచుకోకపోవడం శోచనీయమన్నారు. ఎనిమిది గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్నారు. పింఛన్ మంజూరు చేయాలని, టార్గెట్ పేరుతో వేధింపులు నిలిపివేయాలన్నారు. రోజువారి కనీస వేతనం కూడా అందని పరిస్థితుల్లో పనిచేస్తున్న వారిని డిపార్టుమెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీఎన్.లక్ష్మణ్, ఎస్‌వీ.ధర్మారావు, పి.సాంబశివరావు, డాక్ సేవక్‌లు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు : ఒకరి అరెస్ట్

ఏలూరు క్రైం: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒకరిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్‌శాఖ డీసీ వై.బి.భాస్కరరావు తెలిపారు. మండల కమిటీలు, గ్రామ కమిటీలు కూడా నియమించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలు, తయారీకి అవసమైన ముడి పదార్థాలు విక్రయించేవారిపై కూడా నిఘా ఏర్పాటు చేశామన్నారు. మద్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తణుకునకు చెందిన తానేటి నాని అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ అధికారులు దాడి చేసి ఎనిమిది మద్యం బాటిళ్ళు, తొమ్మిది బీరు సీసాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్టు తెలిపారు. జిల్లాలో బెల్టు షాపుల నిర్మూలన కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

నిరుపయోగ బోరుబావులు మూసేయండి : ఆర్డీవో

ఏలూరు రూరల్: డివిజన్ పరిధిలో నిరుపయోగ బోరుబావులను యుద్ధప్రాతిపదికన మూసివేసి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆర్డీవో జి.చక్రధరరావు వీఆర్వోలను ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 53,613 వ్యవసాయ బోర్లకు విద్యుత్ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిలో ఎక్కడైనా నిరుపయోగంగా ఉంటే మూసివేయాలని ఆదేశించారు. భీమడోలు, పెదవేగి మండలాల్లో ఇప్పటివరకు ఎక్కడా కూడా తెరిచి ఉంచబడిన బోరుబావులను గుర్తించలేదని తక్షణమే ఆయా గ్రామాలలో వీఆర్వోలు విస్తృతంగా పర్యటించి వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడి గోవింద్, సహకార శాఖ ఆడిటర్ కృష్ణకుమారి, అధికారులు పాల్గొన్నారు.

భూ రికార్డులు అందించండి

రైతులకు అవసరమైన భూరికార్డులను ఆన్‌లైన్‌లో తక్షణమే అందేలా రెవెన్యూ అధికారులను ప్రభుత్వం అప్రమత్తం చేయాలని విప్ చింతమనేని ప్రభాకర్ ఆర్డీవో చక్రధరరావును కోరారు. ఆర్డీవో చక్రధరరావును సోమవారం చింతమనేని కలిసి పలు సమస్యలపై చర్చించారు. మెట్టప్రాంతంలోని రైతులకు సాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పంట రుణాల కోసం, రెవెన్యూ రికార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారని, జాప్యం లేకుండా సాధ్యమైనంత త్వరగా రైతులకు కావాల్సిన అడంగల్ కాపీ, ఇతర రెవెన్యూ రికార్డులను సమకూర్చాలని చింతమనేని చెప్పారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో చక్రధరరావు

కరవు పరిస్థితులు నివారించండి

బీకేఎంయూ సత్యాగ్రహం



కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహం నిర్వహిస్తున్న నాయకులు

ఏలూరు రూరల్: వర్షాభావ పరిస్థితుల రీత్యా కరవు నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం ఘోరమని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం(బికెఎంయు) పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద కరువు నివారణ-వలసల నిలుపుదల కోరుతూ చేపట్టిన సత్యాగ్రహం శిబిరాన్ని డేగా ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. కరువు నివారణకు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం మీన మేషాలు లెక్క పెడుతుందన్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకట్రావు, బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరువు ప్రాంతాలను గుర్తించి పని దినాలతో సంబంధం లేకుండా ఉపాధి హామీ నిధులతో కరువు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రెడ్డి శ్రీనివాసడాంగే సత్యాగ్రహం సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కంచర్ల గురవయ్య, టి.నాగేశ్వరరావు, పి.పెంటయ్య, నాయకులు బి.వెంకట్రావు, తాడిగడప జయరాజు, శేషపల్లి రామారావు, లంకా సీతమ్మ, దిద్దే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం దుకాణం తొలగించండి

మండలంలోని హనుమాన్‌నగర్‌లో బ్రాందీ షాపు తొలగించాలని ఐద్వా ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. తమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బ్రాందీ షాపును తొలగించాలని మహిళలు నినాదాలు చేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జి.విజయలక్ష్మి మాట్లాడుతూ నాలుగు నెలలుగా మహిళలు ఆందోళన చేస్తుంటే ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. హనుమాన్‌నగర్ ప్రధాన రహదారిలో మద్యం దుకాణం ఏర్పాటుతో మహిళలు, స్కూలు, కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా నాయకురాలు జె.హరీషా దుర్గ మాట్లాడుతూ పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు, ఎమ్మెల్యేకు మహిళలు విన్నవించుకున్నప్పటికి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దుర్గాభవాని, అంబికాంబ, పార్వతి, మహంకాళి, పాప, రత్నకుమారి, ఫాతిమా, సుగుణమ్మ, కమలమ్మ, సీతామహాలక్ష్మి, శ్రీలక్ష్మి, లక్ష్మీరామాయమ్మ, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిలో చేపల చెరువు

కోమటిలంక వివాదాస్పద భూమిలో చేపల చెరువులు తవ్వకాన్ని నిరోధించాలని కోరుతూ జైబీమ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్, ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు ఎం.రత్నయ్య మాట్లాడుతూ 35 భూమిలో 145 సెక్షన్ కింద హెచ్చరిక బోర్డులు, పోలీసు పికెట్‌లు ఏర్పాటు చేసినా శ్రీపర్రు గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీకి చెందిన వారు దౌర్జన్యంగా హెచ్చరిక బోర్డులు తీసేశారని, ఎక్స్‌కవేటర్ల సాయంతో చెరువులు తవ్వి నీరు పెడుతున్నారని వారి దృష్టికి తీసుకువెళ్ళారు. పనులను అడ్డగిస్తే తమను తీవ్రంగా గాయపరిచారని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. వివాదాస్పద భూమిలోకి వెళ్ళేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎన్.చంద్రబాబు, పి.సువర్ణరాజు, పి.రాంబాబు, పెనుగొండ ఏసురత్నం, తెనాలి డానియేలు, పి.శేఖర్ ఉన్నారు.


అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

సోపానం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ

ఏలూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాపు కార్పొరేషన్‌కు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా పరిధిలో గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేశారు. ఎంపీపీ మోరు హైమావతి మాట్లాడుతూ అర్హులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ బ్యాంకుకు అందించే రుణాలు సక్రమంగా చెల్లించి మళ్ళీ రుణాలు పొందాలన్నారు. సెలక్షన్ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ ఆళ్ళ మోహన్‌రావు, కాట్లంపూడి సర్పంచ్, మోరు సుబ్బారావు, నేతల రవి పాల్గొన్నారు.

25 నుంచి గణపతి మహోత్సవాలు

ఏలూరు రూరల్: పవరుపేట విఘ్నేశ్వర ఆలయంలో ఈ నెల 25 నుంచి గణపతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ సభ్యులు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 25న ఎమ్మెల్యే బడేటి బుజ్జి, రేణుక దంపతులు విఘ్నేశ్వరపూజ, అఖండ దీపారాధన చేస్తారన్నారు. 30న హంసవాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 2న ఆలయ ఆవరణలో మహా అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నౌడూరి వాసు, ఎ.వెంకన్న, బి.శ్రీనివాసరావు, కరణం త్రినాధ్, శివ గురుస్వామి పాల్గొన్నారు.

వైనతేయ ఆలయంలో రుద్రహోమం

ఏలూరు రూరల్: పోణంగి వైనతేయ స్వామి ఆలయంలో సోమవారం రుద్రహోమాన్ని నిర్వహించారు. రుత్విక్‌లు కొక్కిరిగడ్డ సీతారామశర్మ, వారణాశి రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమ్మెల సోమశేఖర్ దంపతులు హోమాన్ని నిర్వహించారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకూ అర్ధ వేతన నగదు

ఏలూరు రూరల్: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులతోపాటు పంచాయతీరాజ్, మునిసిపల్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కూడా అర్ధవేతన సెలవును నగదుగా మార్చుకునే సౌకర్యం ఉంది. ఈ మేరకు జీవో నెంబరు 148 విడుదలైనట్లు ఏపీటీఎఫ్ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఎన్‌వి ప్రసాదరావు, బిఎ సాల్మన్‌రాజు తెలిపారు.

30లోగా బీఎస్ఎన్ఎల్ బిల్లు చెల్లించండి

బీఎస్ఎన్ఎల్ సెల్ వినియోగదారులకు జూలై నెల బిల్లులు పోస్టాఫీసు ద్వారా పంపించినట్టు జనరల్ మేనేజర్ కె.వి.వరప్రసాద్ తెలిపారు. బిల్లులు ఈనెల 30లోగా చెల్లించాలి. బిల్లులు అందని వారు డూప్లికేట్ బిల్లులు తీసుకుని చెల్లించాలి. బిల్లులు బిఎస్ఎన్ఎల్ పోర్టల్ ద్వారా, ఈజీ రీచార్జ్ ద్వారా కూడా చెల్లించవచ్చు.

పబ్లిక్ సర్వెంట్



నగరంలో తాగునీటికి రూ.3.46 కోట్లు అమృత్ నిధులు

వై.సాయిశ్రీకాంత్, కమిషనర్, నగర పాలక సంస్థ

"ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి అమృత్ పథకంలో భాగంగా రూ.3.46 కోట్లు మంజూరయ్యాయి. ప్రతీ ఇంటికి తాగునీటిని అమృత్‌లో భాగంగా అందిస్తాం. నగరంలో సుమారు 55 వేల గృహాలు ఉన్నాయి. వీటిలో ఆరు వేల గృహాలకు కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. దీనికోసం పైపులైన్ పనులు త్వరలో ప్రారంభిస్తాం. అమృత్ పథకంలో ఐదు సంవత్సరాలపాటు కేంద్ర ప్రభుత్వ నిధులు వస్తాయి. వీటితో నగరంలో ప్రతీ ఇంటికి తాగునీటి పైపులు వేసి నీటిని అందిస్తాం."

● ఏలూరు ఫైర్‌స్టేషన్

నేడు కోఆర్డినేటర్లకు సదస్సు

ఏలూరు రూరల్: సార్వత్రిక విద్యాపీఠం ప్రవేశాలపై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈఎ-1 కోర్డినేటర్స్‌కు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకల్లా కో-ఆర్డినేటర్లు హాజరుకావాలని డీఈవో తెలిపారు.

కో-ఆప్టెక్స్ వస్త్రాలపై రిబేటు

కో-ఆప్టెక్స్ వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని సమాచార పౌర సంబంధ శాఖ సహాయ సంచాలకులు వి.భాస్కరనరసింహం ఒక ప్రకటనలో కోరారు. ఏలూరు మెయిన్‌బజార్‌లో ఏర్పాటుచేసిన కో-ఆప్టెక్స్ వస్త్రాలయంలో 30 శాతం రిబేటుపై వస్త్రాలను ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పొందవచ్చని తెలిపారు.

సాంకేతిక మార్పులు, సమాచార విప్లవంపై అవగాహన అవసరం

ఏలూరు రూరల్: గ్రాహంబెల్ ఆవిష్కరించిన టెలిఫోన్ మొదలుకుని నేటి సాంకేతిక మార్పులు, సమాచార విప్లవంపై విద్యార్థులకు అవగాహన అవసరమని బీఎస్ఎన్ఎల్ జాయింట్ జనరల్ మేనేజర్ ఎస్.విఠల్ దుర్గాప్రసాద్ అన్నారు. భౌతికశాస్త్ర, ఎలక్ట్రానిక్స్ భావాలను విద్యార్థులు తెలుసుకోగలిగి ప్రతిభావంతులు కావాలని ఆయన సూచించారు. సీఆర్ రెడ్డి అటానమస్ కళాశాల భౌతికశాస్త్ర, ఎలక్ట్రానిక్స్ విభాగాల సంయుక్తంగా ప్రాథమిక సూత్రాలు-ప్రదర్శన అంశాలపై సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రారంభ ఉపన్యాసంలో కరస్పాండెంట్ యు.ఎస్.రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు ఇస్రో, బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థల్లో శిక్షణ, ప్రాజెక్టులు సిద్ధం చేయించి తర్ఫీదు ఇచ్చి ఉద్యోగం పొందే అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ వీరభద్రరావు మాట్లాడుతూ దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న కొవ్వూరుకు చెందిన ఎన్.జి.శ్రీనివాస్ తన ప్రదర్శన ద్వారా భౌతిక శాస్త్ర భావాలను, ప్రాథమిక విషయాలను విపులీకరించారు. సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎల్.వి.కృష్ణారావు, కె.వి.ఎస్.గోపాల్, కె.ఆనందరావు, ఎన్.శ్రీనివాసరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బిగ్ డేటా విశ్లేషణ అవసరం

ఎక్కువ పరిమాణం, ఎక్కువ పరిధి, వివిధ రకాల ఫార్మేట్‌లలో ఉన్న సమాచారం అందిపుచ్చుకునేందుకు, దాచి పెట్టడానికి, విశ్లేషించడానికి బిగ్ డేటా ఎనాల్సిస్ అవసరం భవిష్యత్తులో ఎంతగానో ఉందని అంబారి క్లౌడ్ అధినేత, బిగ్ డేటా ఎనాల్సిస్ట్, గూగుల్ సంస్థకు సహకారం అందిస్తున్న కొండపల్లి సత్య అన్నారు. సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ, ఐటి విభాగం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విశ్లేషణ ఒక నిర్ణయాత్మకమైన అభిప్రాయానికి రావడానికి తోడ్పడుతుందన్నారు. కళాశాల అధ్యక్షుడు కె.రాంబాబు మాట్లాడుతూ సమాచారం వినియోగం విపరీతంగా పెరిగిన ప్రస్తుత తరుణంలో ఆటో మిషన్ అన్ని రంగాల్లో ఆధిక్యతను చూపుతుందని, దీనికనుగుణంగా విద్యార్థులు తయారుకావాలన్నారు. సమావేశంలో సీఎస్ఈ హెచ్ఓడి ఎ.ఏసుబాబు, ఐటీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కృష్ణారావు, ఐటీ విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టి గణనాథులు సిద్ధం

ఏలూరు సిటీ: వినాయకచవితి పందిళ్లలో మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయాలని పర్యావరణ ప్రేమికులు ప్రచారం చేస్తున్నారు. నగరంలో వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలు సిద్ధం చేశారు. ఎనిమిదేళ్లుగా పడమరవీధి పానకాల ఆంజనేయ భక్తబృందం మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. తొలిరోజుల్లో 1000 వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయగా తర్వాత 2 వేల ప్రతిమలను పంపిణీ చేస్తూ వచ్చారు. గత ఏడాది 3 వేల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఏడాది కూడా 3 వేల మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు అందించేందుకు విగ్రహాలను తయారు చేస్తున్నారు. నాలుగురోజులుగా కృష్ణాజిల్లా వీరవల్లికి చెందిన కళాకారులు ఈ ప్రతిమలను తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే 2 వేలకు పైగా మట్టి విగ్రహాల తయారీ పూర్తయింది. మిగిలిన విగ్రహాలు రెండురోజుల్లో పూర్తవుతాయని, వాటిని వినాయక చవితి ముందు రోజు పంపిణీ చేస్తామని ఏలూరు నియోజకవర్గ బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ మైలవరపు వెంకటరామ నరసింహ శర్మ తెలిపారు. మట్టి విగ్రహాలతోపాటు వినాయక వ్రతకల్ప పుస్తకాలను, చవితిపూజకు వినియోగించే పత్రిని అందజేయాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా మట్టివిగ్రహాల వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. పడమరవీధిలోను, అగ్రహారంలోను గతంలో పంపిణీ చేసిన విధంగానే ఈ సారి కూడా మట్టి విగ్రహాలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన వివరించారు.



మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న కళాకారులు

మహిళలకు రూ.80 కోట్ల రుణాలు

ఈ ఏడాది నిర్ణయించిన లక్ష్యం ఇది

నగర మేయర్ నూర్జహాన్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మేయర్ నూర్జహాన్

ఏలూరు టూటౌన్: ఏలూరు నగరంలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా మహిళలకు 80 కోట్ల రూపాయలు రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు మేయర్ షేక్ నూర్జహాన్ చెప్పారు. కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా పథకాలపై సోమవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. నగరంలో కొత్తగా డ్వాక్రా పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడానికి ఒక కార్యక్రమాన్ని చేపట్టామని, ఆరు నెలలు పొదుపు చేస్తే ఆ గ్రూపులకు రణాలు ఇస్తామని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన రోజుల్లో ఏలూరులో డ్వాక్రా మహిళల జీవన స్థితిగతులు మెరుగుపర్చడానికి 14 కోట్ల రూపాయలు రుణాలు ఇస్తే నేడు రూ.80 కోట్లకు చేరిందని, డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ జీవన స్థితిగతులు మెరుగుపర్చుకోవాలని మేయర్ కోరారు. నగరంలో ప్రతీ మహిళా నెలకు 10 వేల రూపాయలు సంపాదించే విధంగా 62 వృత్తుల్లో శిక్షణ ఇచ్చి తమ కాళ్ళపై నిలబడే స్థాయికి తీసుకువస్తామన్నారు. ఐదు లక్షల రూపాయలు వరకూ మహిళలకు వడ్డీలేని రుణా లు అందిస్తామని, మహిళలు సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని కోరారు. కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం ద్వారా సహజ మరణానికి కూడా రెండు లక్షల రూపాయలు పరిహారమిచ్చే నూతన కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని, ఈ పథకంలో ప్రతీ డ్వాక్రా మహిళా చేరాలని, ఏడాదికి రూ.15 ప్రీమియం చెల్లిస్తే రూ.ఐదు లక్షల బీమా క్లెయిం ఉంటుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ యర్రా సాయి శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పటివరకు డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులుగా లేని మహిళలు తమ పేర్లను నమోదు చేసుకుని కొత్త గ్రూపుల ఏర్పాటుకు మెప్మా చేపట్టిన విస్తృత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మెప్మా పీడి ఎన్.ప్రకాశరావు, మాజీ డిప్యూటీ మేయర్ల చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, కార్పొరేటర్లు గవ్వా మధు, గోపాల్, పార్థసారథి, కరణం గణేష్, బౌరోతు బాలాజీ, కేతినీడి భాస్కరరావు, వీరంకి త్రినాథ్ పాల్గొన్నారు.

మాజీ సైనికుల పిల్లలకు స్కాలర్‌షిప్

ఏలూరు ఫైర్‌స్టేషన్: మాజీ సైనికుల పిల్లలకు కేంద్రీయ సైనిక బోర్డు అందించే ప్రధాన మంత్రి స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి వి.వి.రాజారావు కోరారు. ఇంటర్మీడియట్, సంబంధిత క్లాసులో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. మెడికల్, ఇంజనీరింగ్, ఇతర సాంకేతిక కోర్సులు చదివే అభ్యర్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మాజీ సైనికుల కుమార్తెలకు నెలకు రూ.2,250, కుమారులకు నెలకు రూ.2 వేల స్కాలర్‌షిప్ కోర్సు పూర్తయ్యే వరకు అందజేస్తామన్నారు. ఈనెల 30 తేదీలో దరఖాస్తులు ఆన్‌లైన్‌లో కేంద్రీయ సైనిక బోర్డు, న్యూఢిల్లీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు జిల్లా సైనిక సంక్షేమాధికారి కార్యాలయం 08812-253687లో సంప్రదించాలన్నారు.

అమిత్‌షా పర్యటన విజయవంతం చేయండి

ఏలూరు టూటౌన్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈనెల 28న విజయవాడ వస్తున్నారని, ఈ పర్యటన విజయవంతం చేయాలని నగర కమిటీ అధ్యక్షుడు నాగం శివ అన్నారు. బీజేపీ నగర కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. అమిత్‌షాకు ఘన స్వాగతం పలికేందుకు కార్యకర్తలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా విస్తారక్ గాజుల వెంకయ్యనాయుడు మాట్లాడుతూ నగరం నుంచి యువ మోర్చ నాయకులు 200 టూ వీలర్స్, 50 కార్లతో ర్యాలీగా గన్నవరం విమానాశ్రయానికి చేరుకోవాలన్నారు. ముద్దాని దుర్గారావు, గాది రాంబాబు, భీమవరపు సుబ్రహ్మణ్యం, మరకా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మంచి సమాజంగా తీర్చిదిద్దడానికి న్యాయ సేవాధికార సంస్థ కృషి



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్నసీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ

ఏలూరు క్రైం: మంచి సమాజంగా తీర్చిదిద్దడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని సీనియర్ సివిల్ జడ్జి కెశైలజ అన్నారు. సాంఘిక సంక్షేమశాఖ కళాశాల విద్యార్థినుల వసతిగృహంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శైలజ మాట్లాడుతూ చట్టాలు తెలుసుకోవడం వలన తమ హక్కులు పొందగలరని, విధులను కచ్చితంగా నిర్వర్తించినప్పుడు ఎదుటివారి హక్కులు భంగం వాటిల్లదన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని విభాగాల వారికి న్యాయ సేవా సంస్థ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. తల్లిదండ్రులు, ఎదుటివారు సంతోషించేలా జీవితం ఉండాలే తప్ప తల్లిదండ్రులను బాధపెట్టేలా జీవించకూడదన్నారు. విద్యార్థి దశలో చదువుకోవడం కష్టమే అనిపిస్తుందని, కష్టాన్ని భరించినప్పుడే జీవితకాలం సుఖపడవచ్చన్నారు. విద్యార్థి దశలో చదవకపోతే జీవిత కాలం బాధలు భరించాల్సిందేనన్నారు. బలహీనతలను అధిగమించాలన్నారు. సాంఘిక సంక్షేమశాఖ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా రాణించాలని కోరారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్.అంజనాదేవి మాట్లాడుతూ సమస్య వచ్చినప్పుడు కుంగిపోకూడదని, ఆ విషయం ఇతరులకు చెప్పినప్పుడే పరిష్కార మార్గం చూపగలుగుతారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు జి.విజయ్‌భాస్కర్, ఆర్.సీతామహాలక్ష్మి, కె.నాగలక్ష్మిలు పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి యువత సన్నద్ధం కావాలి

ఏలూరురూరల్: దేశ అభివృద్ధికి యువతరం సంకల్పించాలని సీఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు అన్నారు. ఎన్‌సిసి విభాగం 19 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత-చైనా ప్రభావం అంశంపై సోమవారం ఆయన ఉపన్యసించారు. డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అధ్యక్షత వహించారు. ప్రపంచంలో భారతీయ సంస్కృతి విశిష్టమైనదని, విదేశాల నుంచి వచ్చిన వారిని అక్కున చేర్చుకుని ఆదరించడం మనదేశ సంస్కృతి, సంప్రదాయమన్నారు. ప్రిన్సిపాల్ వీరభద్రరావు మాట్లడతూ దేశంలో ప్రతిభకు, మేదస్సుకు కొదవలేదన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వదేశి జాగరణ మంచ్, రాష్ట్ర కళాశాలల ప్రముఖ్ పి.జనార్ధన్ మాట్లాడుతూ భారతీయుల గత చరిత్ర ఘనమైనదన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, ఐకమత్యం యువత అలవర్చుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి లెఫ్టనెంట్ ఎం.నవీన్‌కుమార్, డాక్టర్ కె.వి.ఎస్.ఆచార్య, వి.వి.రమణ, డాక్టర్ కె.రవి, ఎం.శ్రీనివాసరావు, జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ సత్యనారాయణ, ఏలూరు ప్రచారక్ వంశీకృష్ణ పాల్గొన్నారు.



● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో సోమవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	42-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	18-00
కాకర	16-00
బీర	16-00
క్యాబేజి	20-00
క్యారెట్	32-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	30-00
గోరుచిక్కుడు	20-00
చామదుంపలు	18-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	22-00
బీట్‌రూట్	26-00
కీరదోస	24-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	72-00
పెసరపప్పు	74-00
చింతపండు	100-00
ఆయిల్	60-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	ఆనందోబ్రహ్మ
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	34	24
భీమవరం	33	25
తణుకు	35	24
తాడేపల్లిగూడెం	35	24
నరసాపురం	32	26
పాలకొల్లు	32	25
నిడదవోలు	35	24
కొవ్వూరు	35	24
జంగారెడ్డిగూడెం	35	24

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	14
రాణి చిన్నయమ్మారావు సదనం	28
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	6
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	110
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	99.00
విత్ స్కిన్	139.00
స్కిన్ లెస్	163.00

గుడ్డు ధర ఒక్కొంటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,700
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,330
వెండి (కేజీ)	: 40,220

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

విశాఖ అథ్లెట్ల ఆధిక్యం

పెదవేగిలో ప్రారంభమైన జేఎన్వీ క్లస్టర్ అథ్లెటిక్స్ పోటీలు

పెదవేగి: ఆటల పాటలతో కూడిన విద్యాబోధన విద్యార్థి జీవితాన్ని ఉన్నతమైన భవిష్యత్‌వైపు తీసుకెళ్తుందని ఏలూరు సర్ సీఆర్‌ఆర్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కరరావు అన్నారు. పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయం(జేఎన్వీ)లో రెండురోజులపాటు జరిగే నవోదయ విద్యాలయాల క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను భాస్కరరావు జ్యోతి ప్రజ్వలనతో సోమవారం ప్రారంభించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల క్రీడాకారులతో పాటు యానాంకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. సోమవారం తొలిరోజు పోటీల్లో విశాఖ క్రీడాకారులు ఆధిక్యత కనబర్చారు. ఈ పోటీల ప్రారంభోత్సవంలో జేఎన్వీ ప్రిన్సిపాల్ జి.మల్లికార్జునబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తొలిరోజు పోటీల్లో విజేతలు:

100 మీటర్ల పరుగు: 14ఏళ్ళ బాలుర విభాగంలో ప్రథమస్థానం ఎం.వెంకటనంద్(తూర్పుగోదావరి- 2), ద్వితీయ స్థానం ఎస్.శ్రీను(శ్రీకాకుళం) సాధించారు. 17ఏళ్ళ విభాగంలో చంద్రశేఖర్(శ్రీకాకుళం), దేముడు(విశాఖపట్నం), 19ఏళ్ల విభాగంలో వంశీ(తూర్పుగోదావరి - 2), శ్రీనివాసులు(యానాం) వరుస స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో 14ఏళ్ళలోపులో భవానీ(గుంటూరు), ప్రణతి(విశాఖపట్నం), 17ఏళ్ల విభాగంలో అనూషదేవి(విశాఖపట్నం), నందిని(యానాం), 19ఏళ్ళ విభాగంలో సువర్ణ(తూర్పుగోదావరి - 1), దేవకి(విశాఖపట్నం) ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచారు.

400మీటర్ల పరుగు: 14ఏళ్ల బాలుర విభాగంలో మనోజ్‌వర్ధన్(విశాఖపట్నం), నాగేశ్వర్ నాయక్(గుంటూరు), 17ఏళ్ళ విభాగంలో బద్రీనాయక్(గుంటూరు), భరత్‌దేవ్(విశాఖపట్నం), 19ఏళ్ళ విభాగంలో సూర్యప్రకాష్(గుంటూరు), అవినాష్(తూర్పుగోదావరి - 1) ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. బాలికల 14ఏళ్ళ విభాగంలో లక్ష్మీబాయి(గుంటూరు), షామిని(విశాఖపట్నం), 17ఏళ్ళ విభాగంలో వరలక్ష్మి(విశాఖపట్నం), అంకిత(గుంటూరు), 19ఏళ్ళ విభాగంలో వసుధ(విశాఖపట్నం), చిన్ని(తూర్పుగోదావరి- 1) వరుస స్థానాల్లో నిలిచారు.

800మీటర్ల పరుగు: బాలుర 17ఏళ్ళ విభాగంలో అజయ్‌కుమార్(విశాఖపట్నం), భరత్(శ్రీకాకుళం), 19ఏళ్ళ విభాగంలో సూర్యప్రకాష్(గుంటూరు), అనిల్‌కుమార్(తూర్పుగోదావరి), బాలికల 17ఏళ్ళ విభాగంలో జయలక్ష్మి(తూర్పుగోదావరి -1), పుష్పలత(విశాఖపట్నం), 19ఏళ్ళ విభాగంలో వరలక్ష్మి(విశాఖపట్నం) వరుసస్థానాల్లో నిలిచారు.



హైజంప్ చేస్తున్న విద్యార్థి

1500 మీటర్ల పరుగు: బాలుర 17ఏళ్ళ విభాగంలో సంజిత్‌కుమార్(శ్రీకాకుళం), లోకేష్(విశాఖపట్నం), 19ఏళ్ళ విభాగంలో వంశీకృష్ణ(విశాఖపట్నం), షేక్ బాజీ(తూర్పుగోదావరి - 1) వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. బాలికల 17ఏళ్ళ విభాగంలో అశ్విని(తూర్పుగోదావరి -1), పుష్పలత(విశాఖపట్నం), 19ఏళ్ళ విభాగంలో సువర్ణ(తూర్పుగోదావరి -1) వరుసస్థానాల్లో నిలిచారు.

షాట్‌పుట్: బాలుర 14ఏళ్ళ విభాగం శ్రీను(శ్రీకాకుళం), సాయికిరణ్ (తూర్పుగోదావరి- 2), 17ఏళ్ళ విభాగం శ్యామ్(విశాఖపట్నం), 19ఏళ్ళ విభాగంలో హరిష్(విశాఖపట్నం), గణేష్(తూర్పుగోదావరి -1), బాలికల 14ఏళ్ళ విభాగంలో లలిత(విశాఖపట్నం), కీర్తి(యానాం), 17ఏళ్ళ విభాగం అనూషాదేవి(విశాఖపట్నం), పావనీదేవి(విజయనగరం), 19ఏళ్ల విభాగంలో వర్ష(విజయనగరం), జ్యోతి(పశ్చిమగోదావరి) వరుసగా ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించారు.

లాంగ్‌జంప్: బాలుర 14ఏళ్ళ విభాగంలో వివేకానంద(తూర్పుగోదావరి -2) సాయికిరణ్(తూర్పుగోదావరి -2), 17ఏళ్ళ విభాగం శ్యామ్(విశాఖపట్నం), నాయుడు(యానాం), 19ఏళ్ళ విభాగం పెద్దిరాజు(పశ్చిమగోదావరి), వంశీ(తూర్పుగోదావరి -2), బాలికల 14ఏళ్ళ విభాగం ఉమాభవాని(గుంటూరు), లలిత(విశాఖపట్నం), 17ఏళ్ళ విభాగం సాయిశివానీ(విశాఖపట్నం), నందినీ(యానాం), 19ఏళ్ళ విభాగం చిన్ని(తూర్పుగోదావరి- 1), సత్యవేణి(యానాం) వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

హైజంప్: బాలుర 14ఏళ్ళ విభాగం యుగేంద్రబాబు(విశాఖపట్నం), 17ఏళ్ళ విభాగం ఉమాశంకర్(విశాఖపట్నం), ప్రశాంత్(తూర్పుగోదావరి- 1), 19ఏళ్ళ విభాగం యువరాజ్(తూర్పుగోదావరి -1), రఘు(విశాఖపట్నం), బాలికల 14ఏళ్ళ విభాగంలో ప్రణిత(విశాఖపట్నం) వరుస స్థానాల్లో నిలిచారు.

ఉద్యాన విశ్వ విద్యాలయంలో ఎంఎస్సీ సీట్లు భర్తీ

(తాడేపల్లిగూడెం -ఆంధ్రజ్యోతి)

వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైయస్‌ఆర్ ఉద్యానవిశ్వ విద్యాలయంలో యంయస్సీ హార్టీకల్చర్ కోర్సులో ప్రవేశానికి సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. కోర్సులో ప్రవేశానికి నిర్వహించిన పీజీ ఎంట్రన్స్ పరీక్షల్లో 83మంది విద్యార్థులు అర్హత సాధించారు. విశ్వవిద్యాలయంలో 36సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌లో అన్ని సీట్లు భర్తీ అయ్యాయని విశ్వవిద్యాలయ డీన్‌ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ దేవరకొండ శ్రీహరి తెలిపారు. కౌన్సెలింగ్ రిజిస్ట్రార్ డాక్టర్ బి. శ్రీనివాసులు, డీన్‌ఆఫ్‌హార్టీకల్చర్ డాక్టర్ యం. లక్ష్మీనారాయణరెడ్డి, అసోసియేట్ డీన్స్ ఉమాజ్యోతి, డాక్టర్ యం.రామకృష్ణ పాల్గొన్నారు.

గెలుపు ఓటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి

పాలకొల్లు అర్బన్: క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో క్రమశిక్షణ కలిగి ఉండాలని నరసాపురం పార్లమెంట్ సభ్యుడు గోకరాజు గంగరాజు అన్నారు. కాస్మోకల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం రాష్ట్ర స్థాయి మెన్, ఉమెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు చెరుకూరి బుద్ధావతారం రాజు (బుద్ధరాజు) అధ్యక్షత వహించారు. పభుత్వ విప్ అంగర రామ్మోహన్, మునిసిపల్ ఛైర్మన్ వల్లభు నారాయణ మూర్తి, క్లబ్ కార్యదర్శి, ఏఎంసీ ఛైర్మన్ గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కెసిహెచ్ పున్నయ్యచౌదరి, జిల్లా అధ్యక్షుడు చిట్టూరి సుబ్బారావు ప్రసంగించారు. కాగా తొలిరోజు డబుల్స్ క్వాలిఫైయింగ్ పోటీలు నిర్వహించారు.

ఫలితాలు: డి.రవిరాజు, ఎస్.నవీన్ కుమార్‌లు (విశాఖపట్నం) జంట కె.విక్రాంత్, వి.చంద్రధర్‌లపై 30-16 స్కోర్‌తోను, పి.చంద్రరావు గోపినాథ్, ఆర్.ప్రణయ్ (గుంటూరు) జంట ఎ.సోహన్ దత్తా, పి.శేషసాయి (పశ్చిమ) జంటపై 30-29స్కోరుతోను, వరప్రసాద్, వేద వైశ్యసాయి (విజయనగరం) జంట జి.శివసుధసాయి, సాయికిరణ్ (విశాఖపట్నం) జంటపై 30-24స్కోరుతోను, పివి పవన్‌కుమార్, ఎస్‌వి రాయుడు (తూ.గో) జట్టు పిఎస్ అరవింద్, టిలోహిత్ (సౌత్ సెంట్రల్ రైల్వే)జట్టుపై 30-21స్కోరుతోను, జి సతీష్‌కుమార్, కెఆర్‌కె శరత్ (విశాఖ) జట్టు ఎ.రేహ, సాయిదత్తా (శ్రీకాకుళం) జంటపై 30-20స్కోర్‌తో గెలుపొందారు.

ఎంపీ గోకరాజు గంగరాజు
రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గోకరాజు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీసోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా వుంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

భర్త కొట్టాడని భార్య ఆత్మహత్య


సునీత మృతదేహం

ద్వారకాతిరుమల : భర్త కొట్టాడని భార్య మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గుండుగొలనుకుంట పరిధిలోని క్వారీకాలనీలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని రామన్నగూడెం పంచాయతీ పరిధిలోని దేవినేనివారిగూడెం ఎస్సీ కాలనీకి చెందిన సునీత (31)తో గుండుగొలనుకుంట క్వారీకాలనీకి చెందిన దేవరపల్లి రవితో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ఇటీవల భార్యాభర్తలు తరుచూ గొడవలు పడుతున్నారు. ఆదివారం సంత మార్కెట్‌లో సరుకులు తీసుకుని రాకపోవడంపై భర్తను సునీత నిలదీసింది. సోమవారం ఉదయం మరలా అడగగా భర్త రవి కోపంతో ఆమెను కొట్టాడు. మనస్తాపానికి గురైన సునీత అతను బయటకు వెళ్ళిన సమయంలో ఇంటి పైకప్పునకు తాడుతో ఉరి వేసుకున్నట్టు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్‌ఐ వీర్రాజు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి తల్లి బారసాల సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్న ఎస్‌ఐ తెలిపారు.

మోటార్‌సైకిల్ ప్రమాదంలో ఒకరి మృతి


కనకం మృతదేహం

పోలవరం : మోటార్ సైకిల్ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన పోలవరం మండలం గూటాల పంపింగ్ హౌస్ వద్ద జరిగింది. పట్టిసీమకు చెందిన మల్లెమొగ్గల కనకం (55), తుమ్మల నాగు, ఎస్.కె.వలీ కలిసి ఒకే మోటార్ సైకిల్‌పై గూటాల నుంచి పట్టిసీమ వెళుతుండగా గూటాల పంపింగ్ హౌస్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో మల్లెమొగ్గల కనకం (55) మరణించగా, తుమ్మల నాగు, ఎస్.కె వల్లీ తీవ్రంగా గాయ పడ్డారు. వారిని వెంటనే పోలవరం ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజమండ్రికి తీసుకువెళ్లారు. ప్రమాదానికి కారణం తెలియరాలేదని ఎస్.ఐ శ్రీహరిరావు తెలిపారు.

కారు దొంగలకు రెండేళ్ళు జైలు

భీమడోలు : డ్రైవర్ కళ్ళలో కారం కొట్టి కారు దొంగిలించిన ఇద్దరు దుండగులకు భీమడోలు సివిల్ కోర్టు జడ్జి కె.దీపదైవకృప ఒక్కొక్కరికి రెండేళ్ళు జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధించారు. కోర్టు కానిస్టేబుల్ భగవాన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2013లో ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి రోడ్డుపై ప్రకాశం జిల్లాకు చెందిన పి.పరిశుద్ధం కారులో వెళుతుండగా బురగా రాజేష్, నూనె సత్తిబాబు అనే వ్యక్తులు కారు ఆపి కారుడ్రైవర్ కళ్ళలో కారం జల్లి కారును ఎత్తుకుపోయారు. దీనిపై అప్పటి సీఐ ఎంజేవీ భాస్కరరావు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. కేసుకు సంబంధించి తుది వాయిదా సోమవారం భీమడోలు సివిల్ కోర్టులో సోమవారం జరిగింది. నేరం రుజువు కావడంతో నిందితులకు జడ్జి కె.దీపదైవకృప శిక్షను ఖరారు చేశారు.

కొనసాగుతున్న గాలింపు

చింతలపూడి : తమ్మిలేరు రిజర్వాయరులో ఆదివారం చేపల వేటకు వెళ్లిన ప్రగడవరం గ్రామానికి చెందిన వాసబోయిన సత్యనారాయణ రిజర్వాయర్‌లో గల్లంతైన విషయం విదితమే. సోమవారం రాత్రి వరకు గాలింపు చర్యలు కొనసాగించినా అతని ఆచూకీ తెలియలేదు. అగ్నిమాపక అధికారులు, చింతలపూడి పోలీసులు, గ్రామస్థులు ఈ గాలింపు చర్యల్లో సహకారం అందిస్తున్నారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో..

కొవ్వూరు : గోదావరి స్నానానికి వచ్చి గల్లంతైన యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గుంటూరు జిల్లా తిరంగిపురం మండలం ఉద్యానపురం గ్రామానికి చెందిన కనపర్తి సురేంద్ర (20) అలియాజ్ పెద్దోడు ఆదివారం కొవ్వూరు గోష్పాద క్షేత్రం ప్రధాన స్నాన ఘట్టంలో స్నానమాచరించడానికి దిగి గల్లంతైన విషయం విదితమే. అతని బంధువు జోసెఫ్ ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ సతీష్ జానా, అగ్నిమాపక అధికారి కౌరు సత్యానందం ఆధ్వర్యంలో సోమవారం కూడా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే గల్లంతైన సురేంద్ర ఆచూకీ తెలియరాలేదు.

ఉప్పుటేరులో బాలుడి మృతి

- జాడ లేని మరో యువకుడు
- ముత్యాలపల్లిలో ఘటన

మొగల్తూరు: ముత్యాలపల్లిలోని ఉప్పుటేరులోకి ఆడుకుంటూ దిగిన ఒక బాలుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ముత్యాలపల్లి పంచాయతీ పరిధి శివాలయం సమీపంలోని ఉప్పుటేరును ఆనుకుని యానాది సామాజిక వర్గానికి చెందిన మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారు ఉప్పుటేరులో వేటాడిన మత్స్య సంపదతో జీవనం సాగిస్తుంటారు. ఈ క్రమంలో శనివారం అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న మర్రి కోటేశ్వరరావు (8) అనే బాలుడు ఆడుకుంటూ ఉప్పుటేరులో దిగాడు. తమ్ముడు కనబడకపోవడంతో అతని అన్న వెంకటేశ్వరరావు (18) అన్నిచోట్ల గాలించాడు. ఆదివారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఉప్పుటేరు గట్టున గేదెను కట్టేందుకు వెళ్ళిన ఒక రైతుకు బాలుడి మృతదేహం ఉప్పుటేరులో కన్పించడంతో మృతుడి బంధువులకు తెలిపాడు. మృతదేహాన్ని వెలికితీసి కోటేశ్వరరావుది గుర్తించారు. ఈ క్రమంలో మృతదేహాన్ని సోమవారం ఖననం చేశారు.

ఆచూకీ లేని మరో యువకుడు

ఇదిలా ఉండగా ఇదే ప్రాంతంలో నివాసం ఉంటున్న కోటేశ్వరరావుకు బావ వరుసైన పెద్దిరాజు (20) కూడా కోటేశ్వరరావు గల్లంతయిన సమయం నుంచి కనబడడం లేదని బంధువులు తెలిపారు. అతని కోసం అన్నిచోట్ల గాలిస్తున్నామని తెలిపారు.


మృతి చెందిన బాలుడు కోటేశ్వరరావు

దైవదర్శనానికి వెళ్తుండగా...

- మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న ఆటో
- మహిళ మృతి..మరొకరికి గాయాలు
- అన్నవరప్పాడు వద్ద ప్రమాదం


సాయిమహి మృతదేహం

పెరవలి : పెరవలి మండల పరిధిలోని అన్నవరప్పాడు సెంటర్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఉదయం 9 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... ఉంగుటూరు మండలం రావులపర్రుకు చెందిన గాదె సాయిమహి (27) అనే మహిళ అదే మండలానికి చెందిన ఉంగుటూరుకు గులిపాల శ్రీనివాస్ అనే వ్యక్తి కలిపి ద్విచక్రవాహనం పై తూర్పుగోదావరి జిల్లా మందపల్లి గ్రామానికి పూజలు నిమిత్తం గుడికి వెళ్తుండగా అన్నవరప్పాడు సెంటర్‌లో పిట్టల వేమవరం నుంచి వస్తున్న ఆటో ఢీంది. ఈ సంఘటనలో సాయి మహి తలకు బలమైన గాయం కావడంతో తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. శ్రీనివాస్‌కు గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ పేరూరి నాగరాజు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

భీమవరంక్రైం : పట్టణంలోని 10వ వార్డులో తాళం వేసిన ఇంటిలోకి తాళాలు బద్దలుకొట్టి దొంగలు చొరబడి నగదు, కొంత బంగారాన్ని దోచుకెళ్లారు. స్థానికులు, ఇంటి యజమాని నీలాపు సూర్యచంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం... సూర్యచంద్రరావు సోమవారం ఉదయం తమ ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో రాజమహేంద్రవరం వెళ్ళారు. అయితే సాయంత్రం ఇంటి తాళం పగులకొట్టి ఉండడాన్ని గుర్తించిన ఇరుగుపొరుగు వారు ఇంటి యజమానులకు సమాచారం అందించడంతో వారు హుటాహుటీన తిరుగుప్రయాణం అయ్యారు. ఫోన్‌లో ఇంటి యజమాని చెప్పిన వివరాల ప్రకారం ఇంట్లో ఉన్న రూ.35వేలు నగదు, కొంత బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. అయితే వారు వస్తేనే గాని ఎంత నగదు, ఎంత బంగారం పోయిందనేది తెలియాల్సి ఉంది.


ఇంట్లో వస్తువులను చిందరవందరగా పడేసిన దృశ్యం

గంజాయి కేసులో మహిళ అరెస్ట్

ఏలూరుక్రైం : పోలీసులు నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో పట్టుబడిన మహిళను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపర్చారు. జిల్లా ఎస్పీ రవిప్రకాష్ ఆదేశాల మేరకు ఏలూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 20వ తేదీ సాయంత్రం అనేక ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సత్రంపాడు యాదవనగర్‌లో 50 కేజీల గంజాయిని మూడు ఇళ్ళ నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అదే ప్రాంతానికి చెందిన కుందూరి పద్మ(48)ని సోమవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. కేసులో మిగిలిన వారిని అరెస్టు చేయడానికి పోలీసులు చర్యలు చేపట్టారు.

ఆరుగురు ఎస్ఐల బదిలీ

ఏలూరుక్రైం : జిల్లాలో పనిచేస్తున్న ఎస్ఐలలో ఆరుగురికి స్థాన చలనం కల్పిస్తూ జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వి.క్రాంతిప్రియను పెదవేగి ఎస్ఐగా నియమించారు. అక్కడ పని చేస్తున్న వి.రామకోటేశ్వరరావును ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న కె.రామారావును ఏలూరుటూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా నియమించారు. వీఆర్‌లో ఉన్న కె.వెంకటేశ్వరరావు, కె.ప్రసాదరావులకు పెదవేగి డీటీసీలో పోస్టింగ్ ఇచ్చారు. వీఆర్‌లో ఉన్న ఆర్.వి.రమణకు ఏలూరు మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పోస్టింగ్ ఇస్తూ ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు.

చట్టప్రకారం న్యాయం చేస్తాం : ఎస్పీ రవిప్రకాష్


ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

ఏలూరుక్రైం : ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ చేసి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఎం.రవిప్రకాష్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వీరవాసరం మండలం చింతలపాటిగరువులో కొంతమంది పంచాయతీ స్థలాన్ని ఆక్రమించారని, దానిని తొలగించాలని పంచాయతీ తీర్మానం చేసినప్పటికి తొలగింపు చేయడం లేదని ఆ గ్రామ సర్పంచ్ ఫిర్యాదు చేశారు. ఏలూరుకు చెందిన అబ్దుల్ షుకుర్ తన కుటుంబంతో వచ్చి ఫిర్యాదు చేశారు. తన కుటుంబంపై కోడలు అన్యాయంగా కేసు పెట్టిందని, విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. ఒక రిటైర్డ్ ఉద్యోగి తన బ్యాంకు డెబిట్ కార్డు ద్వారా మూడు లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తి డ్రా చేశాడని, ఏలూరు త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తన ఫిర్యాదును స్వీకరించలేదని, విజయవాడ వెళ్ళి సైబర్ క్రైంలో ఫిర్యాదు చేయాలని సూచించడంతో అక్కడకు వెళ్ళానని, అక్కడి పోలీసులు ఫిర్యాదు ఏలూరులోనే ఇవ్వాలని చెప్పారని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేయాలని ఏలూరు డిఎస్పీని ఆదేశించారు. జంగారెడ్డిగూడెం మండలం వేగవరానికి చెందిన గొపే విజయ అనే మహిళకు జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెంలో 84 సెంట్ల వ్యవసాయభూమి ఉండగా ఆ పొలం వద్ద ఏర్పడిన గొడవల్లో కేసు పెట్టినప్పటికి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయకుండా, నిందితులను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంఘటనపై తక్షణం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జంగారెడ్డిగూడెం డిఎస్పీని ఆదేశించారు. దెందులూరుకు చెందిన ఒక వృద్ధుడు తన ఆస్తిని కొడుకులు తీసుకున్నారని, తనను చూడడంలేదంటూ ఫిర్యాదు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు.


నాగరత్నం (సర్కిల్‌లో)ను బంధువులకు అప్పగిస్తున్న ఐసీడీఎస్ అధికారులు సిబ్బంది

మతిస్థిమితం లేని మహిళ బంధువులకు అప్పగింత

కొయ్యలగూడెం : మతిస్థిమితం లేని ఒక మహిళను ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది బంధువులకు అప్పగించారు. పోలీస్టేషన్‌లో సోమవారం ఆ మహిళను సోదరుడైన ఈతకోట బాబులుకు అప్పగించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.బ్యూలా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం అగ్రహారం గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని సొవరకు నాగరత్నం 25 రోజుల క్రితం ఇంటి వద్ద నుంచి వచ్చేసింది. ఆమె మండలంలోని కన్నాపురంలో తిరుగుతుండగా స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది మరియమ్మ, రాజకుమారి, వార్డు సభ్యురాలు కట్టా లక్ష్మి ఆమెను పలుకరించి వివరాలు సేకరించి బంధువులకు సమాచారం ఇచ్చారు. సోమవారం నాగరత్నం సోదరుడు బాబులు కొయ్యలగూడెం రాగా పోలీసుల సమక్షంలో అతనికి అప్పగించారు.



విస్తరణ ఆశలపై నీళ్లు

గూడెం రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాంపైకి రైళ్ల రాకపోకలు లేనట్టే..!

రైళ్లు వెళ్లాలంటే అదనపు సమయమే 'అసలు సమస్య'

తాడేపల్లిగూడెం టౌన్ : పశ్చిమావనిలో పెద్ద రైల్వేస్టేషనుగా పేరుపొందిన వాటిలో తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్ ఒకటి. ఆదాయపరంగా, గూడ్స్ రవాణా ఆదాయపరంగానూ జిల్లాలో ఈ స్టేషన్ ప్రథమస్థానంలో కొనసాగుతోంది. తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో ప్రధానంగా మూడు ప్లాట్‌ఫాంలున్నాయి. వీటిలో రెండో నంబర్ ప్లాట్‌ఫాం రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపునకు వెళ్లే రైళ్లు ఆగుతుంటాయి. ఇక మూడో నంబర్ ప్లాట్‌ఫాంపై విజయవాడ వైపునకు వెళ్లే రైళ్లు కోసం కేటాయించారు. అయితే రైల్వే బుకింగ్ కార్యాలయం, రిజర్వేషన్ కౌంటర్, ఆర్‌పీఎఫ్ కార్యాలయం, పార్శిల్ బుకింగ్‌కు వినియోగించే ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం దాదాపు ఖాళీగానే ఉంటోంది. విశాఖ వైపునకు వెళ్లే గూడ్స్ ట్రెయిన్లు రెండో ప్లాట్‌ఫాం వైపునుంచి వెళ్లే సమయంలో విశాఖవైపునకు వెళ్లే ప్యాసింజర్లు నిలుపుదల చేయాలన్నా, రెండో నెంబర్ ప్లాట్‌ఫాం పైకి ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్లే సమయంలో అదే వైపునకు వెళ్లాల్సిన ప్యాసింజర్లను నిలుపుదల చేసేందుకు లూప్‌లైన్‌గా మాత్రమే వినియోగిస్తున్నారు. ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం విస్తరణ జరిగినట్టయితే ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైకి విశాఖవైపునకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా నిలుపుదలకు ఉపయోగించవచ్చని గతంలో రైల్వే శాఖ భావించింది. అందుకు తగిన విధంగా ప్లాట్‌ఫాం విస్తరణ చేపట్టకపోయినప్పటికీ ఏడాది కిందట కొంతమేర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశారు. ఇటీవల విజయవాడ డీఆర్‌ఎం గూడెం స్టేషన్‌ను సందర్శించిన అనంతరం ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంకి రైళ్లు రావాలంటే కడకట్ల గేట్ ప్రాంతం నుంచి సుబ్బారాయుడు గుడివరకు ఉన్న ఈ లైన్‌పై రైళ్ల వేగాన్ని [illegible]టర్లకు మించకుండా నియంత్రించాల్సి ఉంటుందని, ప్రతి రైలుకూ సుమారు నాలుగైదు నిముషాలపాటు అదనపు సయమాన్ని కేటాయించాల్సి ఉంటుందని [illegible]గట్టారు. ఇలా చేయడం వల్ల రోజుకు గంట నుంచి [illegible]న్నరకు పైగా జాప్యం జరుగుతుందని, పెద్ద రూట్ల[illegible] ఇంత సమయాన్ని రైల్వే శాఖ వెచ్చించలేదని స్పష్[illegible]శారు. అంతేకాకుండా రెండు, మూడు ప్లాట్‌ఫాంల[illegible] ఉన్న కోచ్ ఇండికేటర్లు ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాంపై లేవు. కోచ్ ఇండికేటర్లు ఏర్పాటు చేస్తేనేగాని ఏ కో[illegible] ఎక్కడికి వస్తుందో ప్రయాణికులకు తెలిసే అవకా[illegible] ఉండదు. వీటన్నింటిని పరిశీలనలోకి తీసుకుంటే ప్రయాణికులు కోరుకున్న విధంగా ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపైకి రైళ్ల రాకపోకలు సాగే పరిస్థితి ఇంకెప్పటికీ లేనట్టే. సాంకేతిక సమస్యలే అందుకు అడ్డుగా వస్తున్నాయి. ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం కాస్త ముందుకు ఉండడంతో రైళ్ళు రాకపోకలకు వంపు తక్కువగా ఉంది. అదే ఇప్పుడు ప్లాట్‌ఫాం విస్తరణకు అవరోధంగా మారింది. అంటే రైల్వే ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవాలంటే తాడపల్లిగూడెంలోని రెండు, మూడు ప్లాట్‌ఫాంలను వినియోగించుకోవడం మినహా మరో మార్గం లేదని స్పష్టమవుతోంది.

లిఫ్టు సమస్య కొలిక్కి వచ్చినట్టే

తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లోని ఒకటో ప్లాట్‌ఫాం నుంచి రెండు, మూడు ప్లాట్‌ఫాంలకు వెళ్లాలంటే రైల్వే ప్రయాణికులు స్థానికంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఉపయోగిస్తూంటారు. ప్రధానంగా లగేజ్‌తో ప్రయాణాలు చేసేవారు, వృద్ధులు, స్త్రీలు, చిన్నపిల్లలు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని వినియోగించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఫిజికల్లీ ఛాలెంజ్డ్ వ్యక్తులు తదితరులు ఎఫ్‌ఓబీని వినియోగించుకోలేక రెండో నంబర్ ప్లాట్‌ఫాం కొసలలో ఉన్న ప్రాంతాలలో రైల్వే ట్రాక్‌ను దాటి ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం మీదుగా స్టేషన్ బయటకు వస్తున్నారు. ఇలా బయటకు వచ్చే సమయాల్లో ఒకటి, రెండు ప్లాట్‌ఫాంలపై గూడ్స్ రైళ్లు నిలిచి ఉన్నట్టయితే వీరి బాధ వర్ణనాతీతం. కనీసం అక్కడ ఆగివున్న రైలు వెళ్లేవరకు వేచి ఉండాల్సిందే. ప్రయాణికులకు ఇకపై ఈ బాధలు తొలగనున్నాయి. ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై లిఫ్ట్ సౌకర్యం ఏర్పరచేందుకు రైల్వే డీఆర్‌ఎం అంగీకరించారు. ఇందుకు అవసరమైన పనులు త్వరలో మొదలు కాబోతున్నాయి. ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై లిఫ్ట్ సౌకర్యం ప్రారంభమైన అనంతరం రెండు, మూడు ప్లాట్‌ఫాంలకు మరో లిఫ్ట్‌ను ఏర్పాటు చేయనున్నారని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. దీంతో ప్రజలకు లిఫ్ట్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

ఏర్పాటు కానున్న ప్రీపెయిడ్ ఏసీ వెయిటింగ్ హాలు

మూడో నంబర్ ప్లాట్‌ఫాంపై ప్రస్తుతం కొనసాగుతున్న ఉన్నతశ్రేణి ప్రయాణికుల మహిళల వెయిటింగ్ హాలు త్వరలో ప్రీపెయిడ్ సేవలకు వినియోగించనున్నారు. ఇందుకోసం హాలు విస్తరణ పనులలో భాగంగా టాయిలెట్ రూం, బాత్‌రూం, వాష్ బేసిన్ గది, వెయిటింగ్ హాల్‌లను మొత్తం 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభించనున్నారని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ వివరణ

తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కొన్ని విస్తరణ పనులు చేపట్టేందుకు డీఆర్‌ఎం అంగీకరించినట్టు స్టేషన్ సూపరింటెండెంట్ సత్యనారాయణ తెలిపారు. వీటిలో ప్రధానంగా ప్రీపెయిడ్ వెయిటింగ్ ఎయిర్ కండిషన్ హాలు, లిఫ్ట్ సౌకర్యం తదితరాలు ఉన్నాయన్నారు. వీటి ఏర్పాటుతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.



ఒకటో ప్లాట్‌ఫాంపై రైలు ఆగదు

తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్‌లో విస్తరణ జరిగి ఏడాది కావస్తున్నా నేటికీ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై రైళ్లు నిలుపుదల చేయడం లేదు. రెండో నంబర్ ప్లాట్‌ఫాంపై రద్దీ పెరిగి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వైజాగ్, విజయవాడ వైపులకు వెళ్లాలంటే రద్దీ ఉంటుంది.

- కర్రి బాలాజీ, రైల్వే ప్రయాణికుడు



లిఫ్ట్ ఏర్పాటు చేయండి

తాడేపల్లిగూడెం స్టేషన్‌లో లిఫ్ట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తే వృద్ధులకు, పిల్లలకు, మహిళలకు సౌకర్యంగా ఉంటుంది. ఇప్పటివరకు ఈ అవకాశం లేక అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండో ప్లాట్‌ఫాం నుంచి ఒకటో ప్లాట్‌ఫాం మీదకు ట్రస్‌పాస్ చేస్తూ కొందరు మృతి చెందడం బాధాకరం. లిఫ్ట్ ఏర్పాటు వల్ల ఇబ్బందులు తొలగుతాయి.

- శివప్రసాద్, ప్రయాణీకుడు



జానపద కళల జాడేది?

నేడు అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం

- జానపద కళల జాడేదీ?
- నేటి తరానికి దూరమైన ఈ కళలు
- భవిష్యత్ తరానికి వీటి విలువ తెలియజెప్పాల్సిందే



నృత్యం చేస్తున్న గిరిజనులు

జానపదం.. ఈ మాట కొన్ని తరాలుగా వినవస్తున్న కళా రంగానికి చెందిన పదం. నేటి ఆధునికతకు పూర్తి భిన్నంగా జానపద కళారూపాలు, సాహిత్యం వంటివి కొన్నేళ్ళ కిందటి వరకు వర్ధిల్లేవి. సాహిత్యం, క్రీడలు, కళారూపాలు, నీతి కథలు, సంస్కృతి, సంప్రదాయాలను ఈ కళారూపాలు, సాహిత్యం, క్రీడల ద్వారా తెలిసేవి. కానీ నేటి తరానికి వీటి విలువ కాని, అందులో ఉన్న సారాంశం, గొప్పతనం ఏ మాత్రం తెలియలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అత్తలేని కోడలుత్తమురాలు ఓయమ్మో.. కోడల్లేని అత్త గుణవంతురాలు.. ఆహు.. ఆహు.. ఈ గీతం మొన్నటి తరం వరకు చిరపరిచితం... ఇంతేకాదు మరెన్నో జానపద గేయాలు మన సొంతం.. అయితే నేటి తరానికి ఇవి అంతగా తెలియవు. టెక్నాలజీ వచ్చాక జానపద కళారూపాలన్నీ అదృశ్యమైపోతున్నాయి. రాబోయే తరానికి జానపద గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

(భీమవరం)

గ్రామీణ వ్యవస్థలో ఇప్పటికీ కొంతమేర నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు జానపద కళల రంగానికి సంబంధించిన క్రీడలు, కళారూపాలు కనిపిస్తున్నాయి. పట్టణాల్లో అయితే ఈ పరిస్థితి ఆయా పండుగల్లో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. నిజానికి పల్లెటూళ్ళే జానపదానికి నిలువుటద్దం. అక్కడ ఎన్నో జానపదాలు, పాటలు, సంప్రదాయ పండుగలు, ఆటలు ఇవన్నీ పల్లె పట్టుకు ఆయువు పట్టుగా ఉండేవి. కాలం మారిపోయాక ఈ కళలు క్రమంగా అంతరిస్తున్నాయి. గిరిజన సంస్కృతి కళలను పక్కన పెడితే ఆధునిక జనజీవనంలో నాటి కళలు నేడు కనిపించడం లేదు. ప్రధానంగా హైందవ సంస్కృతిలో ఈ జానపదం ముఖ్య భూమిక పోషించింది. నాగరికత వర్ధిల్లిన గోదావరి తీరంలో అయితే ఈ జానపదానికి ఒక ప్రత్యేకత కనిపించేది. పల్లెల్లో సంప్రదాయ పండుగలే కాకుండా వ్యవసాయ కార్మికులు సాగు పనుల్లో పాడే పాటలు లయబద్ధమైన విన్యాసాలు ఇలా ఎన్నో రకాల రూపాలు వర్ధిల్లేవి. ఇప్పుడు అవన్నీ కనుమరుగవుతున్నాయి.

పల్లెలోనే కనిపించే జానపద కళలు..

పల్లెలు జానపద కళలకు పుట్టినిల్లు. హరిదాసులు, జంగమ దేవరలు, కొమ్ము దాసరులు, గంగిరెద్దులు, బుడబుక్కల వారు, ఇలా అనేక గ్రామీణ కళలను ఉపాధిగా మలుచుకుని వాటిని ప్రదర్శిస్తూ ఇటు సంప్రదాయాన్ని నిలబెడుతూ, అటు పొట్ట నింపుకుంటూ వేలాది మంది కళాకారులు ఉండేవారు. ఆధునిక కాలంలో ఈ కళలకు ఆదరణ తగ్గిపోయింది. వారి సంతానం కూడా ఇతర రంగాల్లో ఉపాధి, చదువుకుని ఉద్యోగాలకు వెళ్ళడం, కొందరు వ్యాపార రంగంలో స్థిరపడటం వంటి కారణాల రీత్యా క్రమంగా ఈ కళలకు దూరమయ్యారు. ఇప్పుడు ఉభయగోదావరి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఈ కళారూపాలు కనిపిస్తున్నాయి. కొద్ది మంది కళాకారులే వాటికి జీవం పోస్తూ ఉపాధి పొందుతున్నారు. కేవలం సంక్రాంతి దినాల్లో హరిదాసులు, జంగమదేవరులు మాత్రమే కనిపిస్తున్నారు. అనేక కళలను నేర్చుకున్న కళాకారులు వారి వంశానికి చెందిన వారికి వాటిని నేర్పించలేదు. హరికథ, బుర్రకథ, తోలుబొమ్మలాట ఆపై వచ్చిన కంజరి కథ ఇవన్నీ నేటి తరానికి అంతగా తెలియవు. జానపద కళల్లోనే ఇవి ఉండేవి. తరువాత పట్టణాలకు కూడా విస్తరించినప్పటికీ గ్రామీణ ప్రాంత వాసనలు, ఆ హాస్యం చక్కగా ప్రేక్షకులను ఆకట్టుకునేవి. ఈ కళాకారులు కూడా ఇప్పుడు క్రమంగా తగ్గిపోయారు. అక్కడక్కడ హరికథ, బుర్రకథకులు కనిపిస్తున్నారు. వీటిని తిలకించే ప్రేక్షకులు కరువయ్యారు. తోలు బొమ్మలాటపై జీవించే అనేక గ్రామీణ కళాకారుల కుటుంబాలు ఇప్పుడు కనిపించడం లేదు.



శ్రమను మరిపించే జానపదుల పాటలు

వ్యవసాయానికి పెట్టింది పేరుగా ఉండే గోదావరి గ్రామీణ ప్రాంతాల్లో జానపద గేయాలు వినిపిస్తాయి. కోరస్‌తో ఓ రామా రామయ్య రామయ్య అయోధ్య రామయ్య.. శ్రీరామ రామ రా.. నీ తిరుపతేలేటి తిమ్మరాజు.. తిమ్మారాజు భార్య పేరెళ్ళ దేవి అంటూ, ఉయ్యాల జంపాల ఊగవమ్మా, వెలలేని బంగారు తూగుటుయ్యాలా, వరినాట్లు, కోతలు కలుపుతీత వంటి సమయాల్లో పెద్దతరం మహిళలు కోరస్‌తో పాడేవారు. అలవోకగా పాడే ఈ పాటలు నేడు వినిపించడం లేదు. ఇవే కాకుండా పురుషులు ఆకుతీత సమయాల్లోను, కోతల వేళ, మాసూళ్ళ సమయంలో కూడా జానపద గేయాలు పాడేవారు. అవి కూడా నేడు వినిపించడం లేదు.

అట్లతద్దెకు అద్దం పట్టే పల్లెపడుచుల జానపదం

అట్లతద్దె రోజున ఉపవాసం ఉండి వ్రతం ఆచరించే యువతులకు మంచి భర్త, మంచి అత్తవారి కుటుంబం, పుట్టింటికి మంచి జరుగుతుందని చెబుతారు. అందుకే ఆనాడు పల్లెపడుచులందరూ ఈ అట్లతద్దె సంప్రదాయంగా నిర్వహించేవారు. అయితే నేటి యువతులకు కనీసం ఆడియోలో కూడా ఈ పాట వినలేని పరిస్థితి నెలకొంది.

దసరా గీతాల ఆనందమే వేరు

ఇక దసరా వస్తే విద్యార్థులను వెంట పెట్టుకుని గెడబొంగుతో చేసిన విల్లంబులతో పువ్వులు జల్లుతూ ఇంటింటికి తిరిగేవారు. విద్యార్థుల చేతిలో బుక్కా పిండి, పువ్వులతో కలిపి బుట్ట మాదిరిగా ఉన్న విల్లంబు నుంచి ఆ ఇంటికి చల్లేవారు. ఉపాధ్యాయుల వారి ఆధ్వర్యంలో అయ్యవారికి చాలు ఐదు వరహాలు, పిల్లవాండ్రకు చాలు పప్పు, బెల్లాలు అని శ్రావ్యంగా వినిపించేది. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో నడిస్తే తమ పిల్లలు ఈ సాంప్రదాయ పండుగలో పాటలు పాడుతుంటే నాటి తల్లిదండ్రులు ఎంతో ఆనందపడేవారు.

సంక్రాంతి బొమ్మల కొలువులు కనిపించవు

సంక్రాంతికి బొమ్మల కొలువులు ఉండేవి. ఏడాది పొడవు నా పట్టణాల్లోనే కాదు పల్లెల్లో సైతం అనేక బొమ్మలు సేకరించి ప్రదర్శనలు ఇచ్చేవారు. అవి కూడా నేడు కనిపించడం లేదు. పల్లెటూళ్ళలో అయితే బొమ్మల కొలువులు మరిచిపోయారు. పట్టణాల్లో మాత్రం అక్కడక్కడ ధనవంతుల ఇళ్ళలో ఇవి ఏర్పాటు చేస్తున్నారు. ఉగాది వస్తే కుటుంబాలన్నీ ఒకచోటకు చేరి అన్ని రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తిని కొత్త సంవత్సరంలో అంతా బాగుండాలని కోరుకునేవారు. నేటి తరం వారు బంధువులందరూ కలిసి భోజనం చేయలేని పరిస్థితి నెలకొంది.

అడవులకు దూరం చేయడమే కారణం

(బుట్టాయిగూడెం)

మారుతున్న పరిస్థితుల్లో ఆదివాసీల ఆచార సంప్రదాయాలు అంతరించిపోతున్నాయి. నేటితరం కూడా వీటిపై శ్రద్ధ చూపకపోవడంతో కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని పలువురు ఆదివాసీ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి దూరం చేయడమే వారి ఆచార సంప్రదాయాలు కనుమరుగు కావడానికి ప్రధాన కారణమని పలువురు అంటున్నారు. బాహ్య ప్రపంచానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో నివాసాలుండే గిరిజనుల జీవన విధానం ప్రత్యేకంగా ఉంటుంది. వారి ఆచార సంప్రదాయాలు కూడా వేరుగా ఉండటమే కాక వారి నడవడిక కూడా విభిన్నంగా ఉంటుంది. మన్యంలోని అడవి బిడ్డలు అన్ని పండుగల మాదిరిగానే భూదేవి పండుగ, చెట్టు పండుగ, పుట్ట పండుగ, కల్లు పండుగలను చేసుకుంటారు. అన్నిటి కన్నా ముఖ్యమైంది భూదేవి పండుగ. ఈ పండుగలతో పాటు గృహాల్లో శుభకార్యాలు జరిగేటప్పుడు పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయాలతో పాటు గిరిజన నృత్యాలను చేయడం జరుగుతుంది. గతంలో ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా వారం రోజుల ముందు నుంచే ప్రత్యేకమైన వేషధారణలతో, కట్టు బట్టలతో చూపరులకు ఆనందాన్ని కల్గించేలా లయబద్ధమైన నృత్యాలు చేస్తుండేవారు. అలాగే పండుగల్లో కూడా ఈ నృత్యాలు కన్పించేవి. నృత్యాలు చేసినప్పుడు అటవీ వస్తువులతో తయారు చేసిన డోలు తదితర వస్తువులను వాడేవారు. రానురాను గిరిజనులు తమ ఆచార సంప్రదాయాలను మర్చిపోతున్నారు. పండుగల సమయాల్లో కూడా రేలా..రేలా పాటలు కానరాకుండా పోతున్నాయి. నేటి యువతరం మారిన పరిస్థితుల్లో వారు కూడా మారిపోతున్నారు. అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితులు కూడా నెలకొన్నాయి. ఇప్పటికైనా కనుమరుగవుతున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకునేందుకు యువతరం నడుం బిగించాలని గిరిజన పెద్దలు కోరుతున్నారు.

కూత ఎప్పటికి కూసేనో.. ?

నరసాపురం : కోటిపల్లి రైల్వే పనులకు నిధులున్నా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. రెండేళ్లుగా ఈ ప్రాజెక్టుకు అధిక మొత్తంలో నిధులు కేటాయించారు. అయితే పనులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలాయి. ఈ మార్గం గుండా కూత ఎప్పటికి కూసేనో.. పనులు ఎప్పటికి పూర్తయ్యేనో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికి నిదర్శం వంతెన నిర్మాణంపై ఆహ్వానించిన టెండర్లే. మూడు నెలల కిందట చించినాడ, పసర్లపూడి, కోటిపల్లి వద్ద మూడు చోట్ల వంతెన నిర్మాణాలకు రైల్వే బోర్డు టెండర్లను ఆహ్వానించింది. రూ. 700 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను పిలిచినప్పటికీ ఇవి నేటికీ ఖరారు కాలేదు. మొత్తం 5 కంపెనీలు టెండర్లు దాఖలు చేశాయి. వీటిని రైల్వే బోర్డు ఆమోదించాల్సి ఉంది. నిర్మాణ పనుల్లో కంపెనీల అనుభవం తదితర అంశాల పరిశీలన పేరుతో వీటిని పెండింగ్‌లో ఉంచారు. రెండు నెలల నుంచి ఇదే తంతు కొనసాగుతోంది. దీంతో ఈ టెండర్లపై సస్పెన్స్ నెలకొంది. నరసాపురం-కోటిపల్లి మధ్య నిర్మించే కొత్త రైల్వే మార్గానికి సుమారు రూ. 2400 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఇందులో వంతెన నిర్మాణాలకు సుమారు రూ. 700 కోట్లు, స్థల సేకరణ, ట్రాక్ నిర్మాణాలకు మిగిలిన మొత్తం ఖర్చు అవుతుందని అంచనా వేశారు. 77 కిలోమీటర్ల మేర నిర్మించే ఈకొత్త రైల్వే మార్గంలో మూడు చోట్ల భారీ వంతెనలను నిర్మించాల్సి వస్తుంది. గత ఏడాది కోటిపల్లి వద్ద నిర్మించే వంతెనకు మాత్రమే టెండర్లు ఆహ్వానించారు. రెండుసార్లు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ పెద్దగా స్పందన కనిపించలేదు. అంచనా వ్యయం పెంచి ఒకేసారి మూడు వంతెనలకు టెండర్లను పిలిచారు. అయితే వీటికి కూడా పెద్దగా స్పందన కనిపించ లేదు. కేవలం ఐదు కంపెనీలు మాత్రమే షెడ్యూల్ దాఖలు చేశాయి. దీంతో వీటి ఆమోదంపై రైల్వేబోర్డు రెండు నెలల నుంచి తర్జనభర్జనలు చేస్తోంది.

గతంలో ఈ ప్రాజెక్టుకు నిధుల కొరత ఉండేది. కేంద్రం గత రెండు బడ్జెట్‌లలోనూ ఈ ప్రాజెక్టుకు సుమారు రూ. 650 కోట్లు కేటాయించింది. ఇటు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 50 కోట్లు జమ చేసింది. మొత్తం రూ. 700 కోట్లతో ఈ ప్రాజెక్టుకు నిధులు కొరత అనే సమస్య లేదు. అయినా గత రెండేళ్లుగా పనుల్లో ఎటువంటి

రూ. 700 కోట్లు నిధులు..

పురోగతి కనిపించలేదు. దీనిపై ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు కూడా పెద్దగా ఒత్తిడి చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా ఈ భారీ ప్రాజెక్టుకు నిధులున్నా.. పనుల్లో మాత్రం పురోగతి లేకుండా పోయింది. ఇదే విధంగా కొనసాగితే గతంలో ఏర్పడిన పరిస్థితే మళ్లీ ఈ కోటిపల్లి ప్రాజెక్టుకు తలెత్తే అవకాశం ఉందన్న భయం స్థానికుల్లో నెలకొంది.

ధర నిలబడేనా..

- ఆశాజనకంగా కొబ్బరి ధర
- ప్రస్తుతం ధర ఉన్నా కాయల కొరత

ధర ఉన్నప్పుడు కాయలుండవు. కాయలున్నప్పుడు ధర ఉండదు. ఇదీ కొబ్బరి రైతుల పరిస్థితి. ప్రస్తుతం కొబ్బరి ధర ఆశాజనకంగా ఉంది. రైతుల వద్ద కాయ రూ. 8 నుంచి రూ. 8.50ల వరకు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. గత 3, 4 సంవత్సరాలుగా కాయకు రూ. 3కు మించి ఆదాయం రాలేదు. ఇప్పుడు ధర ఉన్నా రైతు వద్ద కాయలు లేవు.

(యలమంచిలి)

కొబ్బరి తోటల రైతులకు ఇప్పటి వరకు ఖర్చే తప్ప గిట్టుబాటు ధర లేదు. తోటకు నీరు తోడటం, పెంట వేయించడం చెట్లు వేర్లు కొట్టించి బాగు చేయించడంతో పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నష్టాలను తట్టుకోలేక కొబ్బరి పంట అంటే రైతులు విరక్తి చెంది కొందరు కొబ్బరి మొక్కలు తొలగించి వాటి స్థానే దొండపాదులు పెట్టి దానితోపాటు ప్రత్యామ్నాయంగా కంద, అరటి వంటి అంతర పంటలు వైపు మొగ్గుచూపుతున్నారు. కొబ్బరి దింపు కార్మికుడికి కాయకు ఒక రూపాయి, కూలీ నిమిత్తం ఒక రూపాయి, 100 కాయలు కొన్న వ్యాపారులకు 10 కాయలు ఇవ్వాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. 400 కొబ్బరి కాయలు దిగుబడి వస్తే కొబ్బరి దింపునకు రూ. 400లు, కూలీలకు రూ. 400లు ఇవ్వాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. కొద్దికాలంగా కొబ్బరి ధర చూస్తుంటే రైతులకు సంతోషంగా ఉందని, అయితే చెట్లుకు కాయలు మాత్రం లేవని పలువురు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం కొబ్బరి పిందె దశలో ఉందని జనవరి నెలకుగాని కాయ దిగుబడి రాదని చెబుతున్నారు. ఆ సమయంలో కొబ్బరికి ఈ ధర ఉంటే రైతులుకు గిట్టుబాటుగా ఉంటుందని అంటున్నారు. కొబ్బరి ధర పతనం కాకుండా స్థిరంగా ఉంటే కొబ్బరి రైతులు కాస్త కోలుకుంటారని పలువురు రైతులు చెబుతున్నారు.





దొడ్డిపట్లలో కొబ్బరి గుట్టలుగా పోస్తున్న దృశ్యం

కొబ్బరి ధర పరవాలేదు..



గత 2, 3 నెలలుగా కొబ్బరి ధర ఫరవా లేదు. ఆశాజనకంగా ఉంది. ఖర్చు పోను రైతుకు ఒక్కోకాయకు రూ. 6ల వరకు మిగలడంతో కొబ్బరి వల్ల ఆదాయం మెరుగుగా ఉంది. అయితే రైతుల వద్ద ప్రస్తుతానికి కాయలు లేవు.

- చేగొండి సూరిబాబు, రైతు, దొడ్డిపట్ల

భవిష్యత్తులో కూడా ఇలా ఉంటే ఆనందమే



కొబ్బరి ధర భవిష్యత్‌లో కూడా ఇలా ఉంటే రైతులకు కాసుల పంటే. గతంలో నష్టాలు చవిచూశాం కనీసం పెట్టుబడులు కూడా రాలేదు. ఈ ధర ఎన్నాళ్లు ఉంటుందో మరి.

- చేగొండి సీతారామస్వామినాయుడు (చిన్ని), కొబ్బరి రైతు

కొబ్బరికి ఎండు తెగులు

గ్రామాల్లో కనిపించని పచ్చదనం

భీమవరం : డెల్టా ప్రాంతం పచ్చని వరిపైర్లు.. ముదురు పచ్చని కొబ్బరి ఆకులతో కళకళలాడుతూ కనిపిస్తూ ఉంటుంది. ముఖ్యంగా జూన్ తరువాత వర్షాలు కురిస్తే చాలు ఖాళీ స్థలం ఎక్కడ ఉన్నా పచ్చదనం వెల్లివిరుస్తుంది.ఈలోగా వరిపంట పచ్చబడుతుంది. వేసవిలో సరైన నీరు లేక ఆకులను రాల్చిన కొబ్బరిచెట్లు సైతం ఆకులతో పచ్చగా కనిపిస్తాయి. కానీ ఈ ఏడాది కొబ్బరిచెట్లు పచ్చదనం కోల్పాయాయి. ఐదారు నెలలుగా ఎండుతెగులు సోకడంతో కొబ్బరిచెట్లు ఆకులు ఎండిపోయాయి. పురుగు పట్టడంతో బాగా ఎండుముఖం పట్టాయి. కాయలు కాస్తున్నప్పటికీ అందులో జీవం కనిపించడం లేదు. జిల్లాలో ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో ఇలాంటి పరిస్థితి 50 శాతం విస్తీర్ణంలో కనిపిస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కొబ్బరి పచ్చదనం ఏ మాత్రం కనిపించడం లేదు. జోరు వాన కురుస్తోంది. చెట్టు ఎదుగుతున్నప్పటికీ ఆకుల్లో జీవం లేదు. గతేడాది ఇలాంటి వ్యాధి ప్రారంభమైందని, అది ఈ ఏడాది మరింత పెరిగిందని రైతులు చెబుతున్నారు.



కొబ్బరిచెట్లకు ఎండు తెగులు

India's largest trade partner?

Current Affairs & GK

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on.....
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ......
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the ....
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these


A. Ravi Prakash Reddy
Senior Faculty

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ......
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to .....
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in...
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

			16) 5	22) 1	28) 3
			17) 1	23) 3	29) 1
1) 2	6) 1	11) 1	18) 1	24) 1	30) 2
2) 1	7) 3	12) 4	19) 1	25) 4	31) 2
3) 5	8) 5	13) 3	20) 2	26) 5	32) 5
4) 3	9) 2	14) 1	21) 2	27) 2	33) 4
5) 1	10) 1	15) 1			

Job ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

• కంటెంట్ ఆడిటర్
ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్‌ఐ/ పిటిఐ/ యుఎన్‌ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

• సీనియర్ మానిటర్
ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

• మానిటర్
ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి   బి) అదిశ రాశి
సి) ఎ, బి   డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω   బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω   డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3   బి) 9   సి) 1/9   డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω   డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు   డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది   బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది   డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^5 J   బి) 36×10^5 ev
సి) 36×10^6 J   డి) 36×10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9   బి) 11, 7   సి) 6, 12   డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C   బి) 0.3C   సి) 33C   డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్   బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ   డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ   బి) g కంటే తక్కువ
సి) g కి సమానం   డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T   బి) 10^3 T సి) 10^2 T   డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి   బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది   బి) స్థిరం
సి) శూన్యం   డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు   బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు   డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది   బి) తగ్గుతుంది
సి) మారదు   డి) మారుతుంది.


23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV   బి) QC / 2 సి) QV/2   డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది   బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం   బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం   డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది   బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది   డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω   బి) 100Ω   సి) 150Ω   డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) $10^2\ \Omega$ బి) $10^4\ \Omega$ సి) $10^5\ \Omega$ డి) $10^6\ \Omega$

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది   బి) తగ్గుతుంది
సి) మారదు   డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω   బి) 1/3 Ω   సి) 2/3 Ω   డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్   బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్   డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్   బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్   డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం   బి) అనార్ధ్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం   డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్   బి) BCD   సి) మోర్స్   డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్   బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్   డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం   బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం   డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది   బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది   డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్   బి) మో/ మీటర్
సి) ఓం మీటర్   డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం   బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్   డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె   బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ   డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v   బి) 130v   సి) 240v   డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట   బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను   డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst   బి) Q = ms/t
సి) Q = m/st   డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్   బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం   డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది   బి) మారదు   సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ   బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ   డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్‌ఇ/ సిఎస్‌ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

పట్టాయిగూడెం రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

చింతలపూడి : పట్టాయిగూడెం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సోమవారం షేక్ అబ్దుల్ రెహ్మాన్ పంచాయతీరాజ్ ఏఈకి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డుకు గత పదేళ్లుగా మరమ్మతులు లేకపోవడం వల్ల అధ్వానంగా ఉందని, రంగచెరువుకు ఇటీవల గండిపడి నీరు కూడా రోడ్డు మీద ప్రవహించి కోతకు గురయిందన్నారు. కనకదుర్గ గుడి నుంచి సీతానగరం వరకు ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై ఏఈ జగన్నాథం మాట్లాడుతూ రూ. 6 లక్షలతో ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపామని, అవి మంజూరుకాగానే మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు.

పబ్లిక్ సర్వెంట్



యర్రకాలువ నుంచి మంచినీటి సరఫరాకు చర్యలు

ఎన్. శ్యామసుందరరావు
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కామవరపుకోట మండలం

కామవరపుకోట పంచాయతీ పరిధిలోని పది నివాసిత గ్రామాలకు నాబార్డు నిధులతో శుద్ధి చేసిన తాగునీరు సరఫరా పనులు వేగంగా జరుగుతున్నాయి. సమగ్ర మంచినీటి పథకానికి మొదటి దశగా 6 కోట్ల 30 లక్షల రూపాయలతో యర్రకాలువ జలాశయం నుంచి కామవరపుకోట మండలానికి నీటి సరఫరా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిర్దేశిత గ్రామాలన్నింటికి మంచినీటి సరఫరాకు గాను రెండో విడతగా ప్రభుత్వం రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసింది.

● కామవరపుకోట



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ సోమవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

టి.నరసాపురం, వేపుకుంట, గుర్వాయిగూడెం, శ్రీరామపురం, తిరుమలదేవుపేట, మధ్యాహ్నపువారిగూడెం, బొర్రంపాలెం, రావికంపాడు, మక్కినవారిగూడెం, కొల్లువారిగూడెం, బంధంచర్ల, రాజుపోతేపల్లి, జగ్గవరం, కామవరపుకోట, కొత్తూరు, ద్వారకాతిరుమల

● **గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు**
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఆనందో బ్రహ్మ
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

జోగడిగూడెం శ్మశానం



శ్మశానం సమస్యలమయం

• ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు • దహన సంస్కారాలకు ఆటంకం
• షెడ్లు నిర్మించాలని గ్రామస్థుల వినతి

కామవరపుకోట : కామవరపుకోట పంచాయతీ జోగడిగూడెం శ్మశానంలో ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. చూడడానికి శ్మశానం కాదేమో అనేంత చెట్లు పెరిగిపోవడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతిమ సంస్కారాలకు వెళ్లే వారికి కనుచూపు మేరకు ముళ్ల చెట్లు తప్ప ఖాళీ స్థలం కనిపించే పరిస్థితి లేదు. దీంతో గ్రామస్థుల్లో ఎవరైనా చనిపోతే కూడా వెళ్లిన వారు కూర్చోవడానికి కూడా నేల చదును లేదు. తుప్పలు పెరిగిపోవడంతో అంతిమ సంస్కారాలకు ఆటంకంగా మారాయి. తుప్పలు తొలగించి, నేలచదును చేసి అవసరమైన నీటి వసతి కల్పించాలని, అక్కడికి వెళ్లిన వారు వేచి ఉండేందుకు షెడ్డు నిర్మాణం జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆక్రమణలు తొలగించి సమస్యలు పరిష్కరించాలి :
సమస్యలమయమైన శ్మశానాన్ని చక్కదిద్దాలి. చాలా చోట్ల ఆక్రమణలకు గురైందని, శ్మశాన స్థలాన్ని సర్వే జరిపి సౌకర్యాలు కల్పించాలి. జోగడిగూడెం, పాతూరు శ్మశానాల్లో కూడా నీటి సౌకర్యం లేదు. తుప్పలతో నిండి ఉన్నాయి. వేచి ఉండేందుకు షెడ్డు లేదు. తుప్పలతో నిండి అసౌకర్యంగా ఉన్నాయి. వీటిని చక్కదిద్దాలి.



టీవీఎస్ రాజు, కామవరపుకోట

నిత్యావసర వస్తువులు సక్రమంగా అందించాలి

తహసీల్దార్ నరసింహరాజు

కామవరపుకోట : రేషన్ డీలర్లు నిత్యావసర వస్తువుల సరఫరా సేవాదృక్పథంతో అందించాలని తహసీల్దార్ డి.ఎ.నరసింహరాజు తెలిపారు. సోమవారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆహార సలహా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా విద్యాలయాల్లో మధ్యాహ్న భోజన పథకానికి నాణ్యమైన బియ్యం అందించేలా డీలర్లు బాధ్యతలు నిర్వహించాలన్నారు. సలహా సంఘం సభ్యుడు టీవీఎస్ రాజు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులన్నీ చౌకడిపోల ద్వారా అందిస్తే అటు వినియోగదారులకు వెసులుబాటుగా ఉంటుంది. చౌకడిపో డీలర్లకు సరైన ఉపాధి దొరుకుతుందని, ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకునేలా ప్రతిపాదనలు పంపాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.



ఆహార సలహా సంఘం సమావేశం నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సలహా సంఘం సభ్యులు మద్దిపోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యాలయాల్లో పిల్లలకు నాణ్యత గల బియ్యం సరఫరా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీఆర్ మనోజ్, ఎంఈవో సుబ్బారావు, రేషన్ డిపో డీలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి ఇంటర్వ్యూలకు సర్వర్ సమస్యలు

లింగపాలెం : మండలంలో ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు రెండో రోజు కూడా అభ్యర్థులు సర్వర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ధర్మాజీగూడెం ఎస్‌బీఐ పరిధిలోని దరఖాస్తుదారులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ధర్మాజీగూడెం, అయ్యప్పరాజుగూడెం, కలరాయినగూడెం, భోగోలు, నరసన్నపాలెం గ్రామాల అభ్యర్థులు సుమారు 350 మంది హాజరయ్యారు. అయితే సర్వర్ సమస్యతో అభ్యర్థులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తింది. కార్యాలయ ప్రాంగణమంతా దరఖాస్తుదారులతో కిక్కిరిసిపోయింది. ఈ ఏడాది కొత్తగా బయోమెట్రిక్ విధానంతో ఇంటర్వ్యూలు నిర్వహించడంతో సర్వర్ పనిచేయక, ఉదయం నుంచి సాయంత్రం వరకు అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం సర్వర్ పనిచేయడంతో తోపులాట జరగడంతో కొద్దిసేపు ఇంటర్వ్యూలు నిలుపుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, ధర్మాజీగూడెం ఎస్‌బీఐ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ అశోక్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో వేగంగా
పాస్ పుస్తకాలు అందిస్తాం

తహసీల్దార్ సోమశేఖర్

లింగపాలెం : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం మేరకు ఆన్‌లైన్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తామని తహసీల్దార్ బి. సోమశేఖర్ అన్నారు. సోమవారం ఆయన తన చాంబర్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ రైతులు మీసేవా కేంద్రం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలను కేవలం పావు గంటలో రూ. 25లతో తీసుకోవచ్చన్నారు. ప్రతీ ఒక్క రైతు వారి భూమికి సంబంధించి సెల్ నంబర్‌కు అనుసంధానం చేస్తామన్నారు. ఈ అవకాశాలను మండలంలోని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు.



కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్లకు సన్మానం

సీనియర్లను గౌరవించాలి

కాంగ్రెస్ కార్యదర్శి మారుమూడి థామస్

చింతలపూడి : సీనియర్లను గౌరవించాలని కాంగ్రెస్ కార్యదర్శి మారుమూడి థామస్ అన్నారు. సోమవారం సిటిజన్స్ డే సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో పది మంది వయో వృద్ధులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ రోజుల్లో వృద్ధులను, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, నిరాదరణకు గురవుతున్నారని, ఆ సంస్కృతి విడనాడాలన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను ఆదరించినప్పుడే మానవ సేవకు అర్థం ఉంటుందన్నారు. ఈ.సూర్యనారాయణ, బండి విశ్వేశ్వరమూర్తి, మారుమూడి లక్ష్మయ్య, నరసింహరావు, ఎస్.మూర్తజా అలీ, విన్నకోట బాబూరావు, నరం వెంకటరత్నం, గార్లపాటి సత్యనారాయణ, సీహెచ్ జగపతిరావు, కొనకళ్ళ రామారావులను పార్టీ కార్యకర్తలు సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు.

చింతలపూడి సొసైటీ ఆధ్వర్యంలో :

చింతలపూడి సొసైటీ ఆధ్వర్యంలో కూడా సీనియర్ సిటిజన్స్‌డే జరిగింది. టీడీపీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్, కొడాలి వీరభద్రరావు, కొండా సంజీవరావు, నరసింహరావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు నలమాటి రామకృష్ణ మాట్లాడుతూ పెద్దలను గౌరవించినప్పుడు మంచి సమాజం ఏర్పడుతుందన్నారు. కార్యదర్శి బాలకృష్ణ, మోరం ఈశ్వర్‌కుమార్, బోడా నాగభూషణం, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

చింతలపూడి : రోజురోజుకీ పెరుగుతోన్న దళితులపై దాడులను అరికట్టాలని బీఎస్పీ కార్యదర్శి బెజ్జం కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో నియోజకవర్గ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు దళితులు, ముస్లింలపైన దాడులు జరుపుతున్నారని, ఈ దాడులను అరికట్టాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ఎ.రాజేష్‌కుమార్, చిన్నారావు, లక్ష్మయ్య, సత్యనారాయణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

28న నేత్ర వైద్య శిబిరం

చింతలపూడి : స్థానిక లయన్స్ క్లబ్‌లో ఈనెల 28న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు ఎస్‌ఎస్‌ఎన్ గాంధీ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. పరిసరాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

మూడో విడత రుణమాఫీ
నిధులు విడుదల చేయాలి

చింతలపూడి : ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ మూడో విడత సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం.వసంతరావు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ టీఈ మైఖేల్ రాజుకు నియోజకవర్గ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద సంఘ నాయకులు వారు మాట్లాడుతూ మూడో విడత నిధులు విడుదల కాకపోవడం వల్ల బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడం లేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు దొంతా కృష్ణ, టి.బాబు, నాగేశ్వరరావు, ప్రసాద్ ఉన్నారు.

రేషన్ సక్రమంగా అందించాలి

పెదవేగి : రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సరుకుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య సూచించారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం పెదవేగి మండల ఆహార సలహా సంఘ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు రేషన్ సరుకుల పంపిణీలో నాణ్యత కొరవడుతోందని, కొలతలు సక్రమంగా ఉండడంలేదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందించే కోడిగుడ్డు పరిమాణం చాలా చిన్నదిగా ఉంటున్నాయని, కొన్ని గుడ్లు పాడై, పురుగులు వస్తున్నాయని ఉపాధ్యాయులు చెప్పారు.


పర్యావరణ పరిరక్షణ ప్రయోగం


అభివృద్ధి దిశగా భారతదేశం ప్రదర్శన


జీఎస్టీ విధివిధానాలపై విద్యార్థుల ఆలోచన

ఆకట్టుకున్న ప్రయోగాల ప్రదర్శన...

పెదవేగి : పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయంలో జరుగుతున్న 9 జిల్లాల క్లస్టర్ స్థాయి నవోదయ విద్యాలయాల పోటీల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి, అందరినీ ఆలోచింపజేశాయి. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 70ఏళ్ళలో దేశం సాధించిన ప్రగతి, కాలుష్య ప్రభావం, నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యర్థాలతో ఎరువుల తయారీ, జీఎస్టీ విధివిధానాలపై ప్రదర్శన వంటివి ఆకట్టుకున్నాయి. అలాగే పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, అందుకు చేస్తున్న కృషి, చేయాల్సిన పద్ధతులను విద్యార్థులు తమదైన శైలిలో సూచించారు. చేసిన ప్రయోగాలను విద్యార్థులు చెప్పిన విధానం ఆకట్టుకుంది.

పెదవేగి ఎస్సైగా క్రాంతిప్రియ


వి. క్రాంతిప్రియ

పెదవేగి : పెదవేగి ఎస్సైగా వి.క్రాంతిప్రియ నియమితులయ్యారు. ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న క్రాంతి ప్రియను పెదవేగి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బదిలీచేశారు. ఇప్పటివరకు పెదవేగిలో పనిచేసిన ఎస్సై వీరంకి రామకోటేశ్వరరావును ఏలూరు మొదటి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఎం.రవిప్రకాష్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.

పబ్లిక్ సర్వెంట్



పేదలను ఆదుకునేందుకు పలు ప్రభుత్వ పథకాలు

దాసరి సుమలత,
వెలుగు శాఖ ఏపీఎం, దెందులూరు

ప్రతీ కుటుంబానికి నెలకు రూ. 10 వేలకుపైగా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం శ్రీనిధి, ఉన్నతి, సామాజిక పెట్టుబడి, బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకుంటోంది. అందరూ చదువుకోవాలనే ఉద్దేశ్యంతో రాత్రులు బడులు నిర్వహిస్తున్నాం. డ్వాక్రా మహిళల ద్వారా గ్రామ శివారుల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటిస్తున్నాం. అన్ని సమయాల్లో గడ్డి కొరత లేకుండా ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నాం. టెక్నాలజీని గ్రామాల్లో ఉపయోగించే విధంగా ప్రభుత్వం పంచాయతీకి ఒక కంప్యూటర్, స్కానర్‌ను అందిస్తోంది.

● దెందులూరు

మీ కోసంలో వినతుల స్వీకరణ


మీ కోసం కార్యక్రమంలో అర్జీని స్వీకరిస్తున్న తహసీల్దారు జీజేఎస్‌కుమార్

పెదపాడు : ప్రతి సోమవారం నిర్వహించే మీ కోసం కార్యక్రమంలో అందే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని పెదపాడు తహసీల్దారు జీజే ఎస్ కుమార్ తెలిపారు. పెదపాడు తహసీల్దారు కార్యాలయం వద్ద జరిగిన మీ కోసం కార్యక్రమంలో సోమ వారం అర్జీలను స్వీక రించారు. పెన్షన్లు, ఇంటి స్థలాల మంజూరు కోసం అర్జీలు అందాయని, వాటిని ఆయా శాఖల అధికారులతో విచారణ జరిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో పాటుగా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవరత్నాల ప్రకటనతో ప్రత్యర్థుల గుండెల్లో గుబులు

వైసీపీ నేత కోటగిరి శ్రీధర్


సమావేశంలో మాట్లాడుతున్న కోటగిరి శ్రీధర్

పెదవేగి : వైసీపీ అధినేత ప్రకటించిన నవరత్నాల పథకాలతో టీడీపీ గుండెల్లో గుబులు పుడుతోందని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ నేత కోటగిరి శ్రీధర్ అన్నారు. దెందులూరు నియోజకవర్గం వైసీపీ సమావేశం ఏలూరు శలా నాగకోటేశ్వరరావు కల్యాణమండపంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ వైసీపీ పథకాలు ప్రజలకు పూర్తిగా ఆమోదయోగ్యమైనవని, అందుకే టీడీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని, ఈ పథకాలతో వైసీపీ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. దెందులూరు నియోజకవర్గంలో ప్రజలు రాజకీయంగా ఇక్కట్లు పడుతున్నారని, వచ్చే ఎన్నికలతో వారికి ఈ బాధలు తప్పుతాయని ఆయన తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త తనవంతు కృషిని, భాగస్వామ్యాన్ని అందించాలన్నారు. దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ నవరత్నాల పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళి, వాటి ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. ప్రతి కార్యకర్త పేరును రిజిస్ట్రేషన్ చేయడంద్వారా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా ఆ కార్యకర్తతో మాట్లాడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకులు శక్తివంచన లేకుండా తమవంతు కృషిని చిత్తశుద్ధితో నిర్వహించాలని కోరారు.


మానవత శాంతి ర్యాలీని నిర్వహిస్తున్న సభ్యులు

'మానవత' ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

అప్పనవీడు (పెదపాడు) : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ సోమవారం నాడు పెదపాడు మండలం అప్పనవీడు జాతీయరహదారిపై శాంతియాత్రను నిర్వహించారు. మానవత శాంతి ర్యాలీని సంస్థ గౌరవ డైరెక్టర్లు తోట వెంకటేశ్వరరావు, నెరుసు రాజు జెండా ఊపి ప్రారంభించారు. వివిధ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు పెద్దసంఖ్యలో శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. అభయాంజనేయస్వామి నాలుగు రోడ్ల కూడలితో పాటుగా పలు ప్రాంతాల వెంట శాంతి ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని సాధించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిని చేయాలన్నారు. మానవత సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు మారుబోయిన కోటేశ్వరరావు, పొట్లూరి శేషాచలం, నారగాని కొండలరావు, వడ్డీ రాజేశ్వరరావు, మంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్‌బ్యాంకు ఖాతాదారుల సమావేశం

పెదపాడు : బ్యాంకు పరిధిలో ఖాతాదారులకు నాణ్యమైన సేవలను అందించడంతో పాటుగా వారికి విస్తృతమైన రుణ సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని ఇండియన్ బ్యాంకు పెదపాడు శాఖ అధికారులు తెలిపారు. ఇండియన్ బ్యాంకు పెదపాడు శాఖ ఖాతాదారుల సమావేశం పెదపాడు బ్యాంకు కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఖాతాదారులనుద్దేశించి బ్యాంకు అధికారులు మాట్లాడుతూ శాఖ పరిధిలో అనేక మంది ఖాతాదారులకు సేవలను అందిస్తున్నామని, విద్య, గృహ రుణాలతో పాటుగా వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలను సులభమైన పద్ధతిలో అందజేస్తున్నామన్నారు. బ్యాంకు పరిధిలో మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.


పోతునూరులో చంద్రన్న బీమా చెక్కును అందజేస్తున్న సహకార సంఘం బ్యాంకు అధ్యక్షుడు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్

చంద్రన్న బీమాతో పేదలకు ధీమా

దెందులూరు : చంద్రన్న బీమా పేద, మధ్య తరగతి ప్రజలకు వరమని పోతునూరు సహకార సంఘం బ్యాంకు అధ్యక్షుడు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్ అన్నారు. సోమవారం పోతునూరులో గుండెనొప్పితో మృతి చెందిన సుబ్బారావు కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా చెక్కును గ్రామ టీడీపీ అధ్యక్షుడు బాబీ, బీసీ సెల్ మండలాధ్యక్షుడు నున్న లక్ష్మణ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దొక్కు వెంకటేశ్వరరావు, గండి రాజా, పలువురు ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రికి కరెంటు కష్టాలు తప్పేనా..?

దెందులూరు : నియోజకవర్గ మండల కేంద్రంలో ప్రధానమైన ప్రభుత్వాసుపత్రిలో కరెంటు కష్టాలు మొదలయ్యాయి. సుమారు ఇప్పటివరకు రూ. 12 లక్షల మేర విద్యుత్ బకాయిలు విద్యుత్‌శాఖకు చెల్లించాల్సి ఉన్న నేపథ్యంలో ఆ శాఖాధికారులు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో విద్యుత్‌ను నిలుపుదల చేసేందుకు విద్యుత్‌శాఖాధికారులు చర్యలు ప్రారంభించనున్నారు. అయితే దెందులూరు ప్రభుత్వాసుపత్రి ప్రభుత్వ ప్రధాన వైద్యుడు డాక్టర్ ఈడ్పుగంటి స్వరూప్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కరెంటు బిల్లులను జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయానికి పంపుతున్నామని, వారు చెల్లించాల్సి ఉందని తెలిపారు.


దెందులూరు ఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దళితబహుజన ఫ్రంట్ కన్వీనర్ బట్టు స్వర్ణకుమారి

గ్రామ సమస్యలపై వినతి పత్రం

దెందులూరు : దెందులూరు గ్రామంలో చాలాచోట్ల రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, ఖాళీస్థలాల్లో మురుగునీరు, వరద నీరు చేరుకుని దోమలకు ఆవాసాలుగా మారాయని దళిత బహుజన ఫ్రంట్ కన్వీనర్ బట్టు స్వర్ణకుమారి అన్నారు. సోమవారం దెందులూరు పంచాయతీ ఈవో అనూషకు దెందులూరు గ్రామంలోని సమస్యలపై దళితబహుజన ఫ్రంట్ కన్వీనర్ బట్టు స్వర్ణకుమారి వినతిపత్రం అందజేశారు. కాశీ కాలనీలో పలుచోట్ల రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, డ్రైనేజీలు, వీధిలైట్లు కూడా వెలగటం లేదని చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.


దెందులూరు జడ్పీహైస్కూల్లో కంప్యూటర్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బోధన

దెందులూరు : ప్రభుత్వం ఆంగ్లం, కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో సైతం దాతల సహకారంతో పూర్తిస్థాయిలో కంప్యూటర్ బోధనా సేవలు అందిస్తున్నామని దెందులూరు జడ్పీ హైస్కూలు హెచ్ఎం గారపాటి కనకదుర్గాసునీత అన్నారు. సోమవారం హైస్కూల్లో సీనియర్ ఉపాధ్యాయుడు మొటపర్తి బాపినీడు, ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కంప్యూటర్ విద్యను పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

సీతంపేటలో నేడు చంద్రన్నరైతు క్షేత్రం

దెందులూరు : మండలంలోని సీతంపేట గ్రామంలో చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నామని దెందులూరు మండల వ్యవసాయశాఖాధికారి డాక్టర్ శ్రీనివాసరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తామని, ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.

పదాలు కనుక్కోండి



బొమ్మ గీయండి




జంతర్‌మంతర్


1. సఆక్తి ▸ ....
2. డిరాబ ▸ ....
3. వియంష ▸ ....
4. క్కుఎవ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. HNTU ▸ ....
2. MBOB ▸ ....
3. WODO ▸ ....
4. DETI ▸ ....



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా కానీ పురిలో లేను

లుప్తంలో ఉన్నా కానీ గుప్తంలో లేను

వరిలో ఉన్నా కానీ గిరిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ

జంతర్‌మంతర్

1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ

జంబ్లింగ్ వర్డ్స్ :

1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

పరిశోధన ఫలాలు

మొదటి పేజీ తరువాయి

అటవీ భూములు బదలాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అమలుకాని జైరామ్ హామీ

విశ్వ విద్యాలయంలో పరిశోధన ప్రాజెక్టునిర్వహించాలంటే స్థలం తక్కువగా ఉంది. పరిశోధన స్థానాలు, ప్రాజెక్టులను పరిమితంగానే చేపట్టాల్సి వస్తోంది. విశ్వ విద్యాలయం సమగ్ర పరిశోధనలకు వేదిక. యూపీఏ ప్రభుత్వ హయాంలో విశ్వ విద్యాలయంలో పర్యటించిన అప్పటి కేంద్ర అటవీపర్యావరణ శాఖ మంత్రి జైరామ్ రమేష్ 1,400 ఎకరాల అటవీ భూమిని విశ్వ విద్యాలయానికి అప్పగించేందుకు సమ్మతించారు. తొలివిడత 700 ఎకరాలు బదలాయించనున్నట్లు హామీ ఇచ్చినా ఆచరణ సాధ్యం కాలేదు.

మరుగునపడిన ప్రతిపాదనలు

అటవీ భూములు బదలాయించాలంటే అందుకు ప్రతిగా ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు అప్పగించాలన్న నిబంధనలతో విశ్వ విద్యాలయానికి అటవీ భూముల బదలాయింపులో జాప్యం జరిగింది. ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు అప్పగించాలన్న సమస్యను అధిగమించేందుకు విశ్వ విద్యాలయం, అటవీ శాఖల మధ్య ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. అటవీ భూముల హక్కులు అదే శాఖకు ఉంటాయి. ఆ భూముల్లో కేవలం ఉద్యాన ప్రాజెక్టులను చేపట్టే అవకాశం విశ్వ విద్యాలయానికి దక్కుతుంది. ఈ ప్రతిపాదనపై అటు అటవీ శాఖ విశ్వ విద్యాలయ అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు సాగాయి. అటవీ భూముల్లో ఉద్యాన ప్రాజెక్టులు చేపట్టే ప్రతిపాదన అమలులోకి వచ్చే తరుణంలో కేంద్ర, రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారిపోయాయి. ప్రాధాన్యాలు మారాయి. ఫలితంగా విశ్వ విద్యాలయానికి అటవీ భూముల బదలాయింపు ప్రతిపాదన మరుగున పడింది.

కేంద్రానికి నివేదిక

ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అటవీ భూములను డీనోటిఫై చేసేందుకు కేంద్రానికి నివేదిక పంపింది. అందులో విశ్వ విద్యాలయానికి గతంలో అప్పగిస్తామనుకున్న అటవీ భూములు ఉన్నాయి. తాజాగా డీనోటిఫైతో సంబంధం లేకుండా విశ్వ విద్యాలయానికి అటవీ భూములను బదలాయించే అవకా శం ఉందంటూ ఉద్యాన కమిషనర్, వైస్ ఛాన్సలర్ చిరంజీవిచౌదరి వివరించడంతో ఆశలు చిగురించాయి.

ఫారెస్ట్ కాలేజీకి ప్రతిపాదన

ఉద్యాన విశ్వ విద్యాలయానికి అటవీ భూములను బదలాయిస్తే ఫారెస్ట్ కాలేజీని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉంది. దేశంలో ఇప్పటి వరకు ఉద్యాన విశ్వ విద్యాలయంతోపాటు ఫారెస్ట్ కాలేజీ హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో డాక్టర్ యశ్వంత్‌సింగ్ పార్మర్ యూనివర్సిటీ ఆఫ్ హార్టికల్చర్ అండ్ ఫారెస్ట్ ఒక్కచోటే ఉంది. వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వ విద్యాలయంలో ఫారెస్ట్ కాలేజీ ఏర్పాటు చేస్తే రెండోది అవుతుంది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం అటవీ అభివృద్ధిపై దృష్టి సారించింది. సాగు భూమిలో 30 శాతం వాణిజ్యపరమైన అటవీ సంపదను వృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉంది. అది ఆచరణ సాధ్యం కావాలంటే వాణిజ్య అడవులను పెంపొందించే నిపుణుల అవసరం ఉంది. ఆ దిశగా ఫారెస్ట్ కాలేజీలో నైపుణ్యం కలిగిన విద్యార్థులు బయటకు రానున్నారు. అటవీ భూములను బదలాయిస్తే ఉద్యాన పరిశోధన ప్రాజెక్టులతోపాటు ఫారెస్ట్ కాలేజీని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నారు. ఏటా విశ్వ విద్యాలయంలో ఉద్యాన పంటల ప్రదర్శన నిర్వహిస్తుంటారు. దీనికి విచ్చేసే ప్రజా ప్రతినిధులంతా విశ్వ విద్యాలయానికి అటవీ భూములు కేటాయిస్తామంటూ హామీలు ఇస్తూనే ఉన్నారు. ఇప్పుడు అటవీ భూముల బదలాయింపుపై అనుభవజ్ఞులైన అధికారులే విశ్వ విద్యాలయాల్లో ఉన్నతాధికారులుగా ఉన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారిస్తే విశ్వ విద్యాలయానికి అటవీ భూముల బదలాయింపు సాధ్యమవుతుంది.

అంతరించే వృక్ష జాతుల పరిరక్షణ

విశ్వ విద్యాలయానికి అటవీ భూములు బదలాయిస్తే దేశంలో అంతరించిపోతున్న వృక్ష జాతులను పరిరక్షించే ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించారు. అటవీ శాఖకు ఆ దిశగానే ప్రతిపాదనలు పంపారు. విశ్వ విద్యాలయానికి తొలివిడతగా కేటాయించదలసిన 700 ఎకరాల అటవీ భూములు ఎనిమిది వన సంరక్షణ సమితిల్లో ఉన్నాయి. వన సంరక్షణ సమితులకు బదులుగా తామే అటవీ శాఖతో ఒప్పందం కుదర్చుకోవడానికి విశ్వ విద్యాలయం ముందుకు వచ్చింది. అడవుల్లో లభ్యమయ్యే పండ్ల జాతులు, అంతరించే వృక్ష జాతులను పరిరక్షించడంతోపాటు ఆ పరిశోధనా ఫలాలను రైతులకు, గిరిజనులకు అందేలా విశ్వ విద్యాలయ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. వీటన్నింటిపై సానుకూలంగా స్పందించిన భూమి హక్కులు కోల్పోకుండా అటవీ భూములు బదలాయించేందుకు గతంలో ముందుకు వచ్చింది. ప్రభుత్వం మారిపోవడంతో ఆ ప్రతిపాదన మరుగునపడింది. తాజాగా వీసీ చిరంజీవి చౌదరితో మళ్లీ ఆశలు చిగురించాయి. భూములు బదలాయిస్తే విశ్వ విద్యాలయం రూపురేఖలు మారిపోనున్నాయి.

మత్తులో యువత

జోరుగా ఖైనీ, గుట్కా గంజాయి విక్రయాలు

చోద్యం చూస్తున్న అధికారులు

ఏలూరు క్రైం: జిల్లాలోని యువతను కొంతమంది స్వార్థపరులు తమ అక్రమార్జన కోసం మత్తు ఊబిలోకి ముంచేస్తున్నారు. వీటికి అలవాటు పడ్డవారు ఇక తమ జీవితకాలం వాటికి బానిసలుగా మారిపోయి ఆర్థికంగా దెబ్బతినడమే కాకుండా ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఎన్ని నిషేధాజ్ఞలు విధించినా అధికారులు వైఫల్యం చెందడమే కాకుండా చూసీచూడనట్టుగా వ్యవహిస్తూ కాసులకు కక్కుర్తిపడడంతో యధేచ్ఛగా మత్తు వ్యాపారుల జోరు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. పక్క జిల్లా అయిన కృష్ణా జిల్లాలో ఇలాంటి వ్యాపారులపై కఠినంగానే అక్కడి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఒక గుట్కావ్యాపారిని ఆరు నెలలపాటు జిల్లా బహిష్కరణ చేశారంటే దీనిని బట్టి అక్కడి అధికారులు ఎంత కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారో అర్థం చేస్తున్నారు. ప్రభుత్వం నిషేధించిన ఖైనీ, గుట్కాలు ఏ మూల ఏ బడ్డీకొట్టులో చూసినా యధేచ్ఛగా లభిస్తూనే ఉన్నాయి. దీనిని బట్టి కేవలం కాగితాల వరకే నిషేధం పరిమితం చేశారని తెలుస్తుంది. జిల్లాలో గుట్కా, ఖైనీల విక్రయాల కేంద్రాలుగా ఏలూరు నగరం, భీమవరం, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం, తాడేపల్లిగూడెంలలో కొనసాగుతున్నాయి. ఇక్కడ హోల్‌సేల్ వ్యాపారులు గతంలో పట్టుపడినప్పటికి తూతూ మంత్రం కేసులతోనే చేతులు దులిపేశారు. సాధారణంగా రెండు కేసులు కలిగి ఉంటే వారిపై సస్పెక్ట్ షీట్‌లను ఓపెన్ చేయాల్సి ఉంది. పదేపదే అదే నేరానికి పాల్పడితే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. జిల్లాలో ఇలాంటి హోల్‌సేల్‌వ్యాపారులు పట్టుబడ్డా ఒక్కరిపైనా సస్పెక్ట్ షీట్‌లు పోలీసులు ఓపెన్ చేసిన దాఖలాలు లేవు.. బహిష్కరణ చేసిన జాడలు కూడా లేవు. ఎప్పుడైనా ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చినప్పుడు హడావుడిగా ఒకటి, రెండు కేసులు కట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. మళ్ళీ యధావిధిగానే విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రత్యేకించి చర్యలు తీసుకోవడానికి అనేక విభాగాలు ఉన్నప్పటికి సిబ్బంది కొరత పేరుతో కాలయాపన చేస్తున్నారని చెప్పవచ్చు. కొన్ని శాఖలైతే ఇది తమపని కాదంటూ చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయి. ఏలూరుకు చెందిన ఇద్దరు హోల్‌సేల్ వ్యాపార సోదరులను కృష్ణా జిల్లా అధికారులు తీసుకువెళ్ళి గత రెండు రోజుల నుంచి విచారించారు. ఏకంగా వీరే ఆ జిల్లాకు కూడా సరఫరా చేస్తున్నారంటే ఏలూరు నగరంలో ఏ విధంగా డంపింగ్ చేశారో అర్థం చేసుకోవచ్చు. గతంలో కూడా అనేక ఖైనీ, గుట్కాలు పట్టుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో యధేచ్ఛగానే ఇవి అన్ని చోట్ల లభిస్తూనే ఉన్నాయి.

కళాశాల విద్యార్థులే టార్గెట్

గంజాయి వ్యాపారులు జిల్లాలో పాగా వేశారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కొంతమంది ఈ జిల్లాకువచ్చి వ్యాపారాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఏలూరు సమీపంలో సత్రంపాడులో ఒక వ్యాపారిని త్రీటౌన్‌పోలీసులు గతంలోపట్టుకోగా ఆ వ్యాపారి సోదరుడు మెడికల్ స్టూడెంట్ కావడంతో అతని ద్వారానే మెడికల్ విద్యార్థులకు గంజాయి సరఫరా జరిగిందని అధికారులు గుర్తించారు. ఈ కేసులో మరికొంతమందిని అరెస్టు చేయాల్సి ఉండగా ఈ కేసు దర్యాప్తు తూతూ మంత్రంగా సాగుతుందనే చెప్పవచ్చు. పెదవేగి మండలం అమ్మపాలెంలోని ఒక వ్యక్తి కేవలం విద్యార్థులకు గంజాయి విక్రయాలు చేస్తూ రెండు పర్యాయాలు పట్టుపడ్డాడు. ఇతను ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులనే టార్గెట్ చేసుకుని విక్రయాలు చేస్తున్నాడు. ఇతని వద్దకు హైదాబాదులోని ఇంజనీరింగ్ విద్యార్థులు మోటరు సైకిళ్ళపై వచ్చి గంజాయి కొనుగోలు చేస్తారంటే ఏవిధంగా బానిసలయ్యారో అర్థం చేసుకోవచ్చు. పదేపదే ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నా చర్యలు మాత్రం తూతూ మంత్రంగా ఉంటున్నాయి. నల్లజర్ల, తాడేపల్లిగూడెం, భీమవరం, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, ఏలూరు ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు కొనసాగుతూనే ఉన్నట్టు పలువురు చెబుతున్నారు.

చర్యలు విస్తృతం కావాలి

నగరంలో ఆదివారం జరిగిన తనిఖీలు గంజాయి విక్రయాల జోరును బయటపెట్టాయి. యువతను మత్తు ఊబిలోకి దించుతున్న వ్యాపారులపై అధికారులు మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రేపటి దేశ భవిష్యత్తు కోసం సిద్ధమవుతున్న యువత నేడు మద్యం మత్తులో కొట్టుమిట్టాడితే భవిష్యత్తులో ఆ వ్యక్తితో పాటు దేశ భవిష్యత్తు కూడా పెను ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయి. జిల్లాలోని ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వం నిషేధించిన గుట్కా, ఖైనీల తోపాటు మాదక ద్రవ్యమైన గంజాయిని రూపులు లేకుండా చేయాల్సి ఉంది.

సమస్యల వాణి



ఫిర్యాదు పత్రాల రిజిస్ట్రేషన్ వద్ద రద్దీ



క్యూలైన్‌లో వేచివున్న అర్జీదారులు



కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారులతో కిక్కిరిసిపోయింది. కలెక్టర్‌కు సమస్యలు విన్నవించుకోడానికి జిల్లా నలుమూలల భారీ క్యూలైన్‌లో వేచిఉన్నారు. ఫిర్యాదు పత్రాల రిజిస్ట్రేషన్ వద్ద రద్దీ నెలకొంది.

గంజాయి కేసులో నిందితుడి అరెస్ట్

ఏలూరు క్రైం: పోలీసులు దాడి చేసిన సమయంలో పరారైన నిందితుడిని ఎక్సైజ్‌శాఖ అధికారులు సోమవారం అరెస్టు చేశారు. పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన వీరంకి సత్యనారాయణ కొన్నేళ్ల నుంచి గంజాయి తీసుకువచ్చి కాలేజీ విద్యార్థులకు విక్రయిస్తున్నాడు. ఈనెల 19న ఎక్సైజ్ శాఖ అధికారులు అతడి ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో సత్యనారాయణ పరారయ్యాడు. ఇంట్లో ఐదు కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడైన సత్యనారాయణను సోమవారం అరెస్టు చేశారు.

ఏకపాత్రాభినయ పోటీల విజేతలు

తాడేపల్లిగూడెం టౌన్ : తాడేపల్లిగూడెం కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీల్లో మొదటి బహుమతి 'విజయుని ప్రతిజ్ఞ' పాత్రధారి జి.అంజిరెడ్డి (బలిజేపల్లి)కి దక్కింది. గుంటూరు జిల్లా గుంటుపల్లి ఆంజనేయులు ద్వితీయ, జి.సుధాకర్‌బాబు (హైదరాబాద్)కు మూడో బహుమతి గెలుపొందారు. గుండా మురళీకృష్ణ (వీరవాసరం), లలితకుమారి (ఏలూరు), లంకేశ్వర దంపూరి దుర్గాప్రసాద్ (తణుకు) కన్సొలేషన్ బహుమతులు సాధించినట్టు కోపల్లె శ్రీనివాస్ తెలిపారు. మేకపమెన్ ధవళేశ్వరపు పరమేశ్వరరావుకు సన్మానం చేశారు.

తీరంలో డాల్ఫిన్‌లు

మొదటి పేజీ తరువాయి

అప్పట్లోనే అంచనాకు వచ్చారు. ఇది సాకారం కాబోతుంది. డాల్ఫిన్లతోపాటు మత్స్య సంపద పెరిగింది. రానురాను ఈ సంఖ్య మరింత పెరగబోతుంది. అందులోనూ గోదావరి వరద నీరు సముద్రంలో కలుస్తున్నప్పుడు వీటి రాక, పోక తీవ్రంగానే ఉంటుందని చెబుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే డాల్ఫిన్లు మన జిల్లా పర్యాటకానికి ఊతమివ్వబోతున్నాయి. ఈ మధ్యనే మోళ్ళపర్రు తీరానికి తీవ్ర గాయాలతో డాల్ఫిన్ కొట్టుకొచ్చింది. బహుశా అలల తాకిడికి గురై ఇది మృత్యువాత పడి ఉంటుందని భావిస్తున్నారు. ఇది కూడా స్థానికుల్లో ఉత్కంఠ రేపుతుంది. ఇంతకు ముందెన్నడూ తీరానికి డాల్ఫిన్లు కొట్టుకొచ్చిన దాఖలాలు లేనేలేవు. అందుకనే ఇప్పుడు అందరి దృష్టి వీటిపైనే. సముద్రంలో వీటి కదలిక ఏ స్థాయిలో ఉంది, ఏ తీరాన ఎక్కువగా ఉంది, సంఖ్య ఎంత అనేదానిపై ఇప్పుడు లెక్కలు కట్టే పనిలో పడ్డారు. ఇంతకు ముందు కోస్తా ఆంధ్రా తీరంలో డాల్ఫిన్ల సంఖ్య తక్కువగా ఉన్నట్టు తేల్చారు. కాని ఈ మధ్యనే సంఖ్య పెరిగిందా అనే సందేహాలు ఉన్నాయి. కాని డాల్ఫిన్లలో ఒక ప్రధాన లక్షణం ఉంది. మనుషులతో ఇవి స్నేహం కోరుకుంటాయి. అందుకనే పర్యాటక కేంద్రాల్లో వీటికి పెద్ద పీట వేస్తారు. మన తీరంలోనూ ఇప్పుడు అదే జరగబోతుంది. తగ్గట్టుగానే వీటి కదలికలు ఉన్నట్టు చెబుతున్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం తీరం నుంచి ఐదు కిలోమీటర్లు దాటిన తరువాత మాత్రమే వీటి కదలిక కనిపిస్తుందనేది మాత్రం నిర్ధారిస్తున్నారు. ఇదే గనుక ఆచరణలోకి వస్తే డాల్ఫిన్లను వీక్షించేందుకు పర్యాటకులందరూ సముద్రయానం చేసేందుకు సిద్ధమవుతున్నారు.


హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

చినవెంకన్న హుండీ ఆదాయం రూ.1.55 కోట్లు

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో గడిచిన 21 రోజులకు వివిధ హుండీల ద్వారా వచ్చిన ఆదాయం సోమవారం లెక్కించారు. ఒక కోటీ 55 లక్షల 50వేల 578 రూపాయల నగదు, 301 గ్రాముల బంగారం,ఐదు కేజీల 204 గ్రాముల వెండి వచ్చినట్లు ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. రద్దయిన 500, 1000 నోట్లు ఒక లక్షా 9వేల 500 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.


ప్రత్యేక అలంకరణలో గునుపూడి సోమేశ్వరస్వామి

పరమేశ్వరా..సోమేశ్వరా..

భీమవరం టౌన్ : అమావాస్య పురస్కరించుకుని సోమవారం సాయంత్రం పంచారామక్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి గునుపూడికి చెందిన భార్గవ రామ యువసేన ఆధ్వర్యంలో లక్ష జాజులతో పూజ నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి సహస్రనామాలతో జాజిపువ్వులతో పూజలు చేసి ప్రత్యేకంగా అలంకారం చేశారు.

మద్యం పేరు చెబితే వడ్డిగూడెం మహిళలు అంతెత్తున లేస్తారు.. సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామం అది.. 20 ఏళ్లుగా ఆ గ్రామంలో మద్యం సీసా కనిపిస్తే ఒట్టు.. మద్యం బాటిళ్లతో ఆ ఊరిలో ఎవరూ అడుగుపెట్టరు..తాగాలను కుంటే బయట ఎక్కడికైనా వెళ్లి తాగుతారు.. మరి ఇప్పుడు ఆ ఊళ్లో ఏకంగా మద్యం షాపు వెలిసింది.. అక్కడ మద్యం షాపు తొలగించాలని గ్రామస్థులు చాలాసార్లు ఆందోళన చేశారు..ఒక ప్రజాప్రతినిధి వారించడంతో వెనక్కి తగ్గారు.. కానీ మద్యం షాపు వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తట్టుకోలేక సోమవారం ఊరంతా ఒక్కటైంది.. మద్యం షాపు వద్దంటూ ఉద్యమించారు..


మద్యం దుకాణం ముట్టడించిన మహిళలు

మా ఊర్లో వద్దంటే..వద్దు..

మద్యం షాపు తొలగించాలంటూ వడ్డిగూడెం మహిళల ఆందోళన

ఊరంతా ఒక్కటై ఉద్యమం

మద్యం దుకాణం ముట్టడి

20 రోజులు వ్యవధి కోరిన నిర్వాహకులు

వడ్డిగూడెం (వీరవాసరం) :
రెండు దశాబ్దాలుగా వడ్డిగూడెం గ్రామంలో మద్యం అమ్మకాలు గానీ కొనుగోళ్ళు లేకుండా ఆదర్శంగా ఉంది. ఇప్పుడు వడ్డిగూడెం సరిహద్దులో వీరవాసరం గ్రామం పంచాయతీ పరిధిలో మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. ఇక్కడ మద్యం షాపు వద్దంటూ ముందు నుంచీ కూడా గ్రామస్థులు వ్యతిరేకిస్తూనే ఉన్నారు.అయినప్పటికీ మద్యం దుకాణం ఏర్పాటు అయ్యింది. మద్యం దుకాణం వద్ద జరుగుతున్న వివా దాలు...ఆ మార్గంలో వెళ్ళే గ్రామ మహిళలు, విద్యార్థులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామస్థులు గమనిస్తూ వస్తున్నారు. ఇక ఎలాగైనా ఆ దుకాణాన్ని ఆ ప్రదేశం నుంచి తొలగించాలని ఉద్యమించారు. సోమవారం ఊరు ఊరంతా ఏకమై వచ్చి మద్యం దుకాణం చుట్టు ముట్టారు. సుమారు 700 మందికి పైగా మహిళలు, గ్రామస్థులు ఆందోళనకు దిగారు. పోలీస్‌లకు సమాచారం తెలియడంతో సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. అప్పటికే వడ్డిగూడెం గ్రామస్థులు మద్యం దుకాణం చుట్టుముట్టి ఎవరు ఎటూ వెళ్ళకుండా కట్టడి చేశారు. దుకాణం సిబ్బ ంది షాపు తెరిచేందుకు రావడంతో గ్రామస్థులు అడ్డుకున్నారు.ఆ సమయంలో దుకాణం సిబ్బందికి మహిళలకు మధ్య వాగ్వాదం ఉద్రిక్తతకు దారితీసింది. పోలీస్‌లను సైతం లెక్కచేయలేదు. దీంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. ఆ సమయంలో ఎస్ఐ గ్రామసర్పంచ్ గురదాసు లక్ష్మణరావు, గ్రామ పెద్దలతో మద్యం దుకాణం యజమానులతో చర్చించారు. దుకాణం తొలగిస్తేనే ఆందోళన విరమిస్తామని ఖారఖండీగా తేల్చిచెప్పారు. వేరే ప్రాంతానికి దుకాణాన్ని మార్చాలని పట్టుపట్టారు. చివరకు 20 రోజల వ్యవధి కావాలని యజమానులు కోరడంతో ఆందోళన తీవ్రత తగ్గింది. 20 రోజుల్లో అక్కడ నుంచి తొలగించి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించారు. అలా చేయని పక్షంలో తామే తొలగిస్తామని తెలిపారు.


పోలీసులు, దుకాణం సిబ్బందితో మహిళల వాగ్వాదం


మద్యం దుకాణం ముందు పోలీస్ బందోబస్తు

దుకాణ నిర్మాణమే నిబంధనలకు విరుద్ధం

వీరవాసరం- వడ్డిగూడెం రహదారిలో ఉన్న అనధికార లేఅవుట్‌లో మద్యం దుకాణానికి సంబంధించి షెడ్డు నిర్మించారు. ఈ లేఅవుట్‌లో ఇళ్ళ నిర్మాణానికి అనుమతులు కోరితే అది అనధికార లేఅవుట్‌గా పరిగణిస్తూ గ్రామ పంచాయతీ అనుమతులు ఇవ్వలేదు. కానీ మద్యం దుకాణం ఏర్పాటుకు, షెడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. అలాగే ఏదైనా విద్యుత్ సర్వీస్ కోసం దరఖాస్తు చేస్తే పలు ప్రశ్నలతో వేధించే విద్యుత్‌శాఖ అధికారులు అనధికార లేఅవుట్‌లో నిర్మించిన షెడ్డునకు మాత్రం నిబంధనలు విస్మరించి విద్యుత్ సదుపాయం కల్పించడం పై స్థానికులు మండిపడుతున్నారు.

అయితే ఏంటి..?


బైపాస్ రోడ్డును ముంచెత్తిన రసాయన వ్యర్థాలు

జంగారెడ్డిగూడెం బైపాస్ పక్కనే రసాయన వ్యర్థపు నీరు

నెల రోజులుగా ఇదే పరిస్థితి

చలనం లేని అధికారులు

నెలరోజులుగా జంగారెడ్డిగూడెం పట్టణ బైపాస్‌లో ఒక సమస్య పట్టి పీడిస్తున్నది. బడుగు, బలహీనవర్గాల కోసం పాటుపడే రాజకీయ నాయకులు, ప్రజాసమస్యలపై పోటెత్తే ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, వామపక్షాలు, ప్రతిపక్షాలు ఎవరైనా ఉన్నారా..? ఉంటే ఈ సమస్యపై ఎవరూ నోరు మెదపరేంటి..? ఇది డ్రైనేజీ సమస్యో.. రహదారి సమస్యో కాదు.. ప్రాణాలమీదకు తెచ్చే రసాయన వ్యర్థాల ప్రవాహం.. నెలరోజులుగా జనావాసాలకు సమీపంలో వ్యర్థాల నీటితో చెరువులా మారినా కన్నెత్తి చూసిన అధికారులు లేరు...ప్రశ్నించే ప్రజాప్రతినిధులూ లేరు.

- జంగారెడ్డిగూడెం టౌన్


తెట్టులా పేరుకున్న వ్యర్థపు నీరు

జంగారెడ్డిగూడెం పట్టణానికి ఆనుకొని ఉన్న బైపాస్‌రోడ్డులో చెరువులా మారిన రసాయన వ్యర్థాల నీరు దుర్గంధం వెదజల్లుతోంది. నిత్యం భారీ వాహనాల రాకపోకలు సాగే ఈరోడ్డుపై వ్యర్థపునీరు చేరి నెల రోజులైంది. ఇది ఓ ప్యాక్టరీ నుంచి వెలువడే రసాయన వ్యర్థాలు అని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. వ్యర్థపు నీరు ఆర్‌అండ్‌బీ రోడ్డును సైతం ముంచెత్తినా సంబంధిత అధికారులకు పట్టనే లేదు..ఈ రసాయన వ్యర్థాలు ఆ దారిలో వెళ్ళేవారి ఒంటి మీదో కంట్లోనో పడితే ఏంటి పరిస్థితి.. అంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● ఈ గోతిలో పడితే అంతే..!

భారీ వర్షాలకు ఈ రసాయన చెరువు నుంచి ప్రవాహం మొదలైంది. ఈ నీరు పక్క స్థలాలతో పాటు ఎదురుగా ఉన్న నిమ్మ చేలోకి కూడా చేరింది. చేను యజమాని అధికారులకు సమాచారం అందించడంతో ప్రవాహాన్ని ఆపారు..అయితే అధికారులు ఆ ప్రవాహాన్ని మళ్లించేందుకు బైపాస్ రోడ్డుకు ఆనుకొని మూడు అడుగులపైనే గొయ్యి తీసి వదిలేశారు. రాత్రిపూట ఇటుగా ప్రయాణించే వాహన దారులు ఈ గోతిలో పడితే అంతే సంగతులు. ఇది రసాయనాలతో నిండిన నీరు కావడంతో బతికే అవకాశం ఏమాత్రం ఉండదని బెంబేలెత్తుతున్నారు.



ఇదిలా ఉంటే ఈ వ్యర్థపునీరు కర్మాగారానికి సంబంధిచి నది కాదని శ్రీనివాసపురం తదితర ప్రాంతాల నుంచి వస్తున్న వర్షపునీరని యాజమాన్యాలు అంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

నేడు గోవిందస్వామి కల్యాణోత్సవం

దేవరపల్లి : దేవరపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద మంగళవారం దళిత గోవిందం పేరిట పద్మావతి, వేంకటేశ్వరస్వామి వార్లకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం ఏర్పాటు చేసినట్టు మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు కర్రి భీమేశ్వరరావు తెలిపారు. దంపతులు ఎవరైనా ఈ కల్యాణంలో పాల్గొనవచ్చని, ఎటువంటి రుసుం లేదని పూజా ద్రవ్యాలు కూడా తిరుమల తిరుపతి దేవస్థానం వారే సమకూరుస్తున్నారని తెలిపారు.


ప్రత్యేక అలంకరణలో దేవేరులు

పబ్లిక్ సర్వెంట్



మండలంలో 3 వేల హెక్టార్లలో వరి సాగు

కె.కమల్‌రాజ్, వ్యవసాయాధికారి

"మండలంలో 3 వేల హెక్టార్లలో రైతులు వరిపంటను వేశారు. ప్రస్తుత వాతావరణాన్ని అనుసరించి వరి పంటలో అగ్గితెగులు కనపడుతోంది. అగ్గితెగులు నివారణకు ఎకరాకు 120 గ్రాముల ట్రైసైక్లోజోన్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. రైతు రథం పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, వ్యవసాయ పరికాలను అందజేస్తున్నారు. అవసరమైన రైతులు పట్టాదారు,ఆధార్, బ్యాంకు, రెండు ఫొటోలతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలి."

● ద్వారకా తిరుమల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	20.00	35.00
50 కేజీల బస్తా..		
	1000	1750

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకి నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై

పోలవరం కుడి కాల్వ గట్టుకు కోత..

కాల్వ ఉధృతికి జారిపోయిన గట్టు - ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు


కోతకు గురైన గట్టు

నల్లజర్ల : పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కుడికాల్వ నుంచి నీరు ఉద్రిక్తంగా ప్రవహించడంతో నల్లజర్ల మండలంలోని ఆవపాడు, సింగరాజుపాలెం గ్రామాల మధ్య పోలవరం కుడికాల్వ గట్టు కోతకు గురైంది. ఆదివారం సాయంత్రం ఎగువ ప్రాంతంలో కురిసిన భారీవర్షానికి కాల్వ గట్టు జారినట్టు రైతులు పేర్కొంటున్నారు. నల్లజర్ల నుంచి ఆవపాడు, సింగరాజుపాలెం గ్రామాలకు వెళ్లే ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. పటిష్టంగా ఉండాల్సినగట్టు ఒక్కసారిగా కాల్వలోకి జారిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

శిక్షణ పూర్తిచేసుకున్న భజన పరులు

ద్వారకాతిరుమల : శిక్షణకాలం పూర్తయిన తర్వాత భజనపరులు ఆయా గ్రామాల్లో హిందూ ధర్మాన్ని భజనపరంగా ప్రజలను చైతన్యపర్చాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు అన్నారు. ద్వారకా తిరుమల ఆలయ సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భజనపరులకు స్థానిక అతిథిగృహంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటివరకు మూడు బ్యాచ్‌లుగా శిక్షణ నిర్వహించడం జరిగింది. మూడవ బృందంలో 35 మంది భజనపరులు, భజన గురువులు ఉప్పలపాటి మాధవరావు, తోట రాజుల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తయిన భజన పరులకు ప్రశంసాపత్రాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సమరసతా సేవా ప్రచారకర్త దామోధరరావు, దేవస్థానం ఏఈవో ఎం.దుర్గారావు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఏకేఆర్‌జీలో సీనియర్ సిటిజన్ వేడుకలు

నల్లజర్ల : ఏకేఆర్‌జీ ఉన్నత పాఠశాలలో సోమవారం సీనియర్ సిటిజన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సీనియర్ సిటిజన్ వల్ల జరిగే ప్రయోజనాలను ప్రిన్సిపల్ పద్మజ తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మాజీ ఎంఎల్‌ఏ చేవా రామకృష్ణను సత్కరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదు రోజుల జైలు

దేవరపల్లి : డ్రంకెన్ డ్రైవ్ కేసులో 12 మందికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. ఆదివారం దేవరపల్లి పోలీసులు డ్రంకెన్ డ్రైవ్‌లో 12 మందిని అరెస్టు చేసి సోమవారం కొవ్వూరు కోర్టుకు తరలించారు. వీరికి ఐదు రోజుల జైలు,రూ.500 జరిమానా విధించారు.

నిత్యావసరాలు సక్రమంగా అందజేయాలి

ద్వారకా తిరుమల : మండలంలో ఉన్న 34 రేషన్‌షాపుల ద్వారా నిత్యావసర సరుకులను సక్రమంగా అందజేయాలని జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి అన్నారు. మండల కార్యాలయంలో మండల విజిలెన్స్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మీరమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రేషన్‌షాపుల ద్వారా సరుకులను సక్రమంగా తీసుకోవాలని తెలిపారు. వేలిముద్రలు పడకపోయినా, ఆధార్ కార్డులు సక్రమంగా లేకపోయినా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో కె.వాణి, విజిలెన్స్ సభ్యులు కట్టా భాస్కరరావు, తూంపాటి పద్మవరప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీ రమణి

కాపులను బీసీల్లో చేరిస్తే సహించం

బీసీ సంఘం జాతీయ నాయకుడు గూడూరి

గోపాలపురం : కాపులను బీసీల్లో చేరిస్తే ఉద్యమిస్తామని బీసీ సంఘం జాతీయ నాయకుడు గూడూరి వెంకటేశ్వరరావు తెలిపారు.సోమవారం బీసీ కమ్యూనిటీ హాల్ వద్ద ఆ సంఘం అధ్యక్షుడు అనుపోజు రాంబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. సీఎం చంద్రబాబు బీసీలకు ఎన్నికలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా హక్కులను కాలరాస్తున్నాని ఆరోపించారు. బీసీ జాతీయ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ హక్కులపై పోరాడేందుకు ఈ నెలాఖరున విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. బీసీలకు నష్టం కలిగించేలా సీఎం చంద్రబాబు మాట్లాడుతున్నారని అన్నారు. కాపులను బీసీల్లో చేరిస్తే తామంతా రానున్న ఎన్నికల్లో టీడీపీకి మద్దతును ఉపసంహరించుకుంటామన్నారు. 54 శాతం ఉన్న బీసీలు ఓట్లు వేస్తే గెలిచిన టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటికే బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకపడ్డారని అన్నారు. జాతీయ స్థాయిలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు చేయక తప్పదన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో న్యాయం చేయాలన్నారు. బీసీల


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

కోసం కేంద్ర మంత్రిత్వ శాఖను కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు ఇళ్ల భాస్కరరావు, దోసాని సోమరాజు, మైనం గవర్రాజు, గంగరాజు, సత్య నారాయణ, బెజవాడ మోహన్, ఆర్.శ్రీను, చింతపల్లి వెంకటేశ్వరరావు, తేలె వెంకటేశ్వరరావు, ఏసు, మైనం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతులకు ఒక్కరోజు శిక్షణ

గోపాలపురం : మండలంలోని సంజీవపురంలో మంగళవారం జరగనున్న చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వ్యవసాయాధికారి సి.పవన్‌కుమార్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా అపరాలైన మినుము, కంది సాపై రైతులకు శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమానికి రైతులు, సంజీవపురం పంచాయతీ పరిధిలోని ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్

దేవరపల్లి : దేవరపల్లి మండల పరిషత్ హాల్ వద్ద మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని వివిధ సమస్యలపై పరిష్కారాలు కోరే వారు ప్రజాదర్భార్‌లో తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

ద్వారకా తిరుమల : వేంకటేశ్వరస్వామి ఉపాలయం క్షేత్రపాలకుడు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సోమవారం అమావాస్య, ఇటువంటిరోజు ఎప్పుడోగాని రాదని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే భ్రమరాంబకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తరించారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ పద్మావతి

ఆహార కల్తీలపై ఫిర్యాదులివ్వండి

ఆహార సలహా మండలి సమావేశంలో అధికారులు

నల్లజర్ల : కల్తీ ఆహార పదార్థాలను గుర్తించి తమ దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లజర్ల తహసీల్దార్ పద్మావతి అన్నారు. విజిలెన్స్ కమిటీ, ఆహార సలహా మండలి సమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జమ్ముల సతీష్ అధ్యక్షతన జరిగింది. బెల్లంబట్టీలలో జరుగుతున్న కల్తీలపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్డీవోకు తహసీల్దార్ నివేదిక పంపించారు. హోటళ్లు, రోడ్లపై ఉన్న తినుబండారాలు, పళ్లు, పాలు కల్తీ జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఆహార సలహా మండలి సభ్యులు సోమశేఖర్, లక్‌పతి, రేషన్ డీలర్ల సంఘ అధ్యక్షుడు నర్సింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ, రేషన్ దుకాణాల్లో సౌకర్యాలు పెంచాలి..

దేవరపల్లి :మండలంలోని అంగన్‌వాడీలు, రేషన్ దుకాణాల్లో ప్రజలకు సరైన సౌకర్యాలు లేవని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై జేసీ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ శ్రీకాకుళపు వెంకట నర్సింహారావు కోరారు. సోమవారం మండలాభివృద్ధి కార్యాలయంలో జరిగిన ఆహార భద్రతా సలహా సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో డ్రెయినేజీలు సరిగాలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్వే చేసి తమకు వివరాలిస్తే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని, చిన్నారులకు, బాలింతలకు పోషకాహారం అందించడం లేదన్నారు. ఇదేవిదంగా కాంగ్రెస్ నాయకుడు కూచిపూడి సతీష్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో కోటేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట నర్సింహారావు

ఆక్రమించిన భూములు ఇప్పించాలని ధర్నా

జంగారెడ్డిగూడెం: నిరుపేదల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు జంగారెడ్డిగూడెం తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణను కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసీపీఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తాడువాయి గ్రామ నిరుపేద దళితులకు ప్రభుత్వం గతంలో సుమారు 100 మందికి 100 ఎకరాలను పంపిణీ చేసిం దన్నారు. పేదలకు ఇచ్చిన ఈ భూమిని రాజకీయ పలుకుబడి, ఆర్థిక బలంతో కొందరు భయభ్రాంతులకు గురిచేసి భూములను ఆక్రమించుకున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ జీవీవీ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు.

పబ్లిక్ సర్వెంట్



అర్హులకు సోపానం రుణాలు ఇస్తున్నాం

దుర్గాప్రసాద్, ఎంపీడీవో

"సోపానం పథకం కింద అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తున్నాం. ఈ రుణాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్, కాపులకు అందజేస్తున్నాం. ఈరుణాలు పొందిన వారు స్వశక్తితో నిలబడి ఆర్థికంగా ప్రయోజనం పొందే అవకాశం ఉంది. గత రెండు ఏళ్ల కాలంలో 120 మందిని ఎంపిక చేసి రూ.1.06 కోట్ల రుణాలు అందజేశాం.ఈఏడాది రుణాలు పొందే వారు ఈనెల 22,30 వతేదీల్లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరవ్వాలి."

● కుక్కునూరు

పోగొండ నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రదర్శన



ఐక్యతను ప్రదర్శిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

జంగారెడ్డిగూడెం: పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత గిరిజన రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించాలనే ప్రధాన డిమాండ్‌తో సోమవారం ఆదివాసి సేవ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పోలవరం మార్కెట్ యార్డు నుంచి గిరిజనులు, ప్రజా సంఘాల నాయకులు ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు. అక్కడ ధరా నిర్వహించి ఆర్డీవో లన్నవకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆదివాసీ నాయకులు, పోగొండ నిర్వాసిత గిరిజన రైతు సంఘం అధ్యక్షుడు బన్నే బుచ్చిరాజు అధ్యక్షతన దండమూడి కళ్యాణ మండపంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోగొండ నిర్వాసిత గిరిజనులకు ఎకరానికి రూ.1.60లక్షలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం పోలవరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాల నిర్వాసిత రైతుల మాదిరిగా నష్టపరిహారం చెల్లించే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిహారం వలన 7 గ్రామాల గిరిజనులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి న్యాయమైన పోరాటానికి వివిధ సంఘాలు అండగా నిలవడం అభినందనీయమన్నారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీలోనే గిరిజనులకు సరైన న్యాయం జరగటం లేదని ఇక నిర్వాసిత గిరిజనులు మైదాన ప్రాంతాలోకి వెళితే నీటిలోని చేప ఒడ్డున పడినట్టవుతుదన్నారు. ప్రజా చైతన్య వేదిక నాయకులు అమర్ మాట్లాడుతూ పోగొండ రిజర్వాయర్ నిర్వాసిత గిరిజన రైతులకు అండగా అన్ని ప్రజా సంఘాలు నిలబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన రైతు కూలీ సంఘం నాయకులు జొన్నకూలి వెంకటేశ్వరరావు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లిసిద్దు, శుభాకర్, అంబేద్కర్ బావజాల పోరాట సమితి నాయకులు తొర్లపాటి శ్రీను, బిఎస్‌పి నాయకులు బర్రే వెంకటేశ్వరరావు, సముద్రాల సుందరం పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే సుజాత పర్యటన

జంగారెడ్డిగూడెం:పట్టణంలో మంగళవారం చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే పీతల సుజాత పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేయనున్నారు. తరువాత 14, 15వ వార్డుల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించనున్నారు.

గాయత్రీ బ్రాహ్మణ సంఘంలో చోటు

జంగారెడ్డిగూడెం: జిల్లా గాయత్రీ బ్రాహ్మణ సేవా సమితి కమిటీలో జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పలువురికి స్థానం లభించినట్టు చింతలపూడి నియోజకవర్గ బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ కొప్పాక శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాగేపల్లిగూడెంలో జరిగిన బ్రాహ్మణ సంఘ సమావేశంలో ఈకమిటీలను జిల్లా సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకుందన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కెఎల్ఎన్ ధనకుమార్‌ను జిల్లా గాయత్రీ బ్రాహ్మణ సేవా సమితి గౌరవ అధ్యక్షుడిగా, బ్రాహ్మణ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లాది శ్రీనివాసు, ఈసీ మెంబర్‌గా చాత్రాతి యుగంధర్, కుందా కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారన్నారు. సంఘం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన వారు కృషి చేయాలని ఆయన కోరారు.

కుక్కునూరు / వేలేరుపాడు



సీపీఎంలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

సీపీఎంలో చేరిక

కుక్కునూరు: ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీపీఎం డివిజన్ నాయకులు తెల్లం రామకృష్ణ తెలిపారు. సోమవారం కుక్కునూరు గ్రామం నుంచి 15 కుటుంబాలు సీపీఎంలో చేరాయి. ఈసందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల సమస్యలతో పాటు పరిహారం పెంపు కోసం సీపీఎం పాదయాత్రలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి నిరంతరం వారికి అండగా నిలిచినట్లు తెలిపారు. దీంతో ప్రజలు సిపిఎం వైపు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగేందర్‌రావు, మహబూబ్‌పాషా, వలీ, రమేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపునీరు

నీట మునిగిన పాఠశాల

కుక్కునూరు: కుక్కునూరులోని పిఎస్ రామసింగారం పాఠశాలలో వర్షపునీరు ఆవరణలో నిలిచిపోయింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు చేరింది. విద్యార్థులు ఆ నీటిలోనే నడుచుకుంటూ పాఠశాలలోకి వెళుతున్నారు. అలాగే ఆవరణ బురదగా కూడా మారింది. దీంతో చిన్నారులు ఆ నీటిలోనే తిరుగుతుండడంతో అనారోగ్యం బారిన పడే అవకాశాలు లేకపోలేదు. బురదలో వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో నీరు నిలిచిపోతున్నది. బయటకు నీరు వేళ్లేలా చర్యలు చేపట్టాలని, పల్లపు ప్రాంతాన్ని కనీసం గ్రావెల్‌తోనైనా నింపాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



పీసీసీ అధ్యక్షుడు రఘువీరాతో కలిసి ప్రచారం చేస్తున్న జెట్టి గురునాథరావు

నంద్యాలలో కాంగ్రెస్, వైసీపీ నాయకుల ప్రచారం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణ, మండలానికి చెందిన కాంగ్రెసు, వైసీపీ నాయకులు నంద్యాల ఉప ఎన్నికల ప్రచారాల్లో హుషారుగా పాల్గొన్నారు. కాంగ్రెసు పార్టీ తరపున రాష్ట్ర కిసాన్ సెల్ ప్రెసిడెంట్ జెట్టి గురునాథరావు ఆధ్వర్యంలో పీసీసీ కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు, మద్దాల ప్రసాద్, జంగారెడ్డిగూడెం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మల్లిపూడి రవికుమార్‌య యూత్ కాంగ్రెస్ నాయకులు గగ్గల కిరణ్‌కుమార్ తదితరులు నంద్యాలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. అలాగే వైసీపీ తరుపున మండవల్లి విజయసారథి, బీవీఆర్ చౌదరి, అమీర్, సర్వేశ్వరరావు, ఆదివిష్ణు ప్రచారం చేశారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	అనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	:9603519823
,, టౌన్	:9866666757
కుక్కునూరు	:9440255016
వేలేరుపాడు	:9440242054

రోడ్లను మూసేస్తున్న ముళ్ల చెట్లు



రోడ్డు పైకి వస్తున్న చెట్ల కొమ్మలు

వేలేరుపాడు : వేలేరుపాడు మండలంలోని రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. రోడ్ల పై గుంతలు ఏర్పడి శిథిలావస్థకు చేరుకుంటుండగా మరమ్మతులు చేయకపోవడంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా మారాయి. ఇదిలా ఉంటే మండలంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ముళ్ళ చెట్లు పెరిగిపోయి రోడ్లను పూర్తిగా కమ్మేస్తున్నాయి. దీంతో వాహనదారులు ఎంత జాగ్రత్తగా వాహనాలు నడుపుతున్నప్పటికీ ఎదురుగా వచ్చే వాహనాలను తప్పిచబోయే క్రమంలో ముళ్ళ చెట్లపై పడి గాయాలపాలవుతున్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా ఈ రహదారులను అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు అవస్తలు పడుతున్నారు. రుద్రమకోట, రెడ్డిగూడెం క్రాస్ రోడ్డు, వేలేరుపాడు, అశ్వారావుపేట ప్రధాన రహదారి, వేలేరుపాడు, కుక్కునూరు రహదారి అలాగే కోయిదా, వేలేరుపాడు రహదారికి ఇరువైపులా ముళ్ళ చెట్లు భారీగా పెరిగిపోయి రోడ్లను అక్రమించుకున్నాయి. ఈ మండలం పోలవరం మండలం ముంపులో ఉండడం వల్ల ఎప్పటికైనా ఖాళీ చేయించాల్సి ఉండడంతో ముందుగానే రహదారుల నిర్వహణ, మరమ్మతు పనులను నిలిపివేశారు. మండల ప్రజలు ఆర్‌అండ్‌బి అధికారుల దృష్టికి ఎన్నిసార్లు ఈ విషయాన్ని తీసుకువెళ్తున్నా రహదారుల మరమ్మతులకు నిధులు లేవన్న సమాధానమే వస్తుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తవ్వడానికి ఎలా లేదన్నా రెండు సంవత్సరాల పైనే పడుతుంది. ఇప్పటి నుంచే అభివృద్ధి పనులు నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారుల మరమ్మతు పనులు చేయించకపోయినా కనీసం రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన ముళ్ళ చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



నోవా ఫార్మసీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న దృశ్యం

నోవా విద్యార్థులకు అభినందన

జంగారెడ్డిగూడెం : నేషనల్ లెవెల్ సెమినార్‌లో వేగవరం నోవా ఫార్మసీ విద్యార్థులకు ప్రథమ ర్యాంక్‌లు వచ్చినట్టు నోవా ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్‌కుమార్ తెలిపారు. హైదరాబాద్ పుల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో జరిగిన నేషనల్ లెవెల్ సెమినార్‌లో వేగవరం నోవా ఫార్మసీ విద్యార్థులు పాల్గొని ఈ విజయం సాధించారన్నారు. ఫార్మ్-డి విద్యార్థులు ఎస్.లోకేష్, ఎం.ప్రవళికలు ప్రథమ ర్యాంక్‌లు సాధించారన్నారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను నోవా కాలేజ్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయనిర్మల, సెక్రటరీ, కరస్పాండెంట్ నోవా కృష్ణారావు అభినందనలు తెలియజేశారు.



పబ్లిక్ సర్వెంట్



కొత్తగా 2,298 గృహాలు మంజూరు

టీవీఎన్ సత్యప్రసాద్,
గృహ నిర్మాణ శాఖ డీఈ, కొవ్వూరు

ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో భాగంగా కొవ్వూరు నియోజకవర్గానికి కొత్తగా 2 వేల 298 గృహాలు మంజూరయ్యాయి. ఈ పథకంలో లబ్ధిదారులకు వంద శాతం సబ్సిడీతో ప్రభుత్వం లక్షా 50 వేలు రూపాయలు రుణం అందిస్తుంది. కొవ్వూరు మండలానికి 916, చాగల్లు మండలానికి 527, తాళ్లపూడి మండలానికి 885 గృహాలు మంజూరయ్యాయి. అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస యోజనలో నియోజకవర్గానికి 515 గృహాలు మంజూరయ్యాయి. ఈ పథకంలో లబ్ధిదారుకి 2 లక్షల రూపాయలు అందించడం జరుగుతుంది. వీటిలో లక్షా 80 వేలు సబ్సిడీ పోగా మిగిలిన రూ. 20 వేలు లబ్ధిదారులు తిరిగి చెల్లించాలి.

● కొవ్వూరు

నేడు 'సోపానం' ఇంటర్వ్యూలు

కొవ్వూరు: కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో మంగళవారం స్వయం ఉపాధి సోపాన పథకంలో భాగంగా ఎస్‌బీహెచ్‌కు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. ఉదయం 10.30 నుంచి చైర్‌పర్సన్ చాంబర్‌లో జరిగే ఇంటర్వ్యూలకు వివిధ కార్పొరేషన్‌లు ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	జయ జానకి నాయక
వెంకట్రామా	లై



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరావు



పాల్గొన్న సభ్యులు

రైతుబజార్లలో తక్కువ ధరలకు అమ్మేలా చర్యలు

- మార్కెట్ యార్డు నిర్మాణానికి చర్చిస్తాం
- ఆహార సలహా సంఘ సమావేశంలో ఆర్డీవో బీ శ్రీనివాసరావు

కొవ్వూరు: రైతు బజార్‌లలో సరసమైన ధరలకే రైతుల ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆర్‌డీవో బి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆహార సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్ మాట్లాడుతూ కొవ్వూరు రైతు బజార్‌లో రైతులున్నారా.. రైతు బజార్‌లో పూర్తి స్థాయిలో షాపులను ఏర్పాటు చేయాలని రేషన్‌డీలర్లు వినియోగదారులకు చిల్లర అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు ద్వారా సెస్ వసూలు చేస్తున్నప్పటికీ కొవ్వూరు డివిజన్ కేంద్రంలో మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టకపోవడం విచారకరమన్నారు. కొవ్వూరు నుంచి విడిపోయిన గోపాలపురం మార్కెట్ కమిటీలో యార్డు ఏర్పాటు చేశారన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎ. చక్రధరరావు మాట్లాడుతూ రైతు బజార్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నా రన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించిందన్నారు. జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం అందించాలని హెచ్‌ఐవీ, టీబీ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా పింఛన్‌లు, 35 కేజీల బియ్యం పథకాన్ని అమలుచేయాలన్నారు. వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ కూరగాయల సాగులో అత్యధికంగా రసాయన మందులు వస్తున్నట్టు గుర్తించడం జరిగిందని రైతులకు సేంద్రియ ఎరువులు వాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతు దుద్దుపూడి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న ట్రాక్టర్‌లు, వ్యవసాయ యంత్ర పరికరాల వల్ల కేవలం కొంతమంది రైతులకే లబ్ధి చేకూరుతుందని, ఆ విధంగా కాకుండా ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా పంట రుణాలు రూ. 10 వేలు నుంచి 50 వేలుకు పెంపుదల చేసి 0 శాతం వడ్డీపై అందించాలన్నారు.

ఆర్‌డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు లాభార్జనే ధ్యేయంగా వ్యాపారాలు నిర్వహించడం వల్ల వినియోగదారుల హక్కులు మరుగున పడుతున్నాయన్నారు. వాటిని కాపాడేందుకు ఆహార సలహా సంఘ కమిటీ కృషి చేస్తుందన్నారు. అధికారులు, పౌరులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి హోటల్స్, స్వీట్ షాప్‌లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లలో కిచెన్‌లు, తాగునీరు, పారిశుధ్యంపై తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. కల్తీలపై తనిఖీలు చేపట్టాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. రైతు బజార్‌ను నెల రోజుల లోపు పునర్ వ్యవస్థీకరిస్తామన్నారు. పట్టణంలో మార్కెట్ యార్డు నిర్మాణానికి మంత్రి జవహర్‌తో చర్చిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అందించే కోడిగుడ్లు నాణ్యతపై చర్యలు తీసుకుంటామన్నారు. సబ్సిడీపై ఇచ్చిన యంత్ర పరికరాలు, ట్రాక్టర్‌లను నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టరాదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.విజయకుమార్, ఎంపీడీవో కెంపురత్నం, ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి, ఉద్యాన శాఖ అధికారి ఎం. నీలిమ, ఏఎంసీ కార్యదర్శి ఏఆర్‌కె ప్రకాష్, శివరామ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి శర్మ, సివిల్ సప్లయ్స్ డీఈ ఎం. కమల్‌సుందర్, ఏఎస్‌వో జె. ఆనందబాబు, ఆహార సలహా సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విధులను బహిష్కరించిన న్యాయవాదులు

మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా... న్యాయవాదులు విధుల బహిష్కరణ

కొవ్వూరు: మంత్రి ఆదినారాయణ రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ కొవ్వూరులో న్యాయవాదులు విదులు బహిష్కరించారు. సోమవారం కొవ్వూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కలవచర్ల శేషగిరిరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషగిరిరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి భారత రాజ్యాంగం ప్రకారం అందరిని సమాన దృష్టితో చూస్తానని అభివృద్ధికి పాటుపడతానని ప్రమాణం చేసి దళితులను కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. మంత్రి చేసిన వాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వల్లభనేని వెంకట సుబ్బారావు, నంబూరి శ్రీమన్నారాయణ, దుగ్గిరాల తాతారావు, ఎంవీవీ ప్రసాద్, ఎంఎస్‌ఆర్ ప్రసాద్, రవీంద్ర, ఎన్‌వీ రమణ పాల్గొన్నారు.



కార్మికులకు మద్దతు తెలియజేస్తున్న జడ్పీటీసీ శ్రీదేవి

కార్మికుల వేతన బకాయిలు తక్షణం చెల్లించాలి : జడ్పీటీసీ

కొవ్వూరు: చాగల్లు జైపూర్ సుగర్స్ కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొవ్వూరు జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి అన్నారు. స్థానిక జైపూర్ సుగర్స్ కంపెనీ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షను సోమవారం జడ్పీటీసీ శ్రీదేవి సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు పట్ల ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఫ్యాక్టరీ చెరుకు రైతులకు బకాయిపడ్డ సొమ్మును చెల్లించడంలో జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో బి. శ్రీనివాసరావులు కమిటీ ఏర్పాటు చేసి రైతులకు సొమ్ము అందించిన విధంగానే కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలు అందించేందుకు కృషి చేయాలన్నారు. వేతనాలు రాకపోవడంతో కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు.



అదనపు జిల్లా జడ్జి పార్థసారథికి పుస్తకాన్ని అందజేస్తున్న మోటివేటర్ వేణుగోపాల్

విద్యార్థి దశ అమూల్యం

జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి పార్థసారథి

కొవ్వూరు: ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ అమూల్యమైనదని జిల్లా అదనపు, సెషన్స్ జడ్జి వైవీఎస్‌బీజీ పార్థసారథి అన్నారు. కొవ్వూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడు గ్రంధి ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక పరిమి రామానాయుడు, రత్తమ్మ కల్యాణ మండపంలో సోమవారం ఏబీఎన్ పీఆర్‌ఆర్ కళాశాల సహకారంతో వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి పార్థసారథి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె. శివ ప్రసాద్, ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తోటివారికి సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం మోటివేటర్, వ్యక్తిత్వ వికాస శిక్షకులు తిరువీధి వేణుగోపాల్ ఏబీఎన్ కళాశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాశం పై శిక్షణ ఇచ్చారు. నవజాగృతి అనే కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 200లకు పైగా ప్రదర్శనలు నిర్వహించి యువతీ యువకులను మేల్కొల్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సత్యవరపు గోపాలకృష్ణ, గ్రంధి వీరభద్రస్వామి, మట్టే నారాయణమూర్తి, మద్దుల సత్యనారాయణ, బంగారు కాశీ అన్నపూర్ణ, కొల్లేపర శ్రీనివాస్, వలివేటి ప్రసాద్, పలుకూరి రామారావు, నూలి సత్యనారాయణ, కోట్ల నానాజీ, కొల్లేపర అంజనీదేవి, కోట్ల మంజరి, కాకి అనిల్ సూర్య, సత్యవరపు రంజిత్, గౌతమ్ పాల్గొన్నారు.

నేడు ఇంటర్వ్యూలకు హాజరుకండి: ఎంపీడీవో

కొవ్వూరు: కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామానికి సంబంధించి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో 272 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి సోపాన పథకం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎ. రాము తెలిపారు. మండలంలోని ఐ. పంగిడికి గ్రామానికి చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు వివిధ కార్పొరేషన్‌లు ద్వారా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం యువజన అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యశర్మ

కొవ్వూరు: గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం యువజన అధ్యక్షుడిగా కొవ్వూరు పట్టణానికి చెందిన బి.సుబ్రహ్మణ్య శర్మ నియమితులయ్యారు. సోమవారం గోష్పాద క్షేత్రంలోని సరస్వతి జ్ఞాన మందిరంలో శ్రీ గాయత్రి లక్ష్మీగణపతి పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు వారణాశి సీతారామ హనుమంత శర్మ సుబ్రహ్మణ్యశర్మకు అభినందన సభ నిర్వహించి సత్కరించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జి. ప్రసాద్‌శర్మ, హెచ్. ప్రసాద్‌శర్మ, కె. అనిల్ కుమార్‌శర్మ, ఎస్. పణి, కిట్టప్ప, శేషు, తూములూరి ప్రసాద్ పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యశర్మను అభినందిస్తున్న సభ్యులు

గణిత బోధకులకు ఆహ్వానం

వేగేశ్వరపురం (తాళ్ళపూడి): వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితం సబ్జెక్టు బోధించడానికి దరఖాస్తులు కోరుతున్నామని ప్రిన్సిపాల్ ఏసుబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్రాంత అధ్యాపకులు, ప్రొఫెసర్లకు, స్కూల్ అసిస్టెంట్లకు ఉద్యోగం కల్పించడానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తామన్నారు. అభ్యర్థులు ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

రేపు నైపుణ్య శిక్షణ

చాగల్లు: మండలంలోని వికలాంగులకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఒక రోజు నైపుణ్య శిక్షణ కార్యక్రమం జరుగు తుందని ఎంపీడీవో కే. పురుషోత్తమరావు తెలిపారు. ఆసక్తిగల వారు నేరుగా ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి హాజరు కావాలని కోరారు. వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చునని అన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

చాగల్లు: స్థానిక జైపూర్ సుగర్స్ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం ఆరోరోజుకు చేరాయి. తొమ్మిది మంది కార్మికులు దీక్షలో పాల్గొనగా మిగిలిన కార్మికులు వారికి మద్దతుగా దీక్ష శిబిరంలో కూర్చున్నారు. తహసీల్దార్ మెరికమ్మ దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకు వెళ్లి వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఏలూరు ఐఎఫ్‌టీయు నాయకులు దీక్షల్లో పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. కార్మిక సంఘం నాయకులు ఎన్‌వీ కృష్ణారావు, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జరిమానా విధింపు

ఉండ్రాజవరం: వాహనదారులు విధిగా లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్‌ఐ కె. గంగాధర్ చెప్పారు. ఉండ్రాజవరంలో సోమవారం వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ లైసెన్సులు, హెల్మెట్లు లేకపోయినా జరిమానా తప్పదని హెచ్చరించారు. లైసెన్సు లేని వారికి జరిమానా విధించారు.

సోపానం ఇంటర్వ్యూలు

తాళ్ళపూడి: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పెద్దేవం అభ్యర్థులకు పెద్దేవం ఎస్‌బీఐ మేనేజరు సురేష్‌కుమార్ పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. తిరిగి 29న గజ్జరం, ప్రక్కిలంక, తాడిపూడి, పోచవరం గ్రామాల అభ్యర్థులకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎస్‌బీఐ ప్రక్కిలంక బీఎం పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా...

ఉపాధ్యాయుని ఇంట్లో టెలీ కాన్ఫరెన్స్



పైడిమెట్లలో ఒక ఉపాధ్యాయుడి ఇంట్లో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌కు హాజరైన ఉపాధ్యాయులు

3 క్లస్టర్లలోనూ టీవీలకు మరమ్మతులు

హెచ్‌ఎంలదే నిర్లక్ష్యమన్న ఎంఈవో

తాళ్ళపూడి: విద్యాశాఖ నిర్లక్ష్యం సోమవారం ఉట్టిపడింది. ఎస్‌ఎస్‌ఏ ఆధ్వర్యంలో సోమవారం టెలికాన్ఫరెన్స్ జరుగుతుందని ముందస్తు సమాచారం అధికారులు అందించినా క్లస్టర్ల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్య ధోరణి విడనాడలేదు. మండలంలో మూడు క్లస్టర్లకు గాను టెలికాన్ఫరెన్స్‌లకు ఉపాధ్యాయులు హాజరుకావడానికి అన్నదేవరపేటకు ఒక టీవీ, మలకపల్లికి ఒకటి, తాళ్ళపూడి మండల వనరుల కార్యాలయానికి ఒక టీవీ సర్వశిక్షా అభియాన్ అందజేసింది. వాటి నిర్వహణ నిమిత్తం క్లస్టర్‌కు ఏటా రూ. 23 వేలు ఎస్‌ఎస్‌ఏ నిధులు అందజేస్తుంది. అయినా ఎవ్వరూ పట్టించుకునేవారు లేకపోవడంతో మూడు టీవీలు మూలనపడ్డాయి. సోమవారం జరిగిన టెలికాన్ఫరెన్స్‌కు అంతా హాజరు కావాలని ఎంఈఓ కెంపురత్నం ఉపాధ్యాయులకు ముందస్తు సమాచారం ఇచ్చినా ఎవ్వరూ పట్టించుకోలేదు. దీంతో టెలికాన్ఫరెన్స్‌కు ఎక్కడ హాజరుకావాలో తెలియక ఉపాధ్యాయులు పరుగులు తీశారు. టీవీకి సంబంధించిన ఆర్‌ఓటీని రిపేరు చేయడం లోకల్ టెక్నీషియన్‌లకు తెలియకపోవడంతో కుస్తీ పట్టారు. ఉపాధ్యాయుడి గృహంలో టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొనకూడదని ఉపాధ్యాయులకు తెలిసినా మరో మార్గం లేక ఆ ఉపాధ్యాయుడి గృహంలో టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. మధ్యాహ్నం స్థానిక మండల వనరుల కార్యాలయంలో టీవీని మరమ్మతు చేయడంతో ఉపాధ్యాయులంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఎంఈవో ఏమన్నారు?

దీనిపై ఎంఈఓ కెంపురత్నంను వివరణ కోరగా మూడు క్లస్టర్ల ఉపాధ్యాయులకు ముందస్తుగా సమాచారం అందించామన్నారు. ఆయా క్లస్టర్ల ప్రధానోపాధ్యాయులు టీవీలను పర్యవేక్షించాల్సి ఉందన్నారు. ఏటా క్లస్టర్‌కు రూ. 23 వేలు చొప్పున నిర్వహణకు ఎస్‌ఎస్‌ఏ నిధులు అందిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగానే సోమవారం జరిగే టెలికాన్ఫరెన్స్‌కు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఉపాధ్యాయులంతా హాజరుకావాలనే ఉద్దేశంతో ఒక ఉపాధ్యాయుడి గృహానికి వెళ్లడానికి అనుమతిచ్చానని ఆమె తెలిపారు. మంగళ, బుధవారాల్లో జరగనున్న టెలికాన్ఫరెన్స్‌కు ఉపాధ్యాయులంతా మండల వనరుల కార్యాలయంలో హాజరుకావాలని ఆమె అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సుబ్బారావు

'దీపం'కు దరఖాస్తు చేయండి

ఉండ్రాజవరం: తెలుపు రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి దీపం పథకంలో గ్యాస్ అందజేస్తామని జడ్పీటీసీ సభ్యుడు కొమటపల్లి వెంకట సుబ్బారావు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆహార సలహా సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పొగరహిత రాష్ట్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రతీ ఇంటికి గ్యాస్ అందజేయడం జరుగుతుందన్నారు. గ్యాస్ కావాల్సిన వారు గ్రామాల్లో వీఆర్‌వో ద్వారా తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలో చౌక డిపోలు ద్వారా అందజేస్తున్న సరుకులు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. ఎంపీపీ తోర్లపాటి సర్వేశ్వరరావు, తహసీల్దార్ జాన్‌రాజు, టీడీపీ మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పౌర సరఫరాల ఆర్‌ఐ ఎన్. ప్రసాదరావు, వ్యవసాయాధికారి ఎ. మేరీకిరణ్, మండల విద్యాశాఖాధికారి వైవీ మాణిక్యాలరావు, ఆహార సలహా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యతలేని సరుకులు విక్రయిస్తే తెలపండి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ జితేంద్ర

పెరవలి: నాణ్యతలేని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు అమ్ముతున్నట్టు తెలియజేస్తే విక్రేతలపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, ఎంపీడీవో ఎస్వీ రాజేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ఆహార సలహా సంఘ సమావేశం జరిగింది. మండల జిల్లా కమిటీ సభ్యులు కె. ఉదయభాస్కర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్‌లను వినియోగదారులకు అందించడానికి తీసుకెళ్లే వాహనాలపై నిర్ణయించిన రేటుకే గ్యాస్ అమ్మకం అని ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని గత సమావేశంలో తెలియజేసినా ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. గ్రామాల్లో నిల్వ ఉంచిన మాంసాన్ని అమ్మేవారిపై, తాగునీరు అమ్మకాలు సాగిస్తున్న ఆర్‌వోప్లాంట్‌లపై అధికారులు నిఘా పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్, కమిటీ సభ్యులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయండి

చాగల్లు: ప్రజలకు ఆహార భద్రత కల్పించి వారికి నాణ్యమైన సరుకులు సరఫరా చేసేలా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీపీ కోడూరి రమామణి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆహార సలహా సంఘ సమావేశంలో తహసీల్దార్ మెరికమ్మ మాట్లాడుతూ రేషన్ సరుకులు సక్రమంగా పేదలకు సరఫరా చేయాలన్నారు. మార్కెట్‌లో కల్తీలు లేకుండా నాణ్యమైన వస్తువులు వినియోగదారులకు అందేలా ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజు, సీనియర్ నాయకులు కోడూరి ప్రసాద్, రేషన్ డీలర్లు, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



పెరవలిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం



వేచి ఉన్న దరఖాస్తుదారులు

విన్నపాలు వినవలె... / 'మీ కోసం'లో వినతుల స్వీకారం

పరిష్కారానికి కృషి చేస్తామన్న అధికారులు

కొవ్వూరు: ప్రజా సమస్యలే పరిష్కార వేదికగా ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆర్డీవో బి. శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో డివిజనల్ స్థాయి మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఫిర్యాదులు స్వీకరించారు.

తాళ్ళపూడి: మీ కోసం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం తహసీల్దారు పి. శ్రీనివాసరావు అధ్యక్షతన మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పింఛన్లు కోరుతూ 16, రోడ్లపై పశువులు కట్టేయడంపై ఒక ఫిర్యాదు, అన్నదేవరపేట నుంచి పంచాయతీ పన్ను రశీదులు ఇవ్వడం లేదని నల్లమిల్లి ప్రభుదాస్, మరొక స్థానిక సమస్యపై పచ్చి రెడ్డి చంద్రమోహన్ ఫిర్యాదు చేశారని, మొత్తం 19 వినతులు స్వీకరించామని ఆయన తెలిపారు.

పెరవలి: సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో 3 రేషన్ల కోసం, 4 ఇళ్ల స్థలాల కోసం, 7 పింఛన్ల కోసం వినతులు వచ్చినట్టు తహసీల్దార్ వజ్రపు జితేంద్ర తెలిపారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన 'మీ కోసం' కార్యక్రమానికి 38 వినతులు వచ్చినట్టు ఎంపీడీవో పురుషోత్తమరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించి 6, తహసీల్దార్ కార్యాలయానికి 20, గృహ నిర్మాణ శాఖకు 10 వినతులు, ఇతర సమస్యలపై 2 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సంబంధిత అధికారులకు వాటిని పరిష్కారం కోసం పంపిస్తామన్నారు. తహసీల్దార్ ఎం. మెరికమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజల నుంచి ఆరు దరఖాస్తులు స్వీకరించారు. వీటిని జిల్లా అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాన్‌రాజు, పలువురు అధికారులు కార్యక్రమంలోపాల్గొన్నారు.

'సోపానం' ఇంటర్వ్యూలిలా...

పెరవలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ముక్కామల ఆంధ్రాబ్యాంక్ పరిధిలో గల ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు చెందిన దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు ఎంపీడీవో రాజేశ్వరరావు నిర్వహించారు. సాంకేతిక కారణాలు వల్ల ఇంటర్వ్యూలు జరగడానికి ఆలస్యం జరగడంతో దరఖాస్తు దారులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వచ్చింది.

కొవ్వూరు: ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వివిధ కార్పోరేషన్‌లు ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని మునిసిపల్ ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలోని ఛైర్‌పర్సన్ చాంబర్‌లో ఎస్‌బీఐ మేనేజర్‌ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో కాపవరం గ్రామానికి సంబంధించి 286 మంది లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో ఎ. రాము తెలిపారు.



పబ్లిక్ సర్వెంట్



ఎలుకల నిర్మూలనకు బ్రోమోడైల్ మందు 46 కేజీలు సరఫరా చేశాం

ఎ. మేరీ కిరణ్, వ్యవసాయ అధికారి

మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలనకు బ్రోమోడైల్ మందు 46 కేజీలు సరఫరా చేశాం. రెండు రోజుల నుంచి వర్షాలు వలన ఈ కార్యక్రమం వాయిదా పడింది. మరలా రెండు రోజుల్లో 15 గ్రామాల్లో 5460 హెక్టార్‌లలో ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపడతాం. ఎకరాకు 50 ఎలకల బొరి యలను గుర్తించి మందు పెట్టడం జరుగుతుంది. పది గ్రాములు చొపున పొట్లాలు కట్టి రైతులకు అందజేస్తాం. 96 కేజీల నూకలు, రెండు కేజీల బ్రోమోడైల్ మందు, రెండు కేజీల నూనె కలిపి మందును తయారు చేస్తాం. రైతుల సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి.

● ఉండ్రాజవరం

ఆంగ్ల బోధనకు దరఖాస్తులు ఆహ్వానం

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశా లలో ఆంగ్లం బోధించేందుకు అర్హులైన అధ్యాపకులు, రిటైర్డ్ అధ్యాపకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆగస్టు 23వ తేదీ లోగా సంప్రదించాలని ప్రిన్సిపల్ ఎమ్‌వీఎస్ శర్మ కోరారు. మరిన్ని వివరాలకు 94908 31845 నెంబరుకు సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేత

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో యోగా హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఆదివారం కాపు కల్యాణ మండపంలో నిర్వహించిన యోగా పోటీలలో పాల్గొన్న విద్యార్థినులకు హెల్త్ క్లబ్ సభ్యులు ధ్రువపత్రాలను అందజేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 9493448995
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	ఆనందోబ్రహ్మ
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక

గోదావరి జలాలను మంచినీటిగా అందిస్తాం

ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ సుధాకర్

నిడదవోలు : అఖండ గోదావరి జలాలను పట్టణ ప్రజలకు రక్షిత మంచి నీటిగా అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని రాజమహేంద్రవరం ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ అంబటి సుధాకర్ అన్నారు. సోమవారం నిడదవోలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తిని ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పట్టణ ప్రజలకు గోదావరి జలాలను రక్షిత మంచినీటిగా అందించేందుకు ప్రాజెక్ట్ రిపోర్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, దానికి అధికారులు సహకరించాలని అన్నారు. దీనిపై రాజమహేంద్రవరం ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ అంబటి సుధాకర్ మాట్లాడుతూ తమ పూర్తి సహకారం నిడదవోలు పురపాకల సంఘానికి ఉంటుందని, అందుకు తమ సేవలను వినయోగించుకో వచ్చని అన్నారు. ఆయన వెంట డీఈ కె.శ్రీనివాస్, ఏఈ అచ్యుతుడు, కౌన్సిలర్ బి.రాజారామ్‌మోహన్‌రాయ్ ఉన్నారు.



మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తితో మాట్లాడుతున్న ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సుధాకర్

మీకోసంలో దరఖాస్తుల వెల్లువ

నిడదవోలు : మీకోసంలో కార్యక్రమంలో భాగంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయం అర్జీదారులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తోందని, పట్టణ మండల ప్రజలంతా ప్రతీ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని అన్నారు. అర్జీలు సమర్పిం చిన ప్రతీ ఒక్కరికి రశీదు అందజేసి సమస్య సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. మండల, పట్టణ ప్రజలందరూ మీ కోసం కార్యక్రమం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయానికి 17, తహసీల్దార్ కార్యాలయానికి 21, మొత్తం 38 అర్జీలను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు, గృహనిర్మాణ శాఖ, దేవాదాయ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఐసీడీఎస్, పశుసంవర్ధక శాఖ, విద్య, వైద్య ఆరోగ్యశాఖ పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అర్జీలు ఇచ్చేందుకు క్యూ కట్టిన ప్రజలు

'దత్తత గ్రామాల్లోని బ్యాంకుల్లోనే దరఖాస్తు చేసుకోవాలి'

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : బ్యాంక్ దత్తత గ్రామాల్లోని నిరుద్యోగులు ఆ బ్యాంకులకే రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు తెలిపారు. మండలంలో నిరుద్యోగులకు సోమవారం వివిధ కార్పొరేషన్ల నుంచి స్వయం ఉపాధి సోపాన పథకం ద్వారా రుణాలు అందించేందు కుగాను ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న నిరుద్యోగులు గ్రామ దత్తత బ్యాంక్‌కు కాకుండా ఖాతా ఉన్న బ్యాంక్‌లకు రుణం కోసం దరఖాస్తు చేసుకోవడంతో వారి వివరాలు నమోదుకు ఆటంకంగా మారింది. దత్తత గ్రామాల్లోని ప్రజలు ఆయా బ్యాంకుల్లోనే రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. 40 యూనిట్లకు గాను 350 మంది నిరుద్యోగులు రుణాలు పొందేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా స్టేట్ బ్యాంక్ నిడదవోలు బ్రాంచ్ నిర్వహించిన ఇంటర్వ్యూలకు 260 మంది హాజరయ్యారని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఆయా బ్యాంక్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

ప్రజా పంపిణీలో సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలి

నిడదవోలు : ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న వస్తువుల పంపిణీలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసు కురావాలని తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నిడదవోలు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల విజిలెన్స్ కమిటీ, ఆహార సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల ద్వారా అర్హులైన వారికి ఇప్పటికే రేషన్‌కార్డులు మంజూరు చేశామని, మీ కోసం కార్యక్రమం ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి దరఖాస్తులే ఆన్‌లైన్ చేస్తామని అన్నారు. మండల విజిలెన్సు కమిటీ, ఆహార సలహా సంఘం సభ్యులు తిరుపతి సత్యనారాయణ, కాకి ఏడుకొండలు, నీలం మంగతాయారు తదితరులు మాట్లాడుతూ సినిమా థియేటర్లలో నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయాలు సాగుతున్నాయని, అలాగే బైట రోడ్లపై తోపుడుబండ్లపై ఉండే ఆహార పదార్థాల్లో నాణ్యత ఉండడం లేదని, వీటిపై దృష్టి సారించాలని అన్నారు. ఏదైనా సమస్యను గుర్తిస్తే అధికారికంగా ఫిర్యాదు చేయాలని తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఎమ్.శ్రీనివాసరావు

నేడు స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : స్వయం ఉపాధి సోపాన రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఎస్‌బీహెచ్ తాడిమళ్ళ బ్రాంచ్ అధికారులచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మండల ప్రజా పరిషత్ అధికారి అబ్బిరి ఆంజనేయులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు రెండు ఖాతాలు ప్రారంభించేందుకు అవసరమైన డేటాతో హాజరు కావాలని ఆయన అన్నారు. మంగళవారం బ్యాంక్ సిబ్బంది సమ్మె చేస్తున్నప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.



విద్యార్థులతో వ్యాయామం చేయిస్తున్న ఫిజియోథెరపిస్ట్ జగదీష్

నిత్య వ్యాయామంతో వైకల్యం నివారణ

సమిశ్రగూడెం(నిడదవోలు రూరల్) : దివ్యాంగులకు క్రమం తప్పకుండా నిత్యం వ్యాయామం నిర్వహించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని ఫిజియోథెరఫిస్ట్ జగదీష్ అన్నారు. సమిశ్రగూడెం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సోమవారం వ్యాయామ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ జగదీష్ మాట్లాడుతూ కేంద్రంలో వివిధ పరికరాలతో వ్యాయామం చేయించడం ద్వారా వైకల్య భాగాలకు రక్తప్రసరణ జరిగి చైతన్యవంతమవుతాయన్నారు. కారణంగా క్రమంగా వైకల్యం తగ్గుతుందన్నారు. ఎంఈవో పీవీ పాపా రావు మాట్లాడుతూ మేనరికం వివాహాలతో బుద్ధిమాధ్యం గల పిల్లలు పుడతారన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగ తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు లక్ష్మణరావు, చంద్రకుమారి, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత నైత్ర వైద్య శిబిరం

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాజేశ్వరి రామకృష్ణన్ నేత్ర వైద్యశాల సహకారంతో సోమవారం చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఊనగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సుమారు 652 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 38 మందికి దృష్టి లోపాలు గుర్తించి ఉచితంగా కళ్ళ జోళ్ళను అందజేశామని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మట్టపర్తి రాజేంద్రప్రసాద్, ఎస్‌యూ ముజీబ్ (మున్నా) తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజించాలి

నిడదవోలు : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విభూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో సోమవారం నిడదవోలు పట్టణంలోని పలు కూడళ్లలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితికి మట్టి గణపతులను పూజించాలని మట్టి గణపతే మహా గణపతి అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు వి.శాంతరామ్ తదితరులు పాల్గొన్నారు.



పబ్లిక్ సర్వెంట్



6,938 మంది రైతులకు
రూ. 29 కోట్ల రుణాలు

నడింపల్లి రామకృష్ణంరాజు
డీసీసీబీ బ్యాంకు మేనేజర్, నరసాపురం

"ఈ ఖరీఫ్ సీజన్‌లో డీసీసీబీ పరిధిలోని 6938 మంది రైతులకు రూ.29 కోట్ల రుణాలను అందించాం. బ్యాంకు పరిధిలో ఏడు సొసైటీలు ఉన్నాయి. వీటి ద్వారా ఈ రుణాలిచ్చాం. ఇవి కాకుండా కాపు, మైనార్టీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల రుణాలను కూడా అందిస్తున్నాం. ఇప్పటివరకు 40 మంది లబ్ధిదారులకు రూ. 40 లక్షలు రుణాలిచ్చాం."

● నరసాపురం

ఆర్టీసీ సమాచారం

నరసాపురం నుంచి ఇతర ప్రాంతాలకు

సర్వీసు పేరు	సమయం
హైద్రాబాద్	రాత్రి 7.15. 7.45, 8.00
విశాఖ	మధ్యాహ్నం 12.00, రాత్రి 8.00, 10.00
తిరుపతి	ఉదయం 10.30
భద్రాచలం	ఉదయం 6.15
పామర్రు	సాయంత్రం 2.45
కాకినాడ	ఉదయం 5.00, మధ్యాహ్నం 1.00
ద్వారకాతిరుమల	ఉదయం 5.30
అశ్వారావుపేట	ఉదయం 7.30
మచిలీపట్నం	ఉదయం 6.30, మధ్యాహ్నం 1.30
జంగారెడ్డిగూడెం	ఉదయం 5.00
కమలాపురం	ఉదయం 4.00, మధ్యాహ్నం 2.15
సత్తుపల్లి	ఉదయం 4.00, 5.15
నాగాయలంక	మధ్యాహ్నం 1.45
రాజమండ్రి	(ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్)
ఏలూరు	(ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8 గంటలకు ప్రతి అరగంటకు ఒక సర్వీస్)

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి

ఇంటర్వ్యూలకు సర్వర్ ఇక్కట్లు

◆ మొరాయిస్తున్న మిషన్లు
◆ దరఖాస్తుదారులకు తప్పని పడిగాపులు

నరసాపురం : ప్రభుత్వ అందించే రుణాలు ఎలా ఉన్నా.. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయి. ఆన్‌లైన్ సర్వర్ మొరాయించడంతో వేలు ముద్ర వేసేందుకు గంటల తరబడి క్యూలో నిరీక్షించాల్సి వచ్చింది. ఈ సంఘటన సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చోటు చేసుకుంది. కాపు, ఎస్సీ, బీసీ, మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఇంటర్వ్యూలకు అహ్వానించారు. బ్యాంకు అధికారులు కూడా హాజరయ్యారు. గతంలో లేని విధంగా ఈసారి అభ్యర్థుల వేలుముద్రను సేకరించిన తరువాతే ఇంటర్వ్యూలకు హాజరుకావాలనే నిబంధన పెట్టారు. ఆన్‌లైన్ సర్వర్ సక్రమంగా పని చేయకపోవడంతో ఇంటర్వ్యూల ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో హాజరైన అభ్యర్థులు సాయంత్రం వరకు మున్సిపల్ ప్రాంగణంలోనే పడిగాపులు కాశారు. గంటకు కనీసం మూడు వేలుముద్రలు కూడా తీసుకోవడం లేదు. దీంతో ఇంటర్వ్యూలకు హాజరైన మహిళలు గంటల తరబడి క్యూలో నిరీక్షించాల్సి వచ్చింది. చిన్న పిల్లలతో వచ్చిన మహిళలు ఎండ వేడిమికి తల్లడిల్లిపోయారు. మరోవైపు ఆన్‌లైన్ కాకపోవడంతో విచ్చేసిన బ్యాంకు అధికారులు కూడా ఖాళీగా కూర్చొన్నారు. ఇటు మున్సిపాలిటీ అభ్యర్థుల కోసం కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదు. షామియానా, మంచినీళ్లు, మరుగుదొడ్డి వంటి సౌకర్యాలు లేకపోవడంతో సాయంత్రం వరకు అభ్యర్థులు నరకాన్ని చవిచూశారు. రుణం సంగతి ఎలా ఉన్నా.. అధికారులు చేసిన ఏర్పాట్లు, సర్వర్ల మొరాయింపుపై మండిపడ్డారు. రాత్రి వరకు ఈ ప్రక్రియ కొనసాగుతునే ఉంది.



ఆన్‌లైన్ కోసం నిరీక్షిస్తున్న అభ్యర్థులు

మోసాలకు పాల్పడే గల్ఫ్ ఏజెంట్లపై కఠిన చర్యలు

◆ సబ్ కలెక్టర్ హెచ్చరిక ◆ మీకోసానికి 51 వినతులు

నరసాపురం టౌన్ : విదేశాల్లో ఉద్యోగాలు, ఉపాధిని కల్పిస్తామని మోసాలకు పాల్పడే ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన మీకోసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు పట్టణానికి చెందిన రౌతు లక్ష్మి, నరసాపురం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన ఏజెంట్ తనను మోసం చేశాడని ఫిర్యాదు చేసింది. అతని మాటలు నమ్మి దుబాయ్‌కి వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడినట్టు వాపోయింది. చివరికి అక్కడ తెలుగువారి సాయంతో గ్రామానికి చేరానని కంటతడి పెట్టింది. తన వద్ద తీసుకున్న సొమ్మును ఏజెంట్ నుంచి ఇప్పించాలని ఆమె సబ్ కలెక్టర్‌ను అభ్యర్థించింది. స్పందించిన ఆయన ఏజెంట్‌ను రప్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మీకోసానికి 51 వినతులు

ఈ సందర్భంగా నిర్వహించిన మీకోసానికి 51 వినతులందాయి. కొప్పర్రు గ్రామానికి చెందిన కడలి నర్సింహమూర్తి ఉపాధి కోసం దూర ప్రాంతాలకు వెళితే తన సోదరుడు భూములను ఆక్రమించుకున్నాడని ఫిర్యాదు చేశారు. నరసాపురం పట్టణం 11వ వార్డుకు చెందిన రమణ బంగారు దుకాణల వీధిలో డ్రెయిన్ ఆక్రమణలకు గురయిందని, తదితర ఫిర్యాదులను స్వీకరించారు. డీఎల్‌పీవో శ్రీరాములు, డీఈలు వెంకటనారాయణ, కనకరాజు, ఆనందరాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజారాణి, హౌసింగ్ ఈఈ రఘుబాబు, సిద్ధాంతి, రత్నకుమార్, కార్యాలయ ఏవో రాధిక తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ

500 మందికి వైద్య పరీక్షలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జానకీరామ్

నరసాపురం రూరల్ : చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం వేములదీవి గ్రామంలో మెగాస్టార్ అభిమానుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా చిరు జన్మదినాన్ని క్రమం తప్పకుండా అభిమానులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రకాష్ రోగులను పరీక్షించారు. అనంతరం ప్రాంగణంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండేటి కృష్ణారావు, అభిమానులు కోపల్లి శ్రీనివాస్, కొండేటి నాగశ్రీను, గుగ్గిలపు బుజ్జి, చెన్నంశెట్టి నాగు, దివి సత్యన్, పులపర్తి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై అవినీతి ఆరోపణలు మానుకోవాలి

టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

నరసాపురం టౌన్ : రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న సీఎం చంద్రబాబునాయుడుపై వైసీపీ నేత ముదునూరి ప్రసాదరాజు అవినీతి ఆరోపణలు మానుకోవాలని టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కౌంటర్ ఇచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో గొల్లు విజయబాబు, రేవు ప్రభుదాసు, సోడదాసి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, పట్టిసీమ, పురుషోత్తమ ప్రాజెక్టుల పనులు వైసీపీకి కనిపించకపోవడం హాస్యాస్పందంగా ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగు, తాగునీరందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తండ్రిని అడ్డం పెట్టుకుని లక్షలాది కోట్లు దోచేసిన జగన్‌కు రాష్ట్రాభివృద్ధి కనిపించపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రెండేళ్ల కాలంలో కొప్పర్రు ఎత్తిపోతల ప్రాజెక్టు, శేషావతారం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కావడంతో శివారు ప్రాంత భూములకు పుష్కలంగా సాగునీరిచ్చిన ఘనత ఎమ్మెల్యే మాధవనాయుడుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు పాలనపై నీచమైన రాజకీయాలు చేయడం మానుకోవాలని ముదునూరికి హితవు పలికారు. సమావేశంలో మోసుగంటి శేఖర్‌బాబు, అడిదెల దానియేలు ,డి సుధాకర్, గల్లా బాబ్జీ, నక్కా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

సంక్షిప్త సమాచారం..

నేడు చిరు జన్మదిన వేడుక

నరసాపురం : పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోపల్లి శ్రీనివాసు తెలిపారు. సెంటర్‌లో భారీ కేక్‌ను కట్ చేస్తామన్నారు. ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. చిట్టవరం గ్రామంలోని హైస్కూల్లో చదువుతున్న విద్యార్థుల కోసం సైకిల్ స్టాండ్‌ను నిర్మిస్తున్నట్టు ఆయన తెలిపారు.

650 మందికి వ్యాక్సిన్లు

నరసాపురం టౌన్ : పట్టణంలోని 650 మంది చిన్నారులకు లయన్స్ క్లబ్ తరపున ఎంఆర్ వ్యాక్సిన్లు వేసినట్టు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ఆదిత్య స్కూల్ విద్యార్థులకు సోమవారం ఆయన వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సీతారామ్, నాగేశ్వరరావు, అల్లూరి నళిని, కౌన్సిలర్ కారిచర్ల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రుస్తుంబాద మున్సిపల్ స్కూల్లో..

పట్టణంలోని కృష్ణబాబుకాలనీ, రుస్తుంబాద మున్సిపల్ స్కూల్ విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే జానకీరామ్ ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ వ్యాక్సిన్లు వేయించడం వల్ల చిన్నారులకు ఎటువంటి వ్యాధులు సోకవన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోరు సత్తిబాబు, కొత్తపల్లి నాని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



టీడీపీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న పార్టీ నాయకులు

శిక్షణ తరగతులకు వెళ్లిన టీడీపీ నాయకులు

నరసాపురం టౌన్ : తెలుగుదేశం పార్టీ తణుకులో నిర్వహించే శిక్షణ తరగతులకు పట్టణం నుంచి సీనియర్ నాయకులు సోమవారం తరలివెళ్లారు. బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఐదు కార్లలో సుమారు 20 మంది పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. తణుకు వెళ్లిన వారిలో కొప్పాడ రవి, జక్కం శ్రీమన్నారాయణ, భూపతి నాయుడు, కొల్లు పెద్దిరాజు, కాగితపు వెంకటేశ్వరావు, మోహన్‌లాల్, బెజవాడ రమేష్ తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూలకు 92 మంది హాజరు

మొగల్తూరు : ముత్యాలపల్లి కెనరాబ్యాంకు పరిధిలో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ పథకంలో ఓసీ 40, ఎస్సీ 15, బీసీ 20 మందికి రుణాలందించాల్సి ఉండగా ఓసీలు 47 మంది, ఏస్సీలు ఒకరు, బీ.సీలు 40 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఎంపీడీవో పి.రమాదేవి తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ కె.శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అందే ఆనంద్ ఇంటర్వ్యూలులు నిర్వహించారు.

పబ్లిక్ సర్వెంట్



ప్లాస్టిక్ కవర్ల వినియోగిస్తే జరిమానా

ఎ. రామ్మోహన్‌రావు, కమిషనర్, పాలకొల్లు పురపాలక సంఘం

"దుకాణ దారులుగాని, వినియోగదారులుగాని పాలిథిన్ కవర్లను వినియోగిస్తే అది చట్టవిరుద్ధం. అటువంటి వారిపై రూ. 500లు నుంచి రూ. 5000 వేల వరకు జరిమానా విధిస్తాం. మొదటి సారిగా జరిమానాకు గురైనవారు మరలా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ప్లాస్టిక్ రహిత పట్టణంగా పాలకొల్లును తీర్చి దిద్దడానికి ప్రజలు, వ్యాపారులు సహకరించాలి."

● పాలకొల్లు అర్బన్

పోలాల అమావాస్య పూజలు

పాలకొల్లు అర్బన్: సోమవారం పోలాల అమావాస్య సందర్భంగా మహిళలు కంద మొక్కకు పూజలు చేశారు. ఇలా చేయడం వల్ల సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని, సంతనం ఉంటే వారు ఆరోగ్యంతో నూరెళ్ల జీవిస్తారని నమ్మకం.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	ఆనందో బ్రహ్మ
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి

మురుగు పారదు.. దుర్వాసన ఆగదు..


ఎల్ఆర్‌పేట 1-2 వీధుల మధ్య ఉన్న కన్జర్వెన్సీ డ్రైనేజీ దుస్థితి

ఎల్ఆర్‌పేటలో పారిశుధ్యం అధ్వానం
డ్రైనేజీల్లో పారని మురుగునీరు
వ్యర్థాలతో నిండిన డ్రైనేజీ
దుర్వాసనతో స్థానికులు సతమతం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని ఎల్ఆర్ పేటలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డులోని డ్రైనేజీలు బాగుచేయకపోవడంతో మురుగునీరు పారుదల లేక ఎక్కడికక్కడే మురుగు నిల్వ ఉండి దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీల్లో వ్యర్థాల వేయడం వల్ల మురుగునీరు నిలిచిపోతోంది. రెండు మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఉందని, ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల మరింత ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వార్డులో ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ నివాసం ఉంటున్నారు. అయినప్పటికీ పారిశుధ్యం మెరుగుకు సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డులో ఉన్న 5 వీధుల మధ్య ప్రతి వీధికి మధ్యలో కన్జర్వేటరీ డ్రైనేజీలు ఉన్నాయి. వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో ఆ డ్రైనేజీల్లో అడ్డంగా పడిన మట్టి, వ్యర్థాలతో నిండి ఉంటున్నాయి. తక్షణం డ్రైనేజీల్లో పూడిక తీయించి మురుగుపారేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం


ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ వల్లభు నారాయణమూర్తి

విద్యార్థులకు చైర్మన్ వల్లభు సూచన

పాలకొల్లు: విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన అవసరం అని చైర్మన్ వల్లభు నారాయణమూర్తి అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని ఏవీఎస్ఎన్ఎం హైస్కూల్‌లో సోమవారం పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యంపై అవగాహన అనే కార్యక్రమంలో చైర్మన్ వల్లభు ముఖ్యఅతిథిగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో గైనకాలజిస్టు డాక్టర్ గుణ్ణం సుజయినశ్రీ మాట్లాడుతూ భావిభారత పౌరులైన విద్యార్థులంతా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని, దానితో పాటు వ్యాయామం, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పిల్లలకు మానసిక ఎదుగుదలతోపాటు శారీరకంగా వస్తున్న మార్పులను తల్లిదండ్రులు గమనిం చాలని, వయస్సుపరంగా వచ్చే రుగ్మతలకు భయపడరాదన్నారు. కార్యక్రమానికి ఆర్. విష్ణుమూర్తి అధ్యక్షత వహించగా లయన్స్ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ, కార్యదర్శి అడ్డాల వాసుదేవరావు, సభ్యులు కె రామలింగేశ్వర రావు, గుడూరి హనుమంతరావు, ఉపాధ్యాయులు దీపిక, వరలక్ష్మి, సిహెచ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


గోకర్ణశ్వరస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

క్షీరారామంలో ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: పంచా రామ క్షేత్రమైన శ్రీక్షీరా రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. పోలాల అమావాష్య సందర్భంగా ఆలయంలోని గోకర్ణేశ్వరస్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో క్షీరా రామలింగేశ్వరస్వామి

మధ్యాహ్నం భక్తులు కారుమూరి వెంకట కాశీవిశ్వనాథం, వీరా రంగనాయకమ్మ దంపతుల ఆర్థిక సాయంతో 600మందికి అన్నసమారాధన నిర్వహించారు. అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. అదే విధంగా ఆలయం ప్రాంగణంలోని గోశాలలో గల గోవులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పంచహారతులు ఇచ్చి, ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ట్రస్టీలు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. శ్రావణ మాసం ఆఖరి సోమవారం సందర్భంగా దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించండి

పాలకొల్లు: తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, 9 నెలలు నుంచి 15 ఏళ్ళ లోపు వయస్సుగల పిల్లలందరికీ తప్పని సరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని లయన్స్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి) అన్నారు. సోమవారం స్థానిక సిహెచ్ సత్యవతి మెమోరియల్ లయన్స్ కాంప్లెక్స్ భవనంలో రుబెల్లా వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రుబెల్లా, తట్టు వ్యాక్సిన్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత లయన్స్ సభ్యులందరికీ ఉందన్నారు. ఏరియా కో-ఆర్డినేటర్, జోన్ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రభుత్వానికి సుమారు రూ. 200 కోట్లు విరాళంగా అందజేసిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబ్జి చేతులు మీదుగా తట్టు-రూబెల్లా వ్యాక్సిన్ బెలూన్‌ను ఎగురవేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కెవి నరశింహం, పిఆర్ఓ సొలస రాంప్రసాద్, రీజియన్ చైర్మన్ ఆర్ఎన్‌విఆర్ ప్రవీణ్‌భాను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాక్సిన్ పంపిణీ..

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సోమవారం పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి మున్సిపల్ బేసిక్ ప్రాథమిక పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు, సాయిదుర్గ టాలెంట్ స్కూల్ విద్యార్థులు 70 మందికి, వైష్ణవి టెక్నో స్కూల్ విద్యార్థులు 300 మందికి తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లు వేయించామని క్లబ్ కార్యదర్శి లయన్ కెవి నరసింహం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మోహన్, పీఆర్‌సీ సొలస రాంప్రసాద్, డాక్టర్ కె జయభారత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పందుల్ని గ్రామాల్లో వదిలితే రేషన్ కట్

పెంపకందార్లను హెచ్చరించిన సర్పంచ్‌లు

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

యలమంచిలి: 'పందుల జోరు.. జనం బేజారు' శీర్షికన సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి మండలంలోని మట్లపాలెం, గుంపర్రు, బూరుగుపల్లి, అబ్బిరాజుపాలెం గ్రామాల సర్పంచ్‌లు కొండేటి లక్ష్మి, ఈతకోట సుజాత, గోనెపాటి భాస్కరకుమారి, షేక్ మీరా సాహెబ్‌లు స్పందించారు. పందులు గ్రామాల్లోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఒకవేళ పందులు గ్రామాల్లో ఎక్కడైనా సంచరిస్తే పెంపకందారుల సంబంధించిన రేషన్ కార్డులు రద్దు చేయిస్తామని, పందులను వధించే చర్యలు చేపడతామని పందుల పెంపకందారులను హెచ్చరించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెల్లడించారు.


భోజన విరామ సమయంలో నినాదాలిస్తున్న ఎస్‌బిఐ ఉద్యోగులు

ఎస్‌బీఐ ఎదుట ఉద్యోగుల నిరసన

పాలకొల్లు అర్బన్: బ్యాంక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం స్థానిక ఎస్‌బీఐ వద్ద ఉద్యోగులు భోజన విరామ సమయంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ బ్యాంక్‌ల ప్రైవేటీకరణ, ఖాతాదారులపై విధిస్తున్న సేవా పన్ను ఎత్తివేయాలని, ఎఫ్ఆర్‌డి బిల్లును రద్దుచేయాలని, పెద్ద నోట్ల రద్దు సమయంలో అదనంగా పనిచేసిన బ్యాంక్ ఉద్యోగులకు కాంపెన్సేషన్ ఇవ్వాలని, మొండి బకాయిదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగుల సంఘ స్థానిక కార్యదర్శి ఎం రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు బ్యాంక్‌ల సమ్మె

పై కోర్కెల సాధనకై మంగళవారం జాతీయ బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నట్టు బ్యాంక్ ఉద్యోగ సంఘాల నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. పట్టణంలోనూ, పాలకొల్లు పరిసర ప్రాంతాలలోని జాతీయ బ్యాంక్ ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

క్షీరారామంలో ఏకాహం

పాలకొల్లు అర్బన్: స్థానిక క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ఏకాహ్నిక శివ నామ స్మరణ సంకీర్తనలు ఆలపించారు. సోమవారం ఉదయం నుంచి ఓం నమఃశివాయ మంత్ర సంకీర్తనం మంగళవారం ఉదయం గం. 5.48 వరకూ 24గంటల పాటు నిర్వహించనున్నారు. ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ట్రస్టీలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న చిరంజీవి అభిమాన సంఘాలు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

మొగల్తూరు : పేరుపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు, విద్యాసామగ్రిని అందించారు. రాజ్య సభ సభ్యుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించు కొని అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. చిరు, పవన్ అభిమాన సంఘ అధ్యక్షుడు పులపర్తి ప్రతాప్, చిరు అభిమాన సంఘ మండల అధ్యక్షుడు దూసనపూడి కోటి, కొత్తపల్లి నాగరాజు, అడ్డాల రవికుమార్ సాయి. యు.రాంబాబు, కొప్పినేని రాధాకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందిస్తున్న వైద్యులు

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

మొగల్తూరు: విద్యార్థులకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని జడ్పీటీసీ గుబ్బల నాగరాజు సూచించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో సోమవారం మొగల్తూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తట్టు, పొంగు తదితర వ్యాధులు ప్రభలకుండా ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కలిదిండి స్వర్ణ, కుమార్ బాబు, ఆరోగ్య కమిటీ చైర్మన్ రాయుడు లక్ష్మణరావు, కమిటీ సభ్యుడు పులఖండం వెంకేశ్వరరావు, వైద్యాదికారి వై.మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సునందిని, క్షీర సాగరపథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మొగల్తూరు :పశు సంవర్ధక శాఖ ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన సునందిని, క్షీరసాగర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి కె.విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మొగల్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సునందిని పథకంలో 3-6 నెలల లేగ దూడలకు 75 శాతం రాయితీపై ఏడాది 220 కిలోల దాణా, రెండేళ్లకు బీమా వర్తిస్తుందని రైతు కేవలం రూ.1800లు పథకానికి చెల్లించాల్సి ఉందన్నారు. క్షీర సాగర పథకంలో చూడి పశువులకు 360 కిలోల దాణాతో ఏడాది పాటు బీమా లభిసాయన్నారు. దీని కోసం రైతు రూ.2,400 చెల్లించాలన్నారు. రైతులు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు పుస్తకం నకళ్ళు, ఒక ఫోటో జత చేసి తమ కార్యాలయంఆలో అందిచాలని ఆయన తెలిపారు.

కేపీపాలెంలో వేధింపుల కేసు నమోదు

మొగల్తూరు: కేపీపాలెం నార్త్‌కు చెందిన జవ్వాది వెంకటలక్ష్మి అదే గ్రామానికి చెందిన కందులపాటి హరిబాబు చేస్తున్న వేధింపులపై ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఏఎస్‌ఐ వై.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఏఎస్‌ఐ మాట్లాడుతూ ఆమెను తరచూ లైంగికంగా వేధిస్తున్నాడని దీంతో బాధితురాలు ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ తెలిపారు.

అందని 'ఉపాధి' సొమ్ము


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

మొగల్తూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కూలి డబ్బులు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో పనులు లేని సమయంలో ప్రభుత్వ పనికి వెళ్లినప్పటికీ తమకు డబ్బులు రావడం లేదని కూలీలు వాపోతున్నారు. సుమారు ఆరు మాసాలు కిందట చేసిన పనికి ఇప్పటివరకు డబ్బులు అందలేదన్నారు. ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తాము తిరుగుతున్నా ఫలితం లేదని వారు ఆరోపిస్తున్నారు. మండలంలోని 17 గ్రామాల్లోనూ గత ఆరు మాసాలు కిందట పని చేసిన కూలీలకు ఇంకా సుమారు రూ. 5 లక్షలు వరకు ఖాతాల్లో డబ్బు జమ కాలేదని సిబ్బంది చెబుతున్నారు. కూలీల బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో అనుసంధానం జరగకపోవడం వల్లే వారికి నగదు జమ చేయలేదని ఆధార్ సీడింగ్ చేయించి ఉన్నతాధికారులకు పంపామని ఇంకా డబ్బు రావల్సి ఉందని సిబ్బంది సమాధానం చెబుతున్నారు.

నేటికీ కూలి డబ్బులు రాలేదు..



గ్రామంలో ఉపాధి పనులు చేసి ఆరు మాసాలు పూర్తయింది. డబ్బులు కోసం పనులకు వెళ్తున్నపటికీ ఇంకా రాకపోవడంతో రోజుల తరబడి ఆ డబ్బుల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మా డబ్బులు వచ్చేలా చూడాలి.

- బర్రి ఈశ్వరమ్మ. ముత్యాలపల్లి

సిబ్బందిని అడుగుతూనే ఉన్నాం



చింతరేవు గ్రామంలో ఉపాధి పని చేసి ఆరు నెలలు కావస్తోంది. అయితే కూలి చేసిన డబ్బు బ్యాంకు ఖాతాలో వేస్తామన్నారు. ఇంత వరకూ రాకపోవడంతో సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. త్వరగా కూలీ డబ్బు ఇప్పించాలని కోరుతున్నాం.

- బందన కుమారీ. చింతరేవు

మున్సిపల్ ఉపాధ్యాయుల
సమస్యలు పరిష్కరించాలి

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి మూర్తి

పాలకొల్లు రూరల్: జిల్లాలోని మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేం దుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేకుంటే యూటీఎఫ్ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రా గోపిమూర్తి అన్నారు. సోమవారం మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల 6వ తేదీన ధర్నా నిర్వహిస్తామని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్‌కు ధర్నా నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా గోపిమూర్తి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో విద్యాశాఖ విభాగంలో పనిచేస్తున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా కారణంగానే సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. పాలకొల్లులో సమస్యలకు కారణమైన సి2 గుమాస్తాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఏ బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ లీవ్‌లు, ఏస్సార్‌లు అప్‌గ్రెడేషన్ తదితర డిమాండ్లుతో ధర్నా నోటీసు, వినతి పత్రాన్ని కమిషనర్ రామ్మోహన్‌రావుకు అందించారు. జిల్లా నాయకుడు ఏకేవీ రామభద్రం, జీ శ్రీనివాసన్, పట్టణ అధ్యక్షుడు ఏసుబాబు, గౌరవ అధ్యక్షుడు జి సుబ్బారాయుడు పాల్గొన్నారు.


పాలకొల్లు మున్సిపల్ కమీషనర్‌కు ధర్నా నోటీసు అందజేస్తున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రా గోపిమూర్తి

కొట్టి గాయపర్చిన ఘటనలపై కేసు నమోదు

మొగల్తూరు: కర్రలతో కొట్టి గాయపర్చిన సంఘటనల్లో ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ వై.నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఏఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం .. కేపీపాలెం నార్త్‌కు చెందిన కందులపాటి నర్సింహరావును అదే గ్రామానికి చెందిన శాంతమ్మ, హరిబాబు కర్రలతో కొట్టి గాయపర్చినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా నర్సింహరావు సోదరుడిని అదే గ్రామానికి వెంకటేశ్వరరావు, శ్రీను కర్రలతో కొట్టినట్టు ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్‌ఐ తెలిపారు.



సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న డాక్ సేవక్‌లు

ఐదో రోజుకు చేరిన సమ్మె

పాలకొల్లు అర్బన్: ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపుమేరకు స్థానిక హెడ్‌పోస్టాఫీసు వద్ద నిర్వహిస్తున్న డాక్ సేవకుల సమ్మె సోమవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సంఘ డివిజనల్ కార్యదర్శి పి జయంతిరావు మాట్లాడుతూ జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలని, పే కమిటీ నివేదికను అమలు చేయాలని, పని గంటలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. క్లాస్-3 బ్రాంచ్ కార్యదర్శి సిహెచ్. నారాయణ మూర్తి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. సమ్మెలో సంఘ నాయకులు సిహెచ్ దుర్గాప్రసాద్, రామచంద్రమూర్తి మాట్లాడారు. పలు కార్మిక సంఘాల నాయకులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. సిహెచ్ సత్యనారాయణ, ఏఎన్డీ ప్రసాదరావు, వీ రామారావు, మూర్తి, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ళ స్థలాల కోసం ధర్నా

యలమంచిలి: కట్టుపాలెంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సంగడిరేవులో ఎస్సీల శ్మశాన వాటికను రైతులు ఆక్రమించుకున్నారని ఆక్రమణలు తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఎం, కేవీపీఎస్, బీసీ వర్గీయులు కలసి తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. అర్హులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో ధర్నాని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్‌కు అందజేశారు. తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి న్యాయం చేస్తానని తహసీల్దార్ వి స్వామినాయుడు వారికి హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో నాయకులు కేతా సూర్యారావు, బాతిరెడ్డి జార్జి, ఇంజేటి శ్రీనివాస్, తానేటి బాలరాజు, పలువురు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మీ కోసంలో 7 వినతులు

సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 7 వినతులు వచ్చినట్లు ఎంపీడీవో ఆర్‌సి ఆనందకుమార్ తెలిపారు. పించన్ల కోసం 4, అడవిపాలెం సీసీ రోడ్డుపై ఉన్న చెట్లు కొమ్మలు తొలగించాలని ఒకటి, కట్టుపాలెంలో ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరుతూ ఒకటి, సంగడిపాలెం ఎస్సీలకు శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఒక వినతి వచ్చినట్టు ఆనందకుమార్ వెల్లడించారు. తహసీల్దార్ స్వామినాయుడు, ఎలక్ట్రికల్ ఏఈ రామ్మోహన్‌రావు, వెలుగు ఏపీఎం ఎస్‌వీ ఆచార్యులు, ఎంఈవో సిహెచ్ అరుణకుమారి, హౌసింగ్ ఏఈ కె సుజాత, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

ఆక్రమణలు తొలగించాలని వినతి

కొయ్యలగూడెం : చెరువు ఆక్రమణలను తొలగించి నిరుపేదలకు ఇవ్వాలని కోరుతూ గవరవరం గ్రామస్థులు తహసీల్దార్ కృష్ణజ్యోతికి వినతిపత్రం ఇచ్చారు. గవరవరం పంచాయతీ పరిధిలో గల సీతారాముడు చెరువు ఆక్రమణలకు గురైందని, అధికారులు స్పందించి ఆక్రమణలకు తొలగించి భూమిని పేద ప్రజలకు ఇప్పించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాకరపర్తి శాంతి కుమార్, సీహెచ్ మరియమ్మ, వీరాస్వామి, నాగమణి ఉన్నారు.



పోస్టాఫీస్ వద్ద ధర్నా చేస్తున్న సిబ్బంది

న్యాయపరమైన రాయితీలివ్వాలి

పోలవరం : పోస్టల్ సిబ్బందికి న్యాయపరంగా రావాల్సిన రాయితీలు ఇవ్వాలని చేస్తున్న సమ్మె సోమవారానికి ఆరవ రోజుకు చేరింది. పోస్టల్ సంఘ అధ్యక్షుడు పీవీఎస్ సీతారాం ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్న వారంతా మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్‌ల సదుపాయం కల్పించాలని, ఎనిమిది గంటల పని సమయం కల్పించాలని,దశాబ్ధాల కాలంగా వెట్టిచాకిరి చేస్తున్న తమకు ఇప్పటికైనా న్యాయం చేయాలని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తఫాలా శాఖ ఉద్యోగులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌కేవీ శ్యాంబాబు, శ్రీనివాస్, మండలంలోని అన్ని పోస్టాఫీస్‌ల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా విద్యాసమన్వయ కర్త ఎస్‌కే మీర్జాలీ

దివ్యాంగులకు ఉచితంగా ఫిజియోథెరపీ

పోలవరం : దివ్యాంగులైన పిల్లలు, విద్యార్థులకు పోలవరం ప్రభుత్వ వైద్యశాలలో ప్రతీ బుధవారం ఉచితంగా ఫిజియోథెరపీ అందిస్తున్నామని జిల్లా విద్యాసమన్వయ కర్త ఎస్‌కే మీర్జాలీ అన్నారు. సోమవారం పోలవరం మం డలం కొత్త పట్టిసీమ గ్రామంలోని పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు ఉచితంగా అందిస్తున్నామని, వారికి అవసరమైన శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా ట్రావెలింగ్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్ ఉచితంగా వినియోగించుకోవాలన్నారు. పోలవరం ప్రభుత్వ వైద్యశాలలో అందించే వైద్య సహకారం కూడా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయడు ఎస్.బూపాల్, రాధ, యామిని పాల్గొన్నారు.

సినిమా గైడ్

పోలవరం :

గంగాభవాని — శమంతకమణి

కొయ్యలగూడెం :

మహాలక్ష్మి — డీజే

రామదుర్గ — మన్యం సూర్యుడు

శిథిలావస్థలో పాఠశాలల భవనాలు

● పట్టించుకోని అధికారులు ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

జీలుగుమిల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎస్‌ఎస్‌ఏ అధికారులు చెబుతున్నప్పటికీ శిథిలమైన భవనాలలో విద్యార్థులు విద్యనభ్యసించక తప్పడం లేదు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచే నాటికి నిర్మాణంలో ఉన్న అన్ని పాఠశాలల భవనాలను పూర్తి చేస్తామని అధికారులు చెప్పినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. పలు చోట్ల పాఠశాలల భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. వర్షాకాలంలో శిథిలమైన భవనాలు ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయపడుతున్నారు. మండలంలోని తాటిరాముడుగూడెం, రాచన్నగూడెం, ములగల్లంపల్లి, జీలుగుమిల్లి పాఠశాలల విద్యార్థులు శిథిలమైన భవనాలలో చదువుకుంటున్నారు. కొన్ని చోట్ల భవనాలు చెమ్మగిల్లి పైభాగంలో పెచ్చులు ఊడుతున్నాయి. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



తాటిరాముడుగూడెం పాఠశాలలో పైపెచ్చులు ఊడిన దృశ్యం

‘టీడీపీ సమావేశాన్ని విజయవంతం చేయండి’

కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గ టీడీపీ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ కోరారు. మంగళవారం సమావేశం నిర్వహించే దండమూడి కల్యాణ మండపాన్ని సోమవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని, మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. సమావేశాలకు ఇన్‌చార్జ్ మంత్రి ప్రతిపాటి పుల్లారావు, పితాని సత్యనారాయణ, జవహర్, ఎంపీలు మాగంటి బాబు, మురళీకృష్ణ, తోట సీతారామలక్ష్మి హాజరవుతారని అన్నారు. నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి ఏడు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాలుగు వేల మందికి విందు ఏర్పాటు చేస్తున్నామని, సమావేశంలో పార్టీ అభివృద్ధి కోసం చేపట్టే కార్యక్రమాలపై చర్చ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, వైస్ చైర్మన్ నందిన సతీష్, బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, టి.నరసాపురం ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, కొయ్యలగూడెం మండల పరిషత్ వైస్ చైర్మన్ పారేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ స్వామి

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

కొయ్యలగూడెం : వీఎస్‌ఎన్ కాలేజీ విద్యార్థులు కె.దుర్గాప్రసాద్, సీహెచ్ సుభద్ర రాష్ట్రస్థాయి అండర్-19 ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ స్వామి, సిబ్బంది సోమవారం విద్యార్థులను అభినందించారు. ఇటీవల దేవరపల్లిలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో వీరిద్దరు ఎంపికయ్యారన్నారు.

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు పారంభం

టి.నరసాపురం : మండలంలోని స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలో సోమవారం నుంచి ప్రారంభించామని ఎంపీడీవో ఎస్.వేణుగోపాలరెడ్డి తెలిపారు. సోమవారం మక్కినవారిగూడెం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న 220 మంది దరఖాస్తుదారులకు గాను 175 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ బి.రాజశేఖర్, స్వయం ఉపాధి సోపాన మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు.

‘రేషన్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటాం’

జీలుగుమిల్లి: రేషన్ దుకాణాల్లో బియ్యం సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దారు ఎం.రాజశేఖరరావు అన్నారు. జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆహార సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతీ రెండు నెలలకు ఒక సారి నిర్వహించే కమిటీ సమావేశాన్ని ఈ రోజు నిర్వహించామని, రేషన్ సరుకులు పంపిణీలో లోపాలు, మెరుగైన పంపిణీ విధానం, సలహాలు, సూచనలను సమావేశంలో చర్చించామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.మణికుమారి, ఎంపీడీవో వి.అన్నపాలిన, ఆర్ఐ జ్యోతి, ఆహార సలహా కమిటీ సభ్యులు మోహన్, కంచర్ల పాండురంగారావు, పేరాబత్తుల సుబ్బరాజు, డీలర్లు మునేశ్వరావు, ప్రసాద్, సరోజిని, దుర్గమ్మ, సారాలమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజశేఖరరావు, ఎంపీపీ మణికుమారి, ఎంపీడీవో అన్నపాలిన



దస్త్రాలు పరిశీలిస్తున్న ఏవో పార్వతి

ఎరువుల దుకాణం తనిఖీ చేసిన ఏవో

జీలుగుమిల్లి : కేపీఆర్ ఎరువుల దుకాణాన్ని సోమవారం రాత్రి ఏడు గంటలకు మండల వ్యవసాయాధికారిణి కె.పార్వతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా దుకాణంలో ఏ కంపెనీలకు చెందిన ఎరువులు అమ్మకం చేస్తున్నది పరిశీలించారు. లైసెన్స్ రెన్యూవల్, స్టాకు వివరాలు, ఆన్ లైన్ ద్వారా ఈపాస్ యంత్రం వినియోగం, డేట్ అయిపోయిన మందులు నిల్వ ఉన్నాయా లేవా అనే అంశాలను పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట కేపీఆర్ మేనేజరు కె.కృష్ణ, నిర్వాహకులు పి.రమేష్, ఏఈవో బాలాజీ ఉన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థలపై దాడులు తగవు

టి.నరసాపురం : కర్నూలు జిల్లా ప్రైవేట్ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులను విద్యార్థి సంఘాల కార్యకర్తలు కొట్టి హింసించడం అత్యంత హేయమైన చర్యని చింతలపూడి జోన్ ప్రైవేట్ విద్యాసంస్థల అధ్యక్షుడు తోట పాపా రావు అన్నారు. సోమవారం ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు సాయి సూర్య హైస్కూల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్ ఎన్.నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బాలిక ఆత్మహత్య విచారకరమని, బాలిక తల్లితండ్రులను పరామర్శించడానికి వెళ్లిన ప్రైవేట్ విద్యాసంస్థల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, పుల్లయ్యలను అత్యంత అమానుషంగా కొట్టి వారి వాహనాలను ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జేవియర్, చింతలపూడి జోన్ ప్రధాన కార్యదర్శి కొమ్మపాని ప్రసాద్‌రెడ్డి, టి.నరసాపురం అధ్యక్షుడు ఎన్.అగస్టీన్ పాల్గొన్నారు.



తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్న చింతలపూడి జోన్ ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

టి.నరసాపురం : మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం ఎంపీ మాగంటి బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేస్తారని జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు తెలిపారు.

కిటకిటలాడిన శివాలయాలు

కొయ్యలగూడెం : మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం అమావాస్య కావడంతో భక్తులు శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వ హించుకున్నారు. పులివాగు, అంకాలగూడెం, కన్నాపురం, యర్రంపేట శివాలయాలకు తెలవారు జాము నుంచే భక్తులు పోటెత్తారు.

పబ్లిక్ సర్వెంట్



రైతులకు బ్యాంకు రుణాలు

పి.వి.వి.సత్యవతి, తహసీల్దార్

మండలంలో కౌలు రైతులకు సంబంధించి మూడు వేల 104 మంది రైతులకు రూ.1018.3 లక్షల రుణాలు వివిధ బ్యాంకులు ద్వారా అందించాం. ఇప్పటి వరకు 3 వేల 519 మందికి కౌలు రైతులకు రుణార్హత కార్డులు అందజేశాం. ప్రభుత్వం లక్ష్యం మేరకు కౌలు రైతులకు రుణాలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. ఎవరికైనా రుణాలు అందకపోతే ఆయా బ్యాంకులతో మాట్లాడి రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఉత్పత్తులను గణనీయంగా పెంచాలి.

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 14 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 22న డెలివరీ ఇస్తారు.. ఫోన్: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 17,18 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 22న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 17,18 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 22న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	శమంతకమణి
శ్రీచిత్ర	అనబెల్
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	నక్షత్రం

అత్తిలి :

వెంకట్రామ	లై
కనకదుర్గ	జయ జానకి నాయక

త్వరలో కార్యరూపం..



పాఠశాల ప్రాంగణం

బాలుర ఉన్నత పాఠశాలలో ఇండోర్ స్టేడియం
రెండు నెలల్లో పనులు ప్రారంభం
రూ. 2 కోట్లతో నిర్మించేందుకు ప్రణాళిక

తణుకు : బాలుర ఉన్నత పాఠశాలలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేసింది. మండల కేంద్రాల్లో క్రీడలను పోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఈ పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఖాళీ స్థలంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. త్వరలోనే కార్యరూపం దాల్చనుంది.

విశాలమైన క్రీడా ప్రాంగణం..

బాలుర ఉన్నత పాఠశాలకు సంబంధించి విశాలమైన క్రీడా ప్రాంగణం ఉంది. మిగిలిన పాఠశాలలకన్నా ఈ పాఠశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఈ పాఠశాలలోనే విద్యార్థులు చదవడానికి ప్రాధాన్యం ఇస్తారు. దీనికంతటికీ కారణం విశాలమైన పాఠశాల, తరగతి గదులు క్రీడా ప్రాంగణం, మంచి ఉపాధ్యాయులు ఉండటమే.. జిల్లా, డివిజన్ స్థాయిలో ప్రభుత్వం ఏ కార్యక్రమం తలపెట్టినా ఇక్కడ నిర్వహించడానికే మొగ్గు చూపుతారు.

ఆధునిక వసతులతో స్టేడియం నిర్మాణం

ఆధునిక వసతులతో ఈ ప్రాంగణంలో స్టేడియం రూపుదిద్దుకోనుంది. ఇండోర్ స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులు నిర్మించనున్నారు. వీటితో పాటు ఔట్‌డోర్ గేమ్స్ ఆడుకోవడానికి వీలుగా తీర్చిదిద్దనున్నారు. వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయనున్నారు.

డిజైన్ స్థాయిలో ఉంది

ఇండోర్ స్టేడియం పూర్తి స్థాయిలో నిర్మాణం కావాలంటే కొద్ది సమయం పట్టే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న గ్రౌండ్‌లో ఏ విధంగా నిర్మాణం చేపట్టాలో అనే దానిపై డిజైన్ రూపకల్పన చేస్తున్నారు. డిజైన్ పూర్తయిన తరువాత టెండర్లు పిలవాల్సి ఉంది. టెండర్ల ప్రక్రియ పూర్తయితే పనులు ప్రారంభమవుతాయి.

డిజైన్ వస్తే పనులు చేపడతాం..



ఇండోర్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే పనులు ప్రారంభానికి రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం డిజైన్‌లు జరుగుతున్నాయి. డిజైన్‌లు పూర్తయ్యాక టెండర్లుప్రక్రియ తరువాత పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. క్రీడల అభివృద్ధికి ఈ స్టేడియం ఎంతో సహాయం చేస్తుంది..

ఆరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్యే

అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండాలి : మునిసిపల్ చైర్మన్ వెంకన్నబాబు

తణుకు : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. సోమవారం తణుకులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి లక్ష్యం చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం అన్నారు. వేల్పూరు రోడ్డు అభివృద్ధికి రూ.8 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. 17వ వార్డు శ్రీనివాస థియేటర్ ప్రధాన డ్రెయిన్ అవుట్‌లెట్ మండపాక మడుగులోకి కలిసేలా పనులు వేగవంతం చేసినట్టు తెలిపారు. 12వ వార్డు ఎస్సీ హాస్టల్ పక్క రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి వెనుకబడిన ప్రాంతాలు ప్రజలకు ఈ కౌన్సిల్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు నల్ల భాస్కరరావు, గంటి కృష్ణ, సొరపల్లి శ్రీనివాసు, ఎస్‌వీఎస్ శర్మ, ఆర్‌అండ్‌బీ ఏఈ రమణ, డీఈ చంద్రశేకర్, ఏఈ ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.



డ్రెయినేజీ పనులు పరిశీలిస్తున్న పరిమి వెంకన్నబాబు



హెచ్‌ఎంకు డీడీ చెక్కును అందజేస్తున్న దాతలు

డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుకు వితరణ

తణుకు : పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి తోడ్పడాలని హెచ్‌ఎం బందెల శ్రీకాళహస్తీశ్వరుడు అన్నారు. సోమవారం తణుకు జడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి చిట్టెం బాలశ్రీనివాస్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డారు.ఆయన పాఠశాల అభివృద్ధికి రెండు డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుకు రూ.90 వేలు డీడీ రూపంలో హెచ్‌ఎంకు అందజేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ రూ.90 వేల మ్యాచింగ్ డొనేషనల్ వల్ల మూడు లక్షల రూపాయల డిజిటల్ పరికరాలు అందుతాయని రెండు డిజిటల్ రూమ్‌లు ఏర్పడుతాయన్నారు. కార్యక్రమంలో చిట్టెం బాల శ్రీనివాస్ మిత్రులు సానబోయిన రవి, కోలగట్ల వీర వెంకట రామారావు, మల్లిన రాధాకృష్ణ, విద్యాకమిటీ చైర్మన్ మునుకుట్ల శ్రీరామారావు, వి.రామారావు, ఇంటి ఉదయ భాస్కర్ సకినాల సూర్యనారాయణ, డి.వెంపటాపు, బి.శ్రీనివాసరావు, వీరభద్రరావు, ఉమ పాల్గొన్నారు.

2,504 మందికి వ్యాక్సిన్ వేశాం

వైద్యాధికారి దుర్గా మహేశ్వరరావు

తణుకు : ఎంఆర్ వ్యాక్సిన్ పట్టణంలో మొత్తం 2,504 మంది పిల్లలకు వేశామని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ బి.దుర్గా మహేశ్వరరావు అన్నారు. సోమవారం తణుకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో తిరిగి విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. నారాయణ పబ్లిక్ స్కూలు, శశి ఇంగ్లీష్ మీడియం స్కూలు, గురజాడ కాన్వెంట్, శ్రీ విద్య స్కూలు, కిడ్స్ ఎవెన్యూ, నెంబర్ 15 విద్యార్థులకు వేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తణుకు : దాతల సేవలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిని సాధించాలని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. సోమవారం తణుకు మండలం దువ్వ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ మండల పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ వెంకట్రాయపురం ఆధ్వర్యంలో పర్సనాల్టీ డెవలప్‌మెంట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు డి.శ్రీనవాసశాస్త్రి, బూరుగుపల్లి రాజు, ఎస్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బ్యాంకుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

తణుకు అర్బన్ : బ్యాంకింగ్ రంగం పరిరక్షణ, బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ బ్యాంక్ యూనియన్ల ఆధ్వర్యంలో మంగళవారం జరగనున్న బ్యాంకుల దేశ వ్యాప్త సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా సమితి సంపూర్ణ మద్దతునిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల జాతీయ కరణ లక్ష్యాలకు విరుద్ధంగా పని చేస్తూ బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. బ్యాంకుల నుంచి కార్పొరేట్ సంస్థలు తీసుకున్న రుణాలు రికవరీ చేయాలన్నారు. రుణాలు ఎగువేసే సంస్థలపై కేసులు నమోదు చేయాలన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన బ్యాంకుల సమ్మె విజయవంతం చేయాలని కోరారు.

సోపానం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

తణుకు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగించుకోవాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో 2017-18 సంవత్సరానికి చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మెయిన్ బ్రాంచి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఓల్డ్ టౌన్ బ్రాంచిలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, తోట సూర్యనారాయణ, కలగర వెంకట కృష్ణ, షాహిదా బేగం, టి.చంద్రశేఖరరావు, బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు.

నేడు ఇంటర్వ్యూలు :

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్సుకు దరఖాస్తు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఆ పరిధిలోని దరఖాస్తుదారులు హాజరు కావాలని కోరారు.

24న రోటరీ క్లబ్‌లో సమావేశం


తణుకు అర్బన్ : రోటరీ క్లబ్ వత్సవాయి వెంకటరాజు సత్యవతి హెల్త్ అండ్ ఒకేషనల్ సర్వీస్ సెంటర్ హాల్లో ఈ నెల 24న సమావేశం జరుగునని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జీఎల్‌ఎన్ మూర్తి, ఎండీ లియాఖత్ అలీ తెలిపారు. సమావేశానికి ముఖ్యవక్తగా ఎండీ ముస్తాక్ విచ్చేసి సర్వమత సామరస్యం ద్వారా నవభారత నిర్మాణంపై మాట్లాడతారన్నారు.

ప్రతి ఒక్కరూ రుణ సదుపాయంతో యూనిట్లు స్థాపించాలి

ఇరగవరం : ప్రతీ ఒక్కరూ రుణ సదుపాయంతో యూనిట్లను తక్షణం స్థాపించాలని జడ్పీటీసీ చుక్కా సాయిబాబు, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్‌లకు సంబంధించి సుమారు 248 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్వ్యూలు బయోమెట్రిక్ ద్వారా హాజరు వేశామన్నారు. ప్రతీ ఒక్కరూ రుణం పొందడమే కాకుండా యూనిట్లు స్థాపించి తద్వారా ఆదాయం సమకూర్చుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ అనిల్‌కుమార్, వంక సోమచంద్రరావు, ఎంపీటీసీ కామన ఏడుకొండలు, కామన హనుమంతు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

◆ ఇరగవరం రైతులు ◆ నేడు వక్ఫ్ భూముల వేలం పాట ◆ వేలం ఆపాలని రైతుల వినతి



ఇరగవరంలో వక్ఫ్ భూములు

మండలంలో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములు ముఖ్యంగా ఇరగవరంలో ఉన్న భూములను మంగళవారం వేలం పాట వేయడానికి రెవెన్యూ కార్యాలయం సిద్ధపడింది. దీంతో ఆ భూముల్లో సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ భూమి తమదేనని రైతులు, కాదంటూ రెవెన్యూ యంత్రాంగం వారు వేలం పాటకు సిద్ధం కావడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. గత ఏడాది కొనుగోలు చేసిన రైతులు పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. మా సంగతి తేల్చాలని, ఏదో ఒక ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని రైతులు కోరుతున్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ న్యాయం చేయాలని లేకుంటే ఆందోళన చేపడతామని తెలియజేస్తున్నారు.

- ఇరగవరం


గ్రామస్థులకు భూములు వచ్చిన విధానం ఇలా...

ఇరగవరంలో వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఎకరాలు 33.67 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిని 1957లో అప్పటి ముస్లిం ఊరు ఖాళీ చేసి వెళ్లిపోతూ గ్రామంలోని కొంత మంది గ్రామస్థులకు అమ్మేసి వెళ్లిపోయారన్నారు. ఇక అప్పటినుంచి ఈ భూముల్లో రైతులు సాగు చేసుకుంటూ, మరికొందరు అమ్మకాలు కూడా చేశారు. వారి పేర్లపై భూముల రిజిస్ట్రేషన్‌తో పాటు అనంతరం మళ్లీ ఇద్దరు, ముగ్గురికి రిజిస్ట్రేషన్‌లు కూడా చేయించారు. ఈ భూములు అప్పటినుంచి చేతులు మారుతూ వస్తూ ఇప్పటికి సుమారు 33 మంది రైతులు పేర్లు మీద పట్టాదారు పాస్ బుక్‌లు యూనిక్ నెంబర్‌లతో ఉన్నాయి. దీంతో రైతులు ఈ భూమి తమదే అనుకుని మొదట్లో లక్ష, 2 లక్షల రూపాయలలో ఉన్న ఈ భూమి ధర ఏడాది కిందట రూ. 26 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు అమ్మకాలు, కొనుగోళ్లు చేశారు.

వేలం ఆపుతారని రైతుల ఎదురుచూపు..

ఈ వక్ఫ్ భూముల సమస్య ఏవిధంగా పరిష్కారం అవుతుందో వేచి చూడాలి. రైతులందరూ రెండు రోజులు కిందట కోర్టుకు వెళ్లి వేలంపాట ఆపాలని కోరారు. విచారణ స్వీకరించిన కోర్టు వారు మంగళవారానికి వాయిదా వేశారు. ఉదయం 11 గంటల సమయంలో వేయనున్నారు. వేలం నిర్వహించే లోపు వేలం ఆపాలని కోర్టు ఆర్డర్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

పంట రుణాలు ఎలా తీర్చాలి..



పదేళ్ల కిందట 68 సెంట్ల భూమిని 2 లక్షల 80 వేలుకు కొనుగోలు చేశాం. దీనిపై ఎస్‌బీఐ లోనూ, సొసైటీలోనూ రుణాలు తీసుకున్నా.. ఈ భూమి వేలం వేస్తామంటే రుణాలు ఎలా తీర్చాలో కూడా తెలియడం లేదు.

- ముచ్చర్ల వీరవెంకట నెలబాలుడు, రైతు

నాకున్నది ఈ భూమే.. నేనెలా బతకాలి..



ఎకరం భూమిని 30 ఏళ్ల కిందట లక్ష రూపాయలకు కొనుగోలు చేశా. అప్పటి నుంచి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నా. నా భార్య చనిపోయింది. నాకున్న ఆధారం ఈ ఎకరం భూమి. ఈ భూమిని తీసుకుంటే నేనెలా బతకాలి.

- గంటా గంగన్న, రైతు

అధికారుల ఆదేశాల మేరకు వేలం నిర్వహిస్తున్నాం



జిల్లా అధికారులు ఆదేశాల మేరకు భూమిని వేలం నిర్వహిస్తున్నాం. వక్ఫ్ బోర్డుకు సంబంధించి గుంటూరు నుంచి అధికారులు, స్థానిక అధికారుల సమక్షంలో వేలం నిర్వహిస్తాం. ప్రభుత్వ, ఇతర సంస్థలకు సంబంధించిన దేవాలయాల భూములు కొనుగోలు చేసేటపుడు రెవెన్యూ రికార్డులు పరిశీలించి కొనుగోలు చేయాలి. లేకపోతే ఇబ్బందులు తప్పవు

- జి.మమ్మి, తహసీల్దార్



బల్లిపాడు సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ సుధాకరరావు

నిర్ణీత మోతాదులోనే ఎరువులు వినియోగించాలి

శాస్త్రవేత్త డాక్టర్ జాకబ్

అత్తిలి : నిర్ణీత మోతాదులో ఎరువులను వినియోగించి యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల వరి సాగు లాభసాటిగా ఉంటుందని విశ్వవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ జాకబ్ అన్నారు. సోమవారం బల్లిపాడు గ్రామంలో రైతులకు ఆడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు అడిగిన పలు ప్రశ్నలను నివృత్తి చేశారు. కలుపు నివారణ, గుళికలు, చీడపీడల నివారణ, సస్యరక్షణలపై సందేహాలను నివృత్తి చేశారు. విలియమ్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ వరహాలు మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానంతో పాటు తమ సంస్థ అందిస్తున్న సేవలతో అధిక ఉత్పత్తులను సాధించవచ్చన్నారు.

అన్నదానం

అత్తిలి : అత్తిలి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో గెడ్డం రవితేజ, పెదపల్లి సత్యనారాయణ, పట్నాల నాగరాజు, పొన్నాడ వెంకటకృష్ణ, పోలంగి వైకుంఠరావు, వాసాబత్తుల సుబ్బారావు, పోలవరపు వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

సమాచారం

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్	102
మొబైల్ వైద్య సేవ	104
అంబులెన్స్	108
పోలీస్ స్టేషన్	100
ఫైర్ స్టేషన్	101
చైల్డ్ లైన్	1098
హైవే అంబులెన్స్	------

ఆహార పదార్థాలను కల్తీ చేస్తే చర్యలు తప్పవు

తహసీల్దార్ కనకరాజు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కనకరాజు

అత్తిలి : ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కనకరాజు తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆహార సలహా సంఘ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార సలహా సంఘ సభ్యులు తరచూ హోటల్స్, సినిమా హాల్స్, చౌక దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యాసర సరుకుల లభ్యత రిజిష్టర్ ప్రకారం చేస్తున్నారో లేదో తెలుసుకునే బాధ్యత కమిటీపై ఉందన్నారు. దీని ద్వారా బ్లాక్ మార్కెట్‌లో అనధికార నిల్వలు నియంత్రించవచ్చన్నారు. ఎంపీపీ కేతా సత్యనారాయణ మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌లలో కొలతలు తేడా ఉన్నట్టు పలువురు వినియోగదారులు తెలియజేస్తున్నారన్నారు. మండల కమిటీ ఆకస్మిక దాడులు నిర్వహించి తనిఖీలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, ఆహార కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అత్తిలిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధి రుణాలను సద్వినియోగించుకోవాలి

అత్తిలి : ఉపాధి రుణాలను సద్వినియోగించుకోవాలని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. సోమవారం అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పథకం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులు యూనిట్లను స్థాపించి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. బీసీలు 12, ఎస్సీలు 5, కాపులు 102 మంది హాజరయ్యారని, వీరిలో 32 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి, ఎంపీడీవో విజయరాజు, ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, సర్పంచ్ చిరకడం అప్పారావు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ కోట నాగేశ్వరరావు

గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

తేతలి సర్పంచ్ నాగేశ్వరరావు

తణుకు: అన్ని విధాలా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని సర్పంచ్ కోట నాగేశ్వరరావు అన్నారు. సోమవారం తేతలి గ్రామంలో ఆయన సొంత నిధులతో తేతలి-కొత్తపేట సెంటర్‌ను మూడు లక్షల వ్యయంతో జరుగుతున్న రింగురోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్‌ను సిమెంట్ రోడ్డుతో వెడల్పు చేయడం వల్ల మరింత ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పనులకు సహకరిస్తున్న ప్రజలకు అభినందనలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

నేడు ఎలుకల నిర్మూలన మందుల పంపిణీ

ఇరగవరం : మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎలుకల నిర్మూలన మందులు పంపిణీ చేస్తున్నట్టు ఏవో కరుటూరి రాజేంద్రప్రసాద్ అన్నారు. అయినపర్రు, ఓగిడి, అయితంపూడి, కె. ఇల్లిందలపర్రు, సూరంపూడి, గోటేరు, కత్తవపాడు, పొదలాడ, కొత్తపాడు, రేలంగి రైతులు ఆయా గ్రామ పంచాయతీల వద్ద తీసుకోవాలని తెలిపారు.

నేడు రైతు క్షేత్రాల్లో సమావేశం

ఇరగవరం : యర్రాయిచెరువు, కొత్తపాడు గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం 'చంద్రన్న రైతు క్షేత్రాలు' వద్ద సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. రైతులతో ప్రస్తుత పంటలు, వ్యవసాయలో వచ్చే ఒడిదుడుకులు, తెగుళ్ల నివారణపై సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

నలుగురు జూదరుల అరెస్టు

తణుకు : పేకాటాడుతున్న వారిపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ ఆదినారాయణ తెలిపారు. బ్యాంక్ కాలనీలోని ఖాళీ స్థలంలో పేకాటాడుతున్నారన్న సమాచారంతో దాడి చేశామన్నారు. వారి నుంచి 4 వేల 640 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

మీకోసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ మమ్మి

ఇరగవరం : మీకోసం కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, తహసీల్దార్ జి.మమ్మి అన్నారు. సోమవారం మీకోసం కార్యక్రమాన్ని ఇరగవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకోసంలో 19 దరఖాస్తులు రాగా 17 పింఛన్‌లు, అభయహస్తం-1, హౌసింగ్-1 వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



రైల్వే సమాచారం

రాజమండ్రి వైపు వెళ్ళే రైళ్ళ వివరాలు



నెంబర్	రైలు పేరు	ఎక్కడ వరకు	సమయం
12728	గోదావరి ఎక్స్	విశాఖ	00.42
12784	ఎసీ ఎక్స్	విశాఖ(7)	01.20
12740	గరీబ్‌రథ్	విశాఖ	03.15
18048	అమరావతి	హౌరా(1,3,5,6)	04.19
12738	గౌతమి	కాకినాడ	04.40
17487	తిరుమల	విశాఖ	05.00
18510	ఎక్స్‌ప్రెస్	విశాఖ(4,5,1)	05.15
12829	సూపర్ ఎక్స్	భువనేశ్వర్ (6)	05.35
22802	వీక్లీ ఎక్స్‌ప్రెస్	విశాఖ(7)	06.30
67300	ప్యాసింజర్	రాజమండ్రి	07.00
12718	రత్నాచల్	విశాఖ	07.24
12840	మెయిల్	హౌరా	08.00
18464	ప్రశాంతి	భువనేశ్వర్	08.15
12862	లింక్	విశాఖ	08.25
13352	బొకారొ	దన్‌బాద్/టాటానగర్	08.50
18190	లింక్	టాటానగర్ లింక్	08.50
18502	గాంధీధామ్	విశాఖ (2)	09.00
57225	ప్యాసింజర్	విశాఖ	10.54
12864	సూపర్‌ఫాస్ట్	హౌరా	11.01
17239	సింహాద్రి	విశాఖ	11.17
12804	స్వర్ణజయంతి	విశాఖ (1,4)	12.40
22416	ఏపీ ఎక్స్‌ప్రెస్	విశాఖ(2,4,6)	14.14
12806	జన్మభూమి	విశాఖ	15.00
57257	ప్యాసింజర్	కాకినాడపోర్టు	15.30
11019	కోణార్క్	భువనేశ్వర్	15.40
12842	కోరమండల్	హౌరా	16.40
17205	ఎక్స్‌ప్రెస్	కాకినాడ(1,3,5)	16.00
18646	ఈస్ట్‌కోస్ట్	హౌరా	18.16
57231	ప్యాసింజర్	కాకినాడ పోర్టు	19.25
67261	ప్యాసింజర్	రాజమండ్రి	20.45
12704	ఫలక్‌నుమా	హౌరా	23.01
57271	ప్యాసింజర్	రాయగడ	23.21

● బ్రాకెట్లలో ఉన్న సంఖ్యలకు సంబంధించి 1- సోమవారం, 2- మంగళవారం అలా.. 7- ఆదివారం అని చదువుకోవాలి

విజయవాడ వైపు వెళ్ళే రైళ్ళ వివరాలు

12739	గరీబ్‌రథ్	సికింద్రాబాద్	00.13
12703	ఫలక్‌నుమా	సికింద్రాబాద్	01.09
11020	కోణార్క్	ముంబయ్	02.33
67262	ప్యాసింజర్	విజయవాడ	04.43
57272	ప్యాసింజర్	విజయవాడ	05.00
57232	ఫాస్ట్ ప్యాసింజర్	విజయవాడ	07.11
17206	షిర్డీ ఎక్స్.	సాయినగర్(1,3,6)	07.58
12841	కోరమండల్	చెన్నై	08.16
18645	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్	08.54
12805	జన్మభూమి	సికింద్రాబాద్	09.56
57258	ప్యాసింజర్	తిరుపతి	10.23
17221	ఎల్‌టీటీ	ముంబైఎల్టీటీ(3,6)	10.30
17240	సింహాద్రి	గుంటూరు	11.31
22415	ఏపీ ఎక్స్.	న్యూఢిల్లీ(3,5,7)	11.42
12803	స్వర్ణజయంతి	నిజాముద్దీన్ (1,5)	11.55
22807	ఏసీ ఎక్స్.	చెన్నై(3,6)	12.12
18189	అలెప్పీ	అలప్పుజా	14.03
12863	సూపర్‌ఫాస్ట్	యశ్వంత్‌పూర్	14.30
57226	ప్యాసింజర్	విజయవాడ	14.43
12717	రత్నాచల్	విజయవాడ	16.19
18047	అమరావతి (2, 3, 5, 7)	వాస్కోడిగామ	16.29
18463	ప్రశాంతి	బెంగళూరు	16.58
17488	తిరుమల	తిరుపతి	18.05
12839	మెయిల్	చెన్నై	18.16
67299	ప్యాసింజర్	విజయవాడ	18.23
12861	లింక్	నిజాముద్దీన్	19.00
12727	గోదావరి	హైదరాబాద్	21.20
18501	గాంధీధామ్	గాంధీధామ్ (4)	21.30
12737	గౌతమి	సికింద్రాబాద్	22.24
22801	వీక్లీ ఎక్స్‌ప్రెస్	చెన్నై (5)	22.33
12783	ఎసీ ఎక్స్	సికింద్రాబాద్ (7)	22.35
12830	ఎస్ఎఫ్ ఎక్స్	చెన్నై (4)	23.06
18509	ఎక్స్‌ప్రెస్	నాందేడ్	23.20

- తాడేపల్లిగూడెం టౌన్

రోగుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ 'గట్టిం'

ఏరియా ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు



ఏరియా ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహిస్తున్న గట్టిం మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం టౌన్: ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కోసం దేవాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అనేక చర్యలు తీసుకున్నప్పటికీ కొందరు సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండడం ఆక్షేపణీయమని అభివృద్ధి కమిటీ చైర్మన్ గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గట్టిం మాట్లాడుతూ వైద్యుల కొరత లేకుండా అన్ని విభాగాలు ఉండాలన్న సంకల్పంతో చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఆస్పత్రిలో రక్తనిధిని ఉంచడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఆస్పత్రిలో నూతన పరికరాలను దాతల సహకారంతో ఏర్పాటుకు మంత్రి కృషి చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో చేకూరి బంగార్రాజు, అయినపత్తి శ్రీదేవి, డాక్టర్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'పేరిచర్ల ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం'

తాడేపల్లిగూడెం టౌన్ : పేరిచర్ల ఫౌండేషన్ పట్టణంలో స్ఫూర్తిదాయకమైన సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోందని మునిసిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు అన్నారు. స్థానిక 29వ వార్డు పేరిచర్ల ఫౌండేషన్ కార్యాలయంలో గణపతి నవ రాత్రుల నిర్వాహకులకు రూ. 25 వేలు విలువ చేసే చెక్కులను ఫౌండేషన్ అధినేత మురళీకృష్ణంరాజు ఫ్లోర్ లీడర్ నాగబాబు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాగబాబు మాట్లాడుతూ దైవిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించడంలో పేరిచర్ల చేస్తున్న సేవలను కొనియాడారు. పేరిచర్ల మురళీకృష్ణ మాట్లాడుతూ చవితి ఉత్సవాలు భారతీయ సంస్కృతికి ప్రతీకగా ఉందని, హైందవ ధర్మాన్ని కాపాడాలనే ఆశయంతో పనిచేస్తున్నట్టు వివరించారు. నిర్వాహకులు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో లంకలపల్లి మధుసూదన రావు, బాలబొమ్మల శ్రీనివాస్, అల్లూరి వేణు, సీహెచ్ ప్రసాదరాజు, వి.మురళీవర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఇన్‌చార్జి గాజుల వెంకయ్యనాయుడు

పార్టీ విజయానికి సమన్వయంతో పనిచేయాలి

తాడేపల్లిగూడెం టౌన్ : భారతీయ జనతాపార్టీ (బీజేపీ)ని బలోపేతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గాజుల వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు బాధ్యులు ముఖ్య కార్యకర్తలేనన్నారు. బూత్ స్థాయిలో ఉన్న ఓటర్లతో పరిచయం పెంచుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా బాధ్యత వహించాలన్నారు. ఇది పార్టీ బలోపేతానికి దోహదకారి అవుతాయన్నారు. కన్వీనర్ ఖండభట్టు శ్రీనివాసరాజు, అయినం బాలకృష్ణ, దత్తు ప్రసాద్, రామగాని సత్యనారాయణ, శ్రీరామ్, ఉండవల్లి రామకృష్ణ, చిక్కాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలు పెంచాలి : డీవైఈవో

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కంకణం కట్టుకోవాలని తాడేపల్లిగూడెం డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి కామర్సు నాగేశ్వరరావు పేర్కొన్నారు. సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కాన్ఫరెన్స్‌లో శిక్షణ తరగతులను డీవైఈవో పరిశీలించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సిలబస్ పూర్తిచేయడంతో పాటు విద్యార్థికి విషయ అవగాహన అయ్యిందో లేనిదో ముఖ్యంగా చూడాలని డీవైఈవో తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఏఎస్ఆర్ మూర్తి, కార్యదర్శి ఝాన్సీరాణి, పూర్వపు ఎంఈవో రామరాజు, సీఆర్పీ నాని తదితరులు పాల్గొన్నారు.

చవితి పందిళ్ళు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : కమిషనర్

తాడేపల్లిగూడెంటౌన్ : పట్టణ పరిధిలో వ్యక్తులు గానీ, సంస్థలు గానీ వినాయకచవితి పందిళ్ళు ఏర్పాటు చేయడానికి పట్టణ పురపాలక సంఘం నుంచి, పోలీసుశాఖ నుంచి అనుమతి తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ తెలిపారు. వినాయక మండపాలు రోడ్డు మార్జిన్‌లో వేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ఇది తమ దృష్టికి వచ్చిన కారణంగా ముందస్తుగా ఆయా కమిటీ సభ్యులను హెచ్చరిస్తున్నామని మంగళవారం పేర్కొన్నారు. అనుమతి లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు భవన్స్ విద్యార్థులు

తాడేపల్లిగూడెం రూరల్ : రాష్ట్రస్థాయి జూనియర్ బాల, బాలికల యోగా పోటీలకు పెదతాడేపల్లి భారతీయ విద్యాభవన్స్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రాజీవ్‌కుమార్ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు చిత్తూరు జిల్లా తిరుపతిలో నిర్వహించే ఈ పోటీలకు భవన్స్‌కు చెందిన ఎన్.లీలామాధవ్, ఎస్. భావన్, కె.రోహిత్‌వర్మ, కె.సాత్విక్‌చరణ్ ఎంపికైనట్టు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులను సంస్థ చైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, సంస్థ కమిటీ సభ్యులు గ్రంధిసాయిబాబా వరప్రసాద్, నున్నానాగేశ్వరరావు, పీఎస్ఎన్‌మూర్తి, పి.కృష్ణంరాజు, శివరామరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కరరావు, సత్యనారాయణరాజు, శ్రీనివాస్, మునేశ్వరరావు, నాగేంద్రబాబు, మణికుమార్, గంగాభవానీ, శ్రావణి, సాంబశివుడు, ఉపాధ్యాయులు అభినందించారు.



యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మహిళను దూషించిన యువకుడిపై కేసు

తాడేపల్లిగూడెం రూరల్ : మహిళను అసభ్యపదజాలంతో దూషించాడనే అభియోగంపై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. బాధితురాలు డీఎస్‌చెరువుకు చెందిన షేక్ ఫాతిమాబేగమ్ ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. ఫాతిమాబేగమ్ పెద్ద కుమార్తెను అదే ప్రాంతానికి చెందిన డొక్కుల రుద్రకుమార్ గతంలో వేధించేవాడు. దీనిపై పెద్దల మధ్య పంచాయితీ పెట్టి అతడిని గతంలో మందలించారు. ఈక్రమంలో కోపం పెంచుకున్న రుద్రకుమార్ పని కోసం వెళ్తున్న ఫాతిమాబేగంను సోమవారం అసభ్యపదజాలంతో దూషించాడని నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో పేర్కొంది. ఈమేరకు ఎస్ఐ సీహెచ్ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

తాడేపల్లిగూడెం టౌన్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గణితం, ఎంఎల్‌టీ (బయోకెమిస్ట్రీ లేక మైక్రో బయోలజీ) సబ్జెక్టులు బోధించేందుకు అధ్యాపకులు కావాలని కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పాఠ్యాంశాల్లో 50 శాతం మార్కులతో పోస్టుగ్రాడ్యుయేషన్‌లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. రిటైర్డ్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు కూడా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. జూనియర్ కాలేజీ పనిదినాల్లో కాలేజీ కార్యాలయంలో ఆగస్టు 24వ తేదీలోపు ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో తమను సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 93963 69308 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

జాతీయ సదస్సుకు విజిట్ అధ్యాపకులు

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యాభివృద్ధికి అవసరమైన పరిశోధనలను జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించినట్లైతే మెరుగైన, అవసరమైన ఎన్నో అంశాలు వెలుగులోకి వస్తాయని విజిట్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు పిలుపునిచ్చారు. యూజీసీ నిర్వహించే జాతీయ సదస్సుకు విజిట్ అధ్యాపకులు ఇద్దరు అర్హత సాధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ విజయవాడలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సృజనాత్మక సదస్సులో పాల్గొనేందుకు విజిట్ అధ్యాపకులు ఇద్దరు పరిశోధనా వ్యాసాలను సమర్పించనున్నారని వెల్లడించారు. ఎంబీఏ విభాగ అధిపతి ఆచార్య కేవీ సత్యప్రకాష్, అధ్యాపకుడు యం.వెంకట్ ఈ సదస్సులో పాల్గొంటారని వివరించారు.

25 నుంచి బీవీఆర్‌లో గణేశ్ ఉత్సవాలు

తాడేపల్లిగూడెం టౌన్ : స్థానిక బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు తెలిపారు. నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రతీరోజూ ఉదయం 8గంటలకు తిరిగి సాయంత్రం 6 గంటలకు సిద్ధివినాయకుడి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాత్రి 7గంటల నుంచి సాంస్కృతిక, అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



• ప్రమాదకరంగా గోతులు

ఆరుగొలను నుంచి దండగర్ర వెళ్ళేరోడ్డు దండగర్ర సమీపంలో గోతులమయంగా మారింది. రోడ్డంతా బాగుండి ఒకేచోట పెద్ద గోతులు ఏర్పడటంతో వాహనచోదకులు దానిని గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలకు రోడ్డుపై గోతుల్లో నీరు చేరడంతో మరింత ప్రమాదంగా మారింది. అధికారులు స్పందించి ఈ గోతులకు తక్షణం మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. **- తాడేపల్లిగూడెం రూరల్**

మండలానికి పది కిచెన్‌షెడ్లు : ఎంఈవో

తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు పది కిచెన్ షెడ్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎంఈవో వి.హనుమ తెలిపారు. గొల్లగూడెం, మారంపల్లి, ఆరుళ్ళ -1,2, నవాబు పాలెం ఎంపీపీఎస్, కృష్ణాయపాలెం, తాడేపల్లిగూడెంలోని రెల్లికాలనీ, జువ్వల పాలెం, జగన్నపేట, రామన్నగూడెం గ్రామాలకు మంజూరు కాగా ఒక్కొ కిచెన్‌షెడ్డుకు రూ.1.50 లక్షలు నిధులు విడుదలైయ్యాయని వాటిని మూడు నెలల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారని వివరించారు. ఈ కిచెన్‌షెడ్ల నిర్మాణాలను ఎస్ఎంసీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు సంయుక్తంగా పర్యవేక్షిం చనున్నారని తెలిపారు.

నేటి సమాచారం..

• ఎలుకల నిర్మూలన కార్యక్రమం

తాడేపల్లిగూడెం రూరల్ / పెంటపాడు : సామూహిక ఎలుకల నిర్మూలన కార్య క్రమం మండలంలోని అన్నిగ్రామాల్లో మంగళవారం ఉదయం నిర్వహించను న్నట్లు మండల వ్యవసాయఅధికారి బి.రా జారావు తెలిపారు. పెంటపాడు మండలం విపాడులో మంగళవారం మండలస్థాయిలో సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్ర మాన్ని ప్రారంభించనున్నట్టు ఏవో మోహన్ రావు తెలిపారు.

• మెగా జాబ్‌మేళా

తాడేపల్లి గూడెం మండల సమాఖ్య కార్యాలయం వద్ద మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఏపీఎం శ్రీనివాస్‌బాబు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో వివిధ వైద్యశాలలకు ఏఎన్ఎం పోస్టుల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలి పారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 2గంటల వరకు ఇంటర్వ్యూలు జరు గుతాయన్నారు. పూర్తి వివరాలకు 89859 06062 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	నక్షత్రం

వెనుబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ కనపర్చాలి

ఎంఈవో శ్రీనివాస్



శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

పెంటపాడు : చదువులో వెనుకపడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని ఎంఈవో శ్రీని వాస్ అన్నారు. 'మన టీవీ' ద్వారా విషయ నిపుణులచే నిర్వ హించబడుతున్న టెలీ కాన్ఫరెన్స్‌ను సోమవారం ఎంఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ చదువులో వెనుక బడిన విద్యార్థుల కోసం పాఠశాలల పనివే ళలకు ముందు ఒక గంట, పనివేళల తర్వాత మరొక గంట అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. జాతీయ స్థాయిలో వచ్చేనెల చివరివారంలో జరగబోయే నేషనల్ అచీ వ్‌మెంట్ సర్వే ద్వారా 3, 5, 8 తరగతుల విద్యార్థుల అభ్యాస నాస్థాయి పరిశీలించబడుతుందని ఉపాధ్యాయులు విద్యార్థు లందరిని సంసిద్ధం చేయాలని సూచించారు. తెలుగు, గణితం, పరిసరాల పరిజ్ఞానం సబ్జెక్ట్‌లపై పరిశీలన ఉంటుం దని, ఉపాధ్యాయులు మధ్యాహ్నభోజనం, బయోమెట్రిక్ అంశాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. పెంటపాడు, అలంపురం, దర్శిపర్రు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహిం చిన శిక్షణా కార్యక్రమానికి 85 మంది ఉపాధ్యాయులు హాజ రయ్యారని తెలిపారు. కార్యక్రమంలో మండల మానవత చైర్మన్ తాడేపల్లి మోహన్‌రావు, మానవత మాజీ అధ్యక్షుడు టి.పాల్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా రుణాలు మంజూరు : ఎంపీపీ

తాడేపల్లిగూడెం రూరల్ : పారదర్శకంగా రుణాలు మంజూరు చేస్తామని, ఎలాంటి ఒత్తిళ్ళు, రాజకీయ ప్రభావం ఉండదని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కాపు, బీసీ, ఎస్సీ, మైనార్టీ వికలాంగ కార్పొరేషన్‌లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పడాల, మారంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. పడాల పరిధిలో తాడేపల్లిగూడెం ఎస్‌బీహెచ్‌బ్యాంకు సిబ్బంది, మారంపల్లి పరిధిలో సెంట్రల్‌బ్యాంక్ అధికారులు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, ఉపసర్పంచ్ కామిశెట్టి ఉమాశంకర్, సరిపల్లి చిట్టిరాజు, నాయకులు మిద్దే కనకారావు, సరిపల్లె సూర్యనారాయణరాజు, ఎంపీటీసీ కామిశెట్టి జయలక్ష్మి, మిద్దే కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో 220 మంది హాజరు

పెంటపాడు : ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పెంటపాడు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన ఇంటర్వ్యూలు నిర్వ హించారు. మండలం నుంచి 220 మంది లబ్ధిదారులు హాజ రైనట్టు ఎంపీడీవో మల్లికార్జునరావు తెలిపారు. ఎంపీపీ పెద పోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, ఎస్‌బీఐ మేనేజర్ మధుసూదనరావు, ఈవోపీఆర్డీ ఎస్వీ రమణరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు దాసరి కృష్ణవేణి, దత్తు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పెంటపాడులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో మల్లికార్జునరావు, బ్యాంక్ మేనేజర్ మధుసూదనరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దొరబాబు

రేషన్ డీలర్‌లలో బాధ్యత పెరగాలి

ఎంపీపీ దొరబాబు

తాడేపల్లిగూడెం రూరల్ : రేషన్ డీలర్‌లలో బాధ్యత పెరగాలని అప్పుడే ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆహార సలహా మండలి సమావేశంలో ఆయన ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగదురహిత విధానం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడు తున్నారని పాత పద్ధతిలో నగదుకు రేషన్ ఇవ్వాలన్నారు. రేషన్ డీలర్‌లు తక్కువ మంది రావడంపై ఆయన అసంతృ ప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్ పాశం నాగమణి మాట్లా డుతూ కొత్తగా రేషన్‌కార్డులు పొందిన వారి తల్లిదండ్రుల కార్డుల నుంచి వారి పేర్లు తొలగించాలని, రేషన్ కార్డు పొం దిన వారు ఆరోగ్యశ్రీలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ రామాంజనేయ శర్మ, సలహా మండలి సభ్యులు ఎస్వీ రంగారావు, దుర్గారా మచంద్రరావు, కొండపల్లి నగేష్, టీపీవీవీఎస్ఎన్ మూర్తి, జవ్వాది నాగభూషణం, బేతు గంగయ్య, ముత్యా రామారావు, డీటీ ఎంవీ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

పెంటపాడు : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లను సద్వినియోగించుకుని ఆర్థికంగా రాణించాలని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అన్నా రు. పెంటపాడు మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని మౌంజిపాడుకు చెందిన కాపు కార్పొరేషన్ లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న, మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవే రుస్తున్నారన్నారు. అనంతరం రుణాలు మంజూరైన లబ్ధిదా రులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి దాసరి కృష్ణవేణి, మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కు మార్, టీడీపీ జిల్లా కార్యదర్శి పాలూరి బాస్కరరావు, మండ ల బీజేపీ ప్రధాన కార్యదర్శి దత్తుప్రసాద్ తదితరులు పాల్గొ న్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు

• మీకోసంలో ఐదు వినతులు

తాడేపల్లిగూడెం రూరల్ : మీకోసంలో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి తగిన న్యాయం చేస్తామని తహసీ ల్దార్ పాశం నాగమణి పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో ఐదు దరఖా స్తులు వచ్చినట్టు ఆమె తెలిపారు. ఆరుళ్ళకు చెందిన కర్రి వెంకటేశ్వరరావు ఎర్రకాల్వ గట్టుపై గల స్థలంలో పచ్చగడ్డిని పెంచుకుని పశువుల కోసం కోసుకునేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకోగా, దండగర్రకు చెందిన పత్తి అనిత, గాలిదేవర గాయత్రీ, రావి వెంకట దుర్గ పోసమ్మ, కోట సాయిలక్ష్మీలు తమకు ఇంటి స్థలం మంజూరు చేయాల ని దరఖాస్తు చేసుకున్నారు. ఈవోపీఆర్డీ రవికుమార్, ఎంపీడీ వో కార్యాలయ సూపరిం టెండెంట్ రవి ప్రకాష్, హౌసింగ్ ఏఈ రాంబాబు, ఏపీఎం శ్రీనివాస్‌బాబు, ఏపీవో ప్రసాద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

• మొక్కల పెంపకంతో ఆహ్లాదం

తాడేపల్లిగూడెం రూరల్ : గ్రామాల్లో రోడ్డుపక్కన మొక్క లు నాటితే వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో పాటు గ్రామానికి ఆదాయం పెరుగుతుందని సర్పంచ్ కౌలూరి పరిమళ పేర్కొన్నారు. మాధవరంలో ప్రధాన రహదారి వెం బడి కొబ్బరి, నీడనిచ్చే మొక్కలు నాటారు. ఎంపీటీసీలు మాదాసు వరలక్ష్మీ, పసల వెంకటలక్ష్మీ, మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి చుక్కయ్య, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జేఏసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో... కుంచనపల్లిలో సర్పంచ్ జువ్వల మణికుమారి ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు గార్డులను ఏ ర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోనాల మురళీ మోహన్, గ్రామ నాయకుడు జువ్వల వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, కార్యదర్శి ఏవీ రామరాజు పాల్గొన్నారు.

• చంద్రన్న వ్యవసాయ క్షేత్రం పరిశీలన

పెంటపాడు : వ్యవసాయాధికారుల సూచనలు, సల హాలు పాటించి రైతులు తక్కువ పెట్టుబడులతో మెరుగైన ఫలితాలు సాధించాలని వ్యవసాయాధికారి జి.మోహన్‌రావు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండలం లోని మీనవల్లూరు చంద్రన్న క్షేత్రాన్ని పరిశీలించి, రైతులకు అవగాహనా సమావేశాన్ని సర్పంచ్ ఖండవల్లి శమంతక మణి అధ్యక్షతన నిర్వహించారు. ఏఈవో గణేష్, ఎంపీఈవో ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.4.39 కోట్లు వడ్డీ లేని రుణాలు

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు బంధు పథకం ద్వారా రైతులకు రూ.4.39 కోట్లు వడ్డీలేని రుణాలు ఇచ్చామని ఏఎంసీ చైర్మన్ పాతూరి రామ్‌ప్రసాద్‌చౌదరి సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ రుణాల్లో ఇప్పటికే 74 మంది రైతులు రూ.1.52 కోట్లు తిరిగి చెల్లించారన్నారు. నిల్వ చేసుకున్న పంటను అ మ్ముకున్న నేపథ్యంలో మార్కెట్ కమిటీ ఫీజుగా, ఇన్సూ రెన్స్‌గా సుమారు రూ.3లక్షలు మార్కెట్‌కు ఆదాయం వచ్చిందన్నారు.



ఉమామహేశ్వరంలో అంగన్‌వాడీ చిన్నారులకు టూత్‌పేస్టులు, బ్రెష్‌లు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ పాతూరి

• దంత సంరక్షణపై అవగాహన

పెంటపాడు : దంత సంరక్షణ పట్ల పిల్లలకు బాల్యం నుంచి అవగాహన కల్పించాలని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి అన్నారు. ఉమామహేశ్వరంలో సోమ వారం అంగన్‌వాడీ కేంద్రంలో కోల్గేట్ కంపెనీ, ఎన్‌టీఆర్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో విద్యార్థులకు టూత్ పేస్టులు, బ్రెష్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దు కూరి రామకృష్ణ, ఎంపీటీసీ మద్దుకూరి నాగేశ్వరరావు (అ బ్బులు), ఉపసర్పంచ్ వెలగలేటి వెంకటేశులు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మద్దుకూరి వెంకటసుబ్బారావు, నలమాటి బుజ్జి, కోడూరి మంగరాజు, కొండ్రెడ్డి ఆనందరావు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు...



గోతులమయంగా మారిన గొల్లలకోడేరు- పాలకోడేరు రహదారి

పాలకోడేరు : ఏ ప్రాంతంలో చూసినా రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. గతంతో పోలిస్తే వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగింది. అయితే రహదారులు పరిస్థితి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ఏ రహదారి చూసినా గోతులమయంగా దర్శనమిస్తున్నాయి. వీటి పై ప్రయాణాలు చేయాలంటేనే నరకం కనిపిస్తోంది. రాత్రి సమయాల్లో అయితే మరీ ఇబ్బంది పడుతున్నారు. ఏ గోతిలో పడి గాయాలపాలవుతామో అన్నట్టుగా ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. గొల్లలకోడేరు నుంచి కొండేపూడి శివారు వరకు రహదారులు ఎక్కడ పడితే అక్కడ గోతులు పడి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అదే విధంగా గొల్లలకోడేరు నుంచి భీమవరం వెళ్ళే రహదారి సైతం పూర్తిగా పాడైపోయింది. కొన్నిచోట్ల రహదారి దిగబడింది. మరికొన్నిచోట్ల గోతులు పడ్డాయి. అయితే ఈ గోతులను ఆర్ అండ్ బీ అధికారులు ఎర్ర కంకర, నల్లమెటల్‌తో పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే రెండు రోజులుగా కురిసిన వర్షానికి మళ్ళీ పరిస్థితి మొదటికొచ్చింది. కోట్ల రూపాయలు వెచ్చించి రహదారులు నిర్మిస్తున్నా అవి కొద్ది నెలలకే పాడైపోవడంతో ఇదేం దారుణమని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నాణ్యతతో పనులు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

పబ్లిక్ సర్వెంట్



అనుమతి లేకుండా చెరువులు తవ్వితే కఠినచర్యలు

ఎం.వి. తిలక్,
తహసీల్దార్, కాళ్ళ

చేపల చెరువులకు అనుమతి పొంది రొయ్యల సాగు చేయడం చట్టవిరుద్ధం. రొయ్యల సాగు చేసేందుకు ఉప్పునీటి కోసం బోర్లు వేయాలంటే అనుమతి పొందాల్సిందే. ఏపీ వాల్టా యాక్ట్ ప్రకారం బోరు మంజూరుకు తహసీల్ధార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. నిర్ణీత రుసుము, చలానా రూపంలో చెల్లించి అనుమతి పొందాలి. ఆ తరువాతే బోర్లు తవ్వకం చేపట్టాలి. అనధికారికంగా రొయ్యల చెరువుల్లో ఉప్పునీటి బోర్లు తవ్వితే చర్యలు తీసుకుంటాం. ఆక్వారైతులు ఈ విషయాన్ని అవగాహన చేసుకోవాలి. చేపలు, రొయ్యల చెరువులు తవ్వకం వల్ల జలకాలుష్యం ఏర్పడుతుందన్న ఆరోపణలు రైతుల నుంచి వస్తున్న నేపథ్యంలో చెరువులు తవ్వుకున్న సంబంధిత రైతులు ప్రభుత్వం అనుసరించిన జీవోలను తప్పనిసరిగా పాటించాలి.

● కాళ్ళ



గరగపర్రులో కరపత్రాలను విడుదల చేస్తున్న దళిత నాయకుడు చింతపల్లి గురుప్రసాద్

సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

పాలకోడేరు : సంచార జాతులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేంత వరకు పోరాటాలు సాగిస్తామని దళిత నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ అన్నారు. సంచార జాతుల పరిరక్షణ కోసం ఈనెల 31న పాలకొల్లులో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా గరగపర్రులో కరపత్రాలను దళిత నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుప్రసాద్ మాట్లాడుతూ సంచారజాతులకు రిజర్వేషన్ లేకపోవడంతో వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా దళితులు, గిరిజనులు, వెనుకబడిన జాతుల వారందరూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరూ సమస్యలను పరిష్కరించే దిశగానే ఈ సమావేశాన్ని పాలకొల్లులో ఏర్పాటు చేశామన్నారు. ప్రతీఒక్కరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కరపత్రాలు ఆవిష్కరణలో ఎరిచర్ల రాజేష్, కన్వీనర్ చెరబండ రాజు, ప్రధాన కార్యదర్శి కుంచినపల్లి సాల్మన్, దొండపాటి మార్తమ్మ, దత్తల మార్కు, పాలపర్తి సౌభాగ్యవతి, పెండ్ర వీరన్న, పెండ్ర ప్రసాద్ ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏఎస్ఆర్‌నగర్ వాసులు

పట్టాలు అందించి ఆదుకోవాలి

పాలకోడేరు : పాలకోడేరు శివారు ఏఎస్ఆర్ నగర్‌లో నివసిస్తున్న ప్రజలందరికీ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలంటూ ఆ ప్రాంతవాసులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద కొంతసేపు ఆందోళనకు దిగారు. ఏఎస్ఆర్ నగర్‌లో సుమారు 30 ఏళ్లుగా కొన్ని కుటుంబాలు చిన్నచిన్న ఇళ్ళు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే తమకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలంటూ గతంలోనే మండలస్థాయి అధికారులకు, జిల్లాస్థాయి అధికారులకు మొర పెట్టుకున్నారు. కాగా సోమవారం మరోసారి తహసీల్దార్‌కు విన్నవించేందుకు కార్యాలయానికి వచ్చారు. తహసీల్దార్ గంజి రత్నమణి వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారు తహసీల్దార్‌కు అందించారు.



కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

కాళ్ళ : బీసీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు పొందగోరే లబ్ధిదారులకు సోమవారం నాడు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోమటిగుంట గ్రామస్థులు 40మంది రుణాల కోసం దరఖాస్తు చేశారు. పెదపుల్లేరు ఆంధ్రాబ్యాంకు పరిధిలో ఉన్న కోమటిగుంట గ్రామం నుంచి లబ్ధిదారులు విచ్చేశారు. వారికి ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, బ్యాంకు మేనేజర్ ఏ హరికృష్ణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాళ్ళ ఎస్‌బీఐ బ్యాంకు పరిధిలో ఈనెల 22వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ ఇంటర్వ్యూలకు ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ లబ్ధిదారులు 128మంది హాజరు కావాలని ఎంపీడీవో శివప్రసాద్‌యాదవ్ తెలిపారు.



నరసాపురం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గరగపర్రు దళితులు.

గరగపర్రు దళితుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి...

పాలకోడేరు : సామాజిక బహిష్కరణకు గురైన గరగపర్రు దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ అన్నారు. గరగపర్రు దళితుల సమస్యల పై సోమవారం నరసాపురం సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీకి గుమ్మాపు, గరగపర్రు దళిత నాయకులు సిరింగల వెంకటరత్నం, బీజేపీ దళిత నాయకుడు కోరం ముసలయ్య, కర్త్తాక ఏసు, సత్యాల విజయకుమార్, జయరాజు, అలుగు రత్నంరాజు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు సబ్‌కలెక్టర్‌తో మాట్లాడుతూ గ్రామంలో ఇంకా మిగిలిపోయిన వారికి ప్రభుత్వం అందించవలసిన పరిహారాన్ని త్వరితగతిన అందించేలా చూడాలన్నారు. అదే విధంగా గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పింఛన్లు, ఉపాధి అవకాశాలు, తదితర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రాయితీలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.

ఉండిలో రేపు పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశం

కాళ్ళ : ఉండి తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నాడు కాళ్ళ మండల పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని తహసీల్దార్ ఎంవీ తిలక్ తెలిపారు. పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ చైర్మన్‌గా సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ ఈ సమావేశానికి విచ్చేస్తారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు ఈ సమావేశం ఉంటుందన్నారు. పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు హాజరు కావాలని కోరారు.

మీ కోసంలో వినతుల వెల్లువ

పాలకోడేరు : పాలకోడేరు తహసీల్ధార్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో మొత్తం 37ఫిర్యాదులు అందాయని ఎంపిడివో వెంకటరత్నం తెలిపారు. ఈ ఫిర్యాదుల్లో భాగంగా ఎంపిడివోకు సంబంధించి 18, తహసీల్ధార్‌కు 15, ఆర్ అండ్ బి ఏఇకి ఒకటి, ఇవోపిఆర్‌డి ఒకటి, వ్యవసాయాధికారికి ఒకటి, పాలకోడేరు స్టేషన్ ఆఫీసర్‌కు ఒకటి ఫిర్యాదులు అందాయన్నారు.

కాళ్లలో స్పందన అంతంత మాత్రం

కాళ్ళ : కాళ్ళ గ్రామంలో అగ్గిరాయి కాలువలోకి రొయ్యల చెరువుల్లోని కలుషిత నీరు వస్తోందని వరి రైతులు మీ కోసంలో ఫిర్యాదు చేశారు. కాళ్ళ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసంలో ఈ ఫిర్యాదు వచ్చింది. గతంలో ఇదే విషయాన్ని మీ కోసంలో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు తహసీల్దార్ ఎంవీ తిలక్‌కు వివరించారు. రొయ్యల చెరువుల వద్ద అనధికారికంగా ఉప్పునీటి బోర్లు వేసి కలుషిత నీరు వదులుతున్నారన్న విషయాన్ని జిల్లా స్థాయి కమిటీకి పంపుతానని మత్స్యశాఖాధికారి(ఎఫ్‌డివో) తెలిపారని ఆయన తెలిపారు.

25 నుంచి కల్యాణోత్సవాలు



విజయగణపతి

కాళ్ళ : విజయాన్ని చేకూర్చే విజయగణపతి 54వ వార్షికమహోత్సవాలు ఈనెల 25 నుంచి 1వ తేదీ వరకు జక్కరం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. జక్కరం గ్రామంలో దాతల సహకారంతో విజయగణపతి ఆలయం నిర్మించామన్నారు. దాతల సహకారంతో ఆలయంలో వినాయకుడు, అర్ధనారీశ్వరుడు, కుమారస్వామి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని, వాటికి రంగులు వేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆలయంలో వినాయకుని ఉత్సవ విగ్రహం 50ఏళ్ళ నాటిదన్నారు. తొలుత ఆలయంలోకి ప్రవేశించిన తరువాత ఉత్సవ వినాయక విగ్రహాన్ని పూజించిన తరువాత శిలా విగ్రహం వినాయకునికి పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈనెల 25న శుక్రవారం నాడు కలశస్థాపన నిర్వహిస్తామన్నారు. కూనపరాజు రామజోగి జగన్నాథ వరప్రసాదరాజు దంపతులచే స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, 26న స్వామికి పూజా కార్యక్రమాలతో పాటు 54 హోమగుండాలతో శ్రీలక్ష్మిగణపతి హోమం నిర్వహిస్తామన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఆనందోబ్రహ్మ
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	మాయా మాల్

రేపు మెగా కంటి వైద్య శిబిరం

ఉండి: ఉండిలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు హరినాథ్‌రాజు, కాగిత మహంకాళి తెలిపారు. పాలకొల్లు రాజావల్లి రాధారమణి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈవైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఉండిలోని శ్రీ కూనపరాజు సీతమ్మ లయన్స్ ఆడిటోరియంలో ఈ శిబిరం జరుగుతుందని, ఉదయం 10గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఉండి మార్కెట్‌యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేస్తున్న ఈ శిబిరంలో కంటిచూపు, శుక్లాలకు సంబంధించి పరీక్షలు చేస్తారని, పేదవారికి ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు



నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు

కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

రోడ్డు వేయండి మహాప్రభో..!


రహదారిని చూపిస్తున్న కాలనీ వాసులు

సిద్దాపురం(ఆకివీడురూరల్) : మా వీధికి రోడ్డు వేయలేదు... నిత్యం బురదలోనే నడుస్తున్నాం. చీకటి పడిందా బయటకు రాలేం. వర్షం పడిందా బయట అడుగు పెట్టాలంటే భయం. వృద్ధులు పిల్లలు బయటకు రాలేక ఇంట్లో ఉండలేక నానా యాతన పడుతున్నారు. వీధిలోకి కూరగాయలు, పాలు ఇతర సామాగ్రి అమ్మేవాళ్ళు సైతం రావడం లేదని సిద్ధాపురం గ్రామంలోని గొట్టుముక్కల వారి వీధిలో నివసిస్తున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఏడేళ్ల క్రితం పంచాయితీకి వీధిని అప్ప గించామని, ఇప్పటిదాకా రహదారి నిర్మించిన దాఖలాలు లేవని వాపోతున్నారు. వీధి అంతా వాన నీటితో నిండిపోయి బురదమయంగా మారి గడ్డి పెరిగిపోయిందని, పాములు, క్రిమి కీటకాలు తిరు గుతున్నాయని నిత్యం ప్రాణ భయంతో జీవిస్తు న్నా మని చెపుతున్నారు. సమీపంలోని ప్రభుత్వ పాఠ శా లకు విద్యార్థులు వెళ్ళాలంటే చుట్టు తిరిగి వెళుతు న్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశానానికి వె ళ్ళాలంటే ఈ దారి వదిలి చుట్టూ తిరిగి వెళుతున్నా మని, పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి కాళ్ళరిగాయి కాని పట్టించుకున్నవాళ్ళు లేరని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ వారు తమను ప్రజలుగా గుర్తించడం లేదని, కనీసం వీధిలైట్లు కూడా లేవని ఆ ప్రాంత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే పరిశుభ్రతకు అందరూ సహకరించాలి


రైల్వే స్టేషన్ ప్రాంగణంలో శుభ్రతను పరిశీలిస్తున్న విజయవాడ రైల్వేశాఖ అసిస్టెంట్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ షానవాజ్‌ఖాన్

ఆకివీడు: ప్రయాణికులంతా రైల్వే స్టేషన్లు, బోగీలను తమ స్వంత ఇళ్ళుగా భావించి పరిశుభ్రంగా ఉంచాలని విజయవాడ రైల్వేశాఖ అసిస్టెంట్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ పి.షాన్‌వాజ్‌ఖాన్ అన్నారు. భారత రైల్వేశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 31 వరకు జరిగే రైల్వే స్వచ్ఛతా పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణం, నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ బోగీలో శానిటేషన్ సిబ్బందితో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షాన్‌వాజ్‌ఖాన్ మాట్లాడుతూ రైల్వే శాఖ పరిశుభ్రత కోసం ఏటా కోట్లాది రూపాయలు వ్యయం చేస్తోందని, ప్రయాణికులు కూడా పరిశుభ్రత పాటించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ జేఎస్ నందన్, స్టేషన్ మేనేజర్ ఎంపీ.గురవయ్య, గూడ్స్ చీఫ్ సూపర్‌వైజర్ రత్నకుమార్ ఉన్నారు.

నంద్యాలలో ఎమ్మెల్యే శివ విస్తృత ప్రచారం


నంద్యాల టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డితో ఎమ్మెల్యే శివ

ఉండి: నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోరుతూ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు నంద్యాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. నంద్యాలలో పలు వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని, ఎన్నికల క్యాంపును నిర్వహించినట్లు ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు. ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు.

నేడు బ్యాంకుల సమ్మెను జయప్రదం చేయాలి

ఆకివీడు: దేశవ్యాప్త బ్యాంకుల సమ్మె మంగళవారం జయప్రదం చేయాలని ఎస్‌బీఐ ఆకివీడు శాఖ కారర్యదర్శి ఐ.రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక బ్యాంకు ఆవరణలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు మద్దతు తెలుపుతూ సీఐటీయూ మండల కార్యదర్శి తవిటినాయుడు మాట్లాడారు. ప్రజా వ్యతిరేక బ్యాంకు విధానాలు విడనాడాలన్నారు. కార్పొరేటు రుణాలు రద్దు చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. బ్యాంకులు కస్టమర్ చార్జీలను తగ్గించాలన్నారు. మొండి బకాయిలు వసూలు చేయాలన్నారు. బ్యాంకుకు చెల్లించని బకాయిలను జప్తు చేసి వసూలు చేయాలన్నారు. బ్యాంకు బోర్డు బ్యూరోను రద్దు చేయాలని, అన్ని బ్యాంకుల విభాగాల్లో శాఖల్లోను ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. బ్యాంకుల విలీనాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు, సీఐటీయూ మండల అధ్యక్షుడు పెంకి అప్పారావు, షేక్ వలీ తదితరులు ఉన్నారు.

ఉత్సవాలకు సిద్ధమవుతున్న వినాయక విగ్రహాలు


అమ్మకానికి సిద్ధంగా ఉంచిన గణపతి విగ్రహాలు

ఆకివీడు: వినాయకుడు సకలదేవతా గణాలకు అధిపతి. ప్రథమంగా పూజలందుకునేవాడు. విజయాలను- విద్యలనూ-జ్ఞానాన్నీ ప్రసాదించే దేవుడు.. హిందూ సంప్రదాయంలో శైవం-వైష్ణవం- శాక్తేయం ఇలా ఏ ఆచారంలోనైనా ముందుగా వినాయకుని ప్రార్థన, పూజ తప్పనిసరి. ఇక తెలుగువారి పండుగల్లో వినాయక చవితి ముఖ్యమైన పండుగ. ఇళ్లలోనే కాకుండా వాడవాడలా మండపాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నెల 25న వినాయక చవితి కావడంతో ప్రధాన సెంటర్లలో గణపతి విగ్రహాలను అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. వివిధ డిజైన్లలో రూపొందించిన విగ్రహాలు భక్తులను ఆకర్షించే విధంగా ఉన్నాయి. అయితే పర్యావరణ రక్షణ కోసం మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని, విగ్రహం సైజు కాకుండా.. ఎంత భక్తితో చేశామన్నదే ముఖ్యమని గుర్తించాలని పలువురు సూచిస్తున్నారు.-

బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శిగా చల్లా సాయి

ఉండి: బ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉండికి చెందిన చల్లా సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం తాడేపల్లిగూడెంలో గాయత్రి కల్యాణమండపంలో జిల్లా బ్రాహ్మణుల సమావేశం జరిగిందన్నారు. సమావేశంలో చల్లా సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం కృషిచేస్తానని తెలిపారు. ఎంతో మంది పేద బ్రాహ్మణులున్నారని వారికోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. బ్రాహ్మణ విద్యార్థులకు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రావలసిన స్కాలర్‌షిప్స్ కోసం కృషిచేస్తానన్నారు. సంఘం కార్యదర్శిగా ఎన్నికైన సాయిని ఉండి వేదవిజ్ఞానపరిషత్ చైర్మన్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు అభినందించారు.

రేడియో పాఠాలు ప్రారంభం

ఉండి : విందాం నేర్చుకొందాం కార్యక్రమం సోమవారం మండలంలోని పలు పాఠశాలల్లో ప్రారంభమైంది. ప్రభుత్వం ప్రత్యేకంగా రేడియో పాఠాలను తెరమీదకు తీసుకొచ్చిన నేపథ్యంలో మండలంలోని పలుగ్రామాల్లో ఈ రేడియో పాఠాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వినిపించారు.

రహదారి మరమ్మతుల పరిశీలన

ఉండి: మహదేవపట్నంలో రహదారి మరమ్మతుల పనులను చేపట్టారు. సోమవారం గ్రామంలో పలుచోట్ల రహదారులకు సంబంధించి గోతులు పడడంతో వాన నీరు చేరి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో సర్పంచ్ జుత్తుగ శ్రీను గోతులను తక్షణమే పూడ్చివేయాలని సిబ్బందికి సూచించారు. దాంతో గ్రామంలో పలుచోట్ల దెబ్బతిన్న రహదారి గోతులను బ్రిక్స్ చిప్స్‌తో పూడ్చివేయించారు. జరుగుతున్న పనులను సర్పంచ్ దగ్గరుండి పరిశీలించారు.

కొనసాగుతున్న నిరసనలు

ఆకివీడు : బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు రిజర్వేషన్‌లు అమలు చేయాలని రాధా-రంగ మిత్రమండలి సభ్యులు అన్నారు. ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా సోమవారం స్థానిక రంగా విగ్రహం దగ్గర ఇరవై ఏడోరోజు మోకాళ్ళపై నిలబడి కాపునాయకులు నల్లజెండాలతో నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో కేశిరెడ్డి చిన్ని, నిమ్మల ద్వారకా, సుబ్బారావు, నాగేంద్ర, ఎర్రసాయి, సత్తినేటి మణికంఠ, చుండూరి బాబి, వెంకట రత్నంనాయుడు, తలారి రవి, రాము, పుప్పాల టంకూ ఉన్నారు.


ఐఐఐటీకి ఎంపికైన విద్యార్థి సుస్మితను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరి

ఐఐఐటీకి విద్యార్థిని ఎంపిక

ఆకివీడు : ఆకివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఐఐఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాకర్ల రాజరాజేశ్వరి తెలిపారు. 2016-17 సంవత్సరంలో పదవతరగతి పరీక్షలో 9.5 జీపీఏ సాధించిన కె.సుస్మితకు నూజివీడులో సీటు వచ్చిందన్నారు. ఈ నెల 23న సుస్మిత అక్కడ జాయిన్ కావాల్సి ఉందన్నారు. సోమవారం రాజేశ్వరి ఉపాధ్యాయులతో కలిసి సుస్మితను అభినందించారు. వసుధా పౌండేషన్ తరపున విద్యార్థినికి ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భమిడిపాటి సూర్యభాస్కరరావు, జి.రాధాకృష్ణమూర్తి, గోపి, రవివర్మ, సతీష్‌కుమార్, రామకృష్ణ, వసుధ పౌండేషన్ సభ్యుడు పిన్నమరాజు గోపాలరాజు ఉన్నారు.

విద్యాబోధన పద్ధతులపై అవగాహన

భీమడోలు : ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన పద్ధతులపై మండలంలోని ఉపాధ్యాయులకు సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఆర్‌సి భవనంలో ఎంఈవో జయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాస్థాయి విద్యాశాఖాధికారులు టెలికాన్ఫరెన్సు ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పాఠ్యాంశాలు వినడం, రాయడం, మాట్లాడడం, చదవడం వంటి విషయాల్లో ఉపాధ్యాయులు ఇచ్చే తర్ఫీదులో పలు మెళకువలను పాటించాలని టెలికాన్ఫరెన్సులో వివరించారు. తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు పాఠ్యాంశాలపై ఈ అవగాహన నిర్వహించారు.

పబ్లిక్ సర్వెంట్



వారానికి మూడుసార్లు భోజనంలో గుడ్లు ఉండాలి

వంగపండు నరసింహమూర్తి, ఎంఈవో

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వారానికి తప్పనిసరిగా మూడుసార్లు కోడిగుడ్లు వేయాలి. పాఠశాలలో బడితోట నిర్వహణ చేసి పోషకాలతో కూడిన ఆకుకూరలను విద్యార్థులకు వండి వడ్డించాలి. ఉపాధ్యాయులు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదుచేయాలి. వెనుకపడిన విద్యార్థుల కోసం ప్రతీరోజూ 100 రోజుల పాటు సవరణాత్మక బోధన కార్యక్రమాన్ని అమలుచేస్తున్నాం.

● నిడమర్రు

మోటార్ సైక్లిస్టుకు గాయాలు

భీమడోలు : గుండుగొలను రాష్ట్ర రహదారిపై మోటార్ సైక్లిస్టుకు గాయాలు అయ్యాయి. ఏలూరు నుంచి భీమడోలు వైపు వస్తున్న భీమడోలు ఇందిరాకాలనీకి చెందిన మండెళ్ళ సుబ్రహ్మణ్యం నడుపుతున్న మోటార్‌సైకిల్‌కు అడ్డుగా పాఠశాల విద్యార్థులు రావడంతో పిల్లలను తప్పించబోయి రోడ్డుపై పడ్డాడు. ప్రమాదంలో సుబ్రహ్మణ్యంకు తీవ్రగాయాలు అయ్యాయి.

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	నేనే రాజు నేనే మంత్రి

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక

అభివృద్ధి పనులు పరిశీలన



కురెళ్ళగూడెంలో సీసీ రోడ్ల పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

భీమడోలు :మండలంలోని కురెళ్ళగూడెం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు సోమవారం పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులు ఎమ్మెల్యే పరిశీలించి నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. అలాగే రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు కూడా నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం భీమడోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఆహారసలహామండలి సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఎంపీపీ రామతులసమ్మ, జడ్పీటీసీ పెద్దిరాజు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భీమడోలు గ్రామానికి చెందిన అన్నదాసు లక్ష్మి అనే మహిళకు ఎన్‌ఎఫ్‌బిఎస్ పథకంలో మంజూరైన 5 వేల రూపాయల మంజూరు ప్రతాన్ని ఎమ్మెల్యే అందజేశారు.



మట్టి వినాయక ప్రతిమలు చూపుతున్న విద్యార్థినుల

పర్యావరణ హితంగా పండుగ చేసుకుందాం

నిడమర్రు: తొలి పండుగగా చేసుకునే వినాయక చవితిని పర్యావరణ హితంగా ప్రతీ ఒక్కరూ చేసుకోవాలని నిడమర్రు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు అన్నారు. సోమవారం నిడమర్రు ఉన్నతపాఠశాల విద్యార్థులు మట్టివినాయకుడి ప్రతిమల తయారీని ప్రదర్శించారు. మట్టివినాయకులను తయారుచేసే విధానం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇటీవల హానికరమైన రసాయనాలతో కూడిన వినాయక ప్రతిమల తయారీలో ఉపయోగిస్తున్నారని వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం అనంతరం ఆయా చెరువుల్లోని మంచినీటి వనరులు కలుషితం అవుతున్నాయని అన్నారు. పండుగ పేరుతో పర్యావరణానికి హాని చేయకూడదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యం.మధుసూదనరావు, కృష్ణ, సత్యనారాయణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన స్థాయి పెంచాలి

నిడమర్రు: నేషనల్ ఎక్విప్‌మెంట్ సర్వే ఆధారంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచడానికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషిచేయాలని ఎంఈవో వంగపండు నరసింహమూర్తి అన్నారు. సోమవారం పెదనిండ్రకొలను ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులకు వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50మంది ఉపాధ్యాయులు వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మన టీవీ ద్వారా ఎస్ఇఆర్టీ, ఎస్ఎస్ అధికారులు నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వేలో రాష్ట్ర విద్యార్థుల కార్యక్రమంలో మాజీ ఎంఈవో పాశం పాండురంగారావు, ప్రధానోపాధ్యాయులు జల్లా శ్రీరామచంద్రమూర్తి, అడబాల అప్పారావు, మద్దా వెంకటరత్నం, ఎన్.గోవర్ధనరావు, జయప్రకాష్‌నారాయణ, యం.రామకృష్ణ, బంగార్రాజు పాల్గొన్నారు.



భీమేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

శ్రావణమాస అమావాస్య పూజలు

నిడమర్రు: శ్రావణ మాసం, అమవాస్య, సోమవారం పర్వదినం సందర్భంగా మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. అమవాస్య సోమవారం రావడంతో విశిష్ట తిధిగా భావించి 100 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఈ తిది వస్తుందని పండితులు చెప్పడంతో భక్తులు అధిక సంఖ్యలో దేవాలయాలను సందర్శించారు. పెదనిండ్రకొలను భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అధికంగా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ వైకెవి అప్పారావు

కల్తీపై అప్రమత్తంగా ఉండాలి

ఉంగుటూరు: రేషన్ సమస్యలపై ఎప్పటికప్పుడు వీఆర్వోలు, డీలర్లు తమకు సమాచారం అందించాలని తహసీల్దార్ అప్పారావు కోరారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో ఉంగుటూరు మండల ఆహార సలహామండలి సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ నిమ్మగడ్డ జయశ్రీ మాట్లాడుతూ ప్లాస్టిక్ బియ్యం, కల్తీఆహారం, కల్తీపచ్చళ్ళు వంటి అంశాలు వెలుగులోకి వస్తున్నాయని దీనిపై సభ్యులు గాని, వీఆర్వోలు అప్రమత్తంగా ఉండి తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో గుత్తికొండ వెంకటకృష్ణారావు, డీలర్ల తరపున మండల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు దాసరి రమణారావు, ఆర్ఐ సౌజన్యామణి, వీఆర్వోలు పాల్గొన్నారు.

కౌలు రైతుల నిరసన

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం ఎస్‌బీఐ వద్ద సోమవారం కౌలురైతులు మోకాళ్ళపై నిల్చొని బ్యాంకు అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏపీ కౌలురైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ భూమిని సాగు చేసే వారికి మాత్రమే బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. కైకరం స్టేట్‌బ్యాంకులో భూ యజమానులు సాగు చేయకుండా రుణాలు తీసుకున్నారనే సాకుతో కౌలురైతుల బ్యాంకు ఖాతాల్లో రద్దుపరచడం పట్ల మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌలురైతుల సంఘం ఉంగుటూరు మండల కన్వీనర్ కొర్మిఅప్పారావు, కౌలురైతులు రామకృష్ణ, జి.వీరాంజనేయులు, లంక శ్రీను, ఉత్తరవెల్లి నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ఇంటర్వ్యూలు

ఉంగుటూరు:ఉంగుటూరు మండలంలో జరుగుతున్న సోపానం ఇంటర్వ్యూల్లో భాగంగా సోమవారం కైకరం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో జె.రేణుకమ్మ ఆధ్వర్యంలో మండల కమిటీ, పంచాయతీ కార్యదర్శి ఎస్.లక్ష్మీదేవి సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కైకరం, అక్కుపల్లి గోకవరం, తిమ్మాయిపాలెం గ్రామాలకు చెందిన 250 మంది అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాక్సిన్‌లు వేయించాలి

సిహెచ్ అగ్రహారం (గణపవరం): పిల్లలకు తట్టు,రుబెల్లా వ్యాక్సిన్‌లు వేయించాలని సిహెచ్ అగ్రహారం సర్పంచ్ కొరుపోలు రామలక్ష్మి కోరారు. సోమవారం గ్రామంలో పిల్లలకు వ్యాక్సిన్ వేయించే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ వ్యాక్సినేషన్‌ను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యసహాయకులు నామాలరాజు, గ్రామకార్యదర్శి శ్రీరంగ, ఉపాధ్యాయులు, వైద్య,ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.



బయోమెట్రిక్ పనిచేయక వేచి ఉన్న అభ్యర్థులు

సోపానం అభ్యర్థులకు బయోమెట్రిక్ కష్టాలు

నిడమర్రు: ప్రభుత్వం సోపానం ఇంటర్వ్యూల కోసం అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు నమోదు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఉదయం 10గంటలకు హాజరైన అభ్యర్థులు బయోమెట్రిక్ విధానం పనిచేయకపోవడంతో సాయంత్రం 4గంటల వరకు ఇంటర్వ్యూల కోసం పడిగాపులు పడాల్సి వచ్చింది. సోమవారం నిడమర్రు మండలపరిషత్ కార్యాలయంలో సోపానం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా బయోమెట్రిక్ హాజరు అభ్యర్థులను ఇబ్బందికి గురిచేసింది. ఉదయం నుంచి ఇంటర్వ్యూలకు హాజరైనప్పటికి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు నిర్వహించకపోవడం బాధ కలిగించిందని అభ్యర్థులు వాపోయారు. కార్యక్రమంలో జడ్పీటీసీ విప్పర్తి దివాకరరావు, ఎంపీపీ నిమ్మల మాణిక్యాలరావు, గోదావరి గ్రామీణబ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, ఎంపీడీవో దామోదరరావు, సూపరింటెండెంట్ శ్రీలక్ష్మీ, జన్మభూమి కమిటీసభ్యులు పాల్గొన్నారు.



రామచంద్రరావును పరామర్శిస్తున్న ఎంపీ మాగంటి బాబు

రామచంద్రరావుకు ఎంపీ బాబు పరామర్శ

గణపవరం: తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు రామచంద్రరరావును ఏలూరు పార్లమెంట్ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) పరామర్శించారు. నాయుడు రామచంద్రరరావు సతీమణి వీరరాఘవమ్మ ఇటీవల మృతిచెందింది. ఎ.గోపవరంలో నాయుడురామచంద్రరరావును పరామర్శించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

గణపవరం: పరిసరాల పరిశుభ్రతకు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయమని చింతలపాటి బాపిరాజు ప్రభుత్వ ప్రిన్సిపాల్ అరుణకుమారి అన్నారు. సోమవారం గణపవరంలోని మారెమ్మగుడి నుంచి బావాయిపాలెం చెరువు వద్ద వరకు విద్యార్థులు డ్రెయినేజీ పూడిక తీశారు. పూడుకుపోయిన మట్టిని తొలగించి మురుగుపారుదలకు సౌకర్యం కల్పించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి నల్లిరవి, విద్యార్థులు సాయికిరణ్, సాయిబాబు, కిరణ్ పాల్గొన్నారు.

నేటి నుంచి సోపానం ఇంటర్వ్యూలు

భీమడోలు : ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు భీమడోలు మండలంలోని కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. 22వ తేదీన పోలసానిపల్లి, సూరప్పగూడెం గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఉదయం 11 గంటలకు, గుండుగొలను దరఖాస్తుదారులకు మధ్యాహ్నం 2 గంటలకు, 23న కోడూరుపాడు ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆగడాలలంక, చెట్టున్నపాడు, 24న అంబరుపేట, పూళ్ళ, దుద్దేపూడి, కురెళ్ళగూడెం దరఖాస్తుదారులకు, 28, 29 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి భీమడోలు గ్రామంలోని దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. దరఖాస్తుదారులంతా కులధ్రువీకరణ, ఆన్‌లైన్ దరఖాస్తుల వివరాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఇంటర్వ్యూలు స్క్రీనింగ్ కమిటీ సమక్షంలో బయోమెట్రిక్ యాప్ ద్వారా నిర్వహిస్తామన్నారు.

స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

ఆచంట: స్వయం ఉపాధి సోపానం కింద దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వల్లూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలో 290 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా 180 మంది లబ్ధిదారులు హాజరయ్యారని ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. బ్యాంక్‌కు సంబంధించి 63 యూనిట్లు మంజూరు కాగా 63 మందిని ఎంపిక చేశామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా పద్మ కుమారి, బ్యాంక్ మేనేజర్ ఆర్.రవింద్రకుమార్, సెలక్షన్ కమిటీ సభ్యులు బీరా నర్సింహ మూర్తి, బండి ప్రసాద్, యేడిద శ్రీనివాస్, తాళం శ్రీనివాస్, గుండుబోయిన సతీష్, సలాది రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ సర్వెంట్



అనుమతిలేనిదే విగ్రహాలు పెట్టకూడదు

తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు, పెనుగొండ

ప్రభుత్వ స్థలాల్లో విగ్రహాలు పెట్టాలనుకుంటే ప్రభుత్వ శాఖ అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా పెట్టిన విగ్రహాలను తొలగించాలని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఇచ్చింది. 2003లో రాష్ట్రప్రభుత్వం జీవో నెంబర్ 55 ప్రకారం అనుమతి లేనిదే విగ్రహాలు పెట్టకూడదు. 2013లో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 విడుదల చేసింది. దీని ప్రకారం ఎవరైన అనుమతి లేకుండా ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేస్తే తొలగించి రెవెన్యూ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తాం.

● పెనుగొండ

విగ్రహాల తొలగింపు

● అనుమతి లేకుండా విగ్రహాల ఏర్పాటు తగదు

● తహసీల్దార్ శ్రీనివాసరావు



విగ్రహాల తొలగింపును పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు



గాంధీ బొమ్మల సెంటర్లో విగ్రహాలను తొలగిస్తున్న దృశ్యం

పెనుగొండ : రాత్రికి రాత్రే దేశనాయకుల ప్రతిమలు గాంధీబొమ్మల దిమ్మపై కొలువుతీరడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో 14వ తేదీ రాత్రి విప్లవవీరుడు భగత్‌సింగ్ విగ్రహం గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేశారు. 15వ తేదీ రాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేసి దిమ్మపై చుట్టూ కాంక్రీటు వేశారు. ఈ విగ్రహాలు చూసి పలువురు ఆశ్చర్యపోయారు. ఆదివారం సాయంత్రం అందరూ చూస్తుండగానే భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాన్ని కొందరు వ్యక్తులు తీసుకువచ్చి కొత్త విగ్రహాల పక్కనే పెట్టారు. దీంతో రాజకీయ నాయకుల బొమ్మలు పెడతామని కొందరు, నేతల విగ్రహాలు పెడతామని మరికొందరు చర్యలకు దిగారు. దీనిపై పంచాయతీ నుంచి కలెక్టర్‌కు ఫిర్యాదు వెళ్లడంతో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పెనుగొండ తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసుల పర్యవేక్షణలో పంచాయితీ సిబ్బంది కొత్తగా ఏర్పాటు చేసిన మూడు విగ్రహాలను తొలగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

నిబంధనల మేరకు తొలగింపు..

విగ్రహాల ఏర్పాటు చేయడానికి ఎలాంటి అనుమతులు లేవని, దీనిపై పెనుగొండ పంచాయతీ నుంచి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు తెలిపారు. సుప్రీంకోర్టు 2006లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రభుత్వ జీవో 18ని అనుసరించి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరని అన్నారు. అనుమతులు లేని విగ్రహాలను తొలగించాలన్న ఆదేశాలతో ప్రభుత్వం 2013లో జీవో జారీ చేసిందని తహసీల్దార్ వివరించారు.

పెనుగొండలో 144 సెక్షన్ అమలు..

విగ్రహాల తొలగింపుతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పెనుగొండలో 144 సెక్షన్ అమలు చేశామని పెనుగొండ ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి విగ్రహాలు పెట్టకూడదని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

విగ్రహాల తొలగింపు దారుణం

పెనుగొండలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్, భగత్‌సింగ్ విగ్రహాల తొలగింపు దారుణమని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు నల్లి రాజేష్ అన్నారు. పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్లో ఏర్పాటు చేసిన నేతల విగ్రహాలను సోమవారం తొలగించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇంత నిరంకుశంగా విగ్రహాలను తొలగించడం అమానుషమన్నారు. టీడీపీ దళితుల పక్షాన నిలబడ్డామని చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. జిల్లా మాలమహానాడు సమన్వయకర్త నన్నేటి పుష్పరాజ్ మాట్లాడుతూ రాజకీయం కోసం జాతీయ నాయకుల విగ్రహాలతో ఆటలాడితే ఊరుకోమని హెచ్చరించారు. విగ్రహాలను పునః ప్రతిష్ఠించకపోతే మాలమహానాడు ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. మరో గరగపర్రులా పెనుగొండ తమారవుతుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కర్రి జోగయ్య, గండి నగేష్, కొల్లాపు వేణు, సరెళ్ల శ్రీనివాస్, రావి నాగరాజు, తోట సుందరం, మట్టా సుందర్రావులు పాల్గొన్నారు.

మీకోసం కార్యక్రమానికి దరఖాస్తుల వెల్లువ

ఆచంట: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 20 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. గ్యాస్ కనెక్షన్ కోసం 10, ఇళ్ళ కోసం 5, రేషన్ కార్డు కోసం 4, ఎన్ఎఫ్‌బిఎస్ పథకం కోసం ఒక దరఖాస్తు వచ్చాయని ఆయన తెలిపారు. కార్యక్ర మంలో వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

మీకోసంలో ఏడు దరఖాస్తులు

పెనుమంట్ర: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్ర మంలో ఏడు దరఖాస్తులు అందాయని ఎంపీడీవో బి.రాంప్రసాద్ తెలిపారు. వాటిలో రెండు రెవెన్యూ శాఖకు రాగా, మూడు దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయానికి, రెండు దరఖాస్తులు పంచాయతీ కార్యాలయానికి వచ్చాయని ఎంపీడీవో తెలిపారు

మీకోసంలో 13 దరఖాస్తులు

పోడూరు : తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 13 దర ఖాస్తులు అందాయని ఎంపీడీవో ఎంఠె.ప్రసన్న తెలిపారు. వీటిలో వృద్ధాప్య పింఛన్లు కోసం 5 దరఖాస్తులు, గృహ నిర్మాణ రుణం మంజూరు కోసం ఒక దరఖాస్తు, రేషన్ కార్డులు కోసం 5 దరఖాస్తులు, ఇళ్ళస్థలాల కోసం 2 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో తెలిపారు.



పెనుమంట్రలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మీకోసంలో 10 దరఖాస్తులు

పెనుగొండ : మీకోసంలో పది దరఖాస్తులు అందాయని పెనుగొండ ఎంపీడీవో డీవీఎస్ పద్మిని తెలిపారు. ఇంటి స్థలం, రేషన్ కార్డు కోసం ఒక్కొక్కటి, వృద్ధాప్య పింఛన్ కోసం ఆరు, వితంతు పింఛన్ కోసం రెండు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రమేష్, హౌసింగ్ ఏఈ వెంకట్రాజు, పీఆర్ ఏఈ మణికుమార్, ఏవో రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాచారం..

నేడు ఆహార సలహా కమిటీ సమావేశం

ఆచంట: పోడూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆహార సలహా సంఘం కమిటీ సమావేశం నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అధ్యక్షతన నిర్వహిస్తామని తహ సీల్దార్ కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. సమావేశానికి ఆచంట, పోడూరు మండలాలకు చెందిన ఆహార సలహా కమిటీ సభ్యులు విధిగా హాజరు కావాలని తహసీల్దార్ కోరారు.

నేడు స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

పెనుమంట్ర: స్వయం ఉపాధి సోపానంలో 2017-18 సంవత్సరానికి బీసీ, ఎస్సీ కాపు, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం కార్పొరేషన్ మంజూరు చేసే రుణాలకు మార్టేరు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిధిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈ నెల 22న ఉదయం పది గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో బొలిశెట్టి రాంప్రసాద్ తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

పోడూరు : అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పోడూరు ఎంపీపీ గుంటూరి వాణిపెద్దిరాజు కోరారు. పండితవిల్లూరులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబాలను సోమవారం ఎంపీపీ గుంటూరి వాణిపెద్దిరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాటాడుతూ అగ్ని ప్రమాద బాధితులు మళ్లీ యథాస్థితికి రావాలంటే చాలా కష్టమని, వారికి ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని పెంచాలని, ఉచితంగా గృహ నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ పి. వెంకట్రావు

ఆధార్‌కు డబ్బులు వసూలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం

పెనుమంట్ర: మీ సేవా కేంద్రాల్లో ఆధార్ నమోదుకు డబ్బులు వసూలు చేస్తే నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పి.వెంకట్రావు హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల విజిలెన్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సభ్యులు మార్టేరు మీసేవా కేంద్రంలో ఆధార్ నమోదుకు వంద రూపాయలు వసూలు చేస్తున్నారని తహసీల్దార్ దృష్టికి తేవటంతో ఆయన పైవిధంగా స్పందించారు. రేషన్ డిపోలను ప్రతీ నెలా 16 వరకు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. మండల విజిలెన్స్ కమిటీ సభ్యులు రేషన్ డిపోలను సందర్శించాలన్నారు.

జీవకోటికి మొక్కలే ఆధారం

వేమవరం(ఆచంట) : జీవకోటికి మొక్కలే ఆధారమని ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజాప్రతినిధులు అన్నారు. వనం- మనం కార్యక్రమంలో భాగంగా సోమవారం వేమవరంలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా, పీహెచ్‌సీ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణం కలుషితమైందని, కాలుష్యం నుంచి మానవాళిని రక్షించుకోవాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచి సంరక్షించాలని కోరారు. సర్పంచ్ కనపాల స్వర్ణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పితాని తనయుడు వెంకట్, ఎంపీపీ మేకా పద్మకుమారి, జడ్పీటీసీ బండి రామారావు, ఎంపీటీసీ జి.ఆదిలక్ష్మి, జి.నాగలక్ష్మి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు బేసే కోట సత్యనారాయణ (బీకే), పార్టీ మండల అధ్యక్షుడు కేతా మీరయ్య, ఆచంట సర్పంచ్ బీరా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న పితాని వెంకట్, ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ తదితరులు



ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు : రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

అమృత్ పనులు పరిశీలన

భీమవరం టౌన్ : పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా రూ.8 కోట్ల నిధులతో చేపట్టిన ప్రధాన పైపులైన్ పనులపై సోమవారం విజిలెన్స్ డీఈ సత్య శ్రీనివాస్ పరిశీలన చేశారు. పనులు జరిగే ప్రాంతానికి వెళ్ళి పరిశీలన చేశారు.హెడ్‌వాటర్ వర్క్సు నుంచి వేంద్ర కాల్వగటు మీదుగా పట్టణానికి తీసుకువచ్చే పైపులైన్ పనులను ఇటీవల రూ.2కోట్లతో అభివృద్ధి చేసిన వేంద్ర కాల్వగట్టు రోడ్డు తవ్వి రోడ్డు వెయ్యడంపై ఆయన అధికారులను ఆరా తీశారు.అనంతరం మునిసిపల్ కమిషనర్ నాగనరసింహారావు, ఛైర్మన్ గోవిందరావుతో పైపులైన్‌కు సంబంధించిన అంశాలపై మాట్లాడారు.

లారీ ఢీకొని రిక్షా కార్మికునికి గాయాలు

భీమవరంక్రైం : తన భర్త రిక్షా తొక్కుకుంటూ వెళుతుండగా వేగంగా వస్తున్న లారీ ఢీకొనడంతో గాయాలయ్యాయని చినపేటకు చెందిన రాయితి మంగమ్మ వన్‌టౌన్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. మంగమ్మ భర్త నర్శింహులు సోమవారం ఉదయం తన రిక్షా తీసుకుని గంగానమ్మ గుడి సమీపంలో వెళుతుండగా వెనుక నుంచి వెళుతున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నర్శింహులకు తీవ్రగాయాలయ్యాయి. దీనితో అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. దీనిపై మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ యేసయ్య తెలిపారు.

మద్యం షాపు తొలగించాలంటూ ధర్నా

26,28 వార్డు ప్రజల ఆందోళన

భీమవరం క్రైం : భీమవరం రెస్ట్‌హౌస్ రోడ్డులోని గంగానమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని జాలర్ల సంఘం అధ్యక్షుడు కరుకు పోతురాజు అన్నారు. మద్యం షాపునకు వ్యతిరేకంగా సోమవారం జాలర్ల సంఘం, గంగానమ్మ గుడి కమిటీ సభ్యులు, 26, 28 వార్డుల ప్రజలు ఆందోళనకు దిగారు. పోతురాజు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఎక్కడైనా మద్యం షాపు ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలు ఒప్పుకుంటేనే ఏర్పాటు చేయాలని కానీ కొంతమంది వ్యాపారస్తులు పట్టించుకోకుండా సొమ్ము చేసుకోవడం కోసం ఎక్కడికక్కడ దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. రెస్ట్‌హౌస్ రోడ్డులోని 26,28 వార్డుల ప్రజలు ఎక్కువగా సందర్శించే ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఈ రోడ్డులో పలు కళాశాలలు ఉన్నాయని, నిత్యం వందలాది మంది విద్యార్థులు ఈ రహదారి గుండా వెళతారన్నారు. గంగానమ్మ దేవాలయం ఇక్కడ ఉందని, అలాగే ప్రతీ రోజూ చేపల మార్కెట్ ఇక్కడ జరుగుతున్నదని, ఎంతోమంది మహిళలు వస్తుంటారన్నారు.అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరారు. ఆందోళనలో జాలర్ల సంఘం కార్యదర్శి మోదు రాజు, కరుకు ఏడుకొండలు, ఇట్టా శ్రీను, కొక్కిరి గురుమూర్తి, కరుకు కొండమ్మ,కొక్కిరి లక్ష్మి, కాసరపు మహాలక్ష్మి,కుమారి, 26,28 వార్డుల ప్రజలు ఉన్నారు.


మద్యం షాపు ఏర్పాటు చేయొద్దంటూ ధర్నా చేస్తున్న జాలర్ల సంఘం, గంగానమ్మ గుడి కమిటీ సభ్యులు


సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఇన్నర్ వీల్ సభ్యులు

మట్టి వినాయకులనే పూజించాలి

అవగాహన ర్యాలీ నిర్వహించిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

భీమవరం అర్బన్ : వినాయక చవితికి మట్టి వినాయక విగ్రహాలతోనే అంతా పూజలు నిర్వహించుకోవాలని రసాయినాలతో కూడిన రంగు విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణకాలుష్యం, నీటికాలుష్యంతో అనారోగ్య పరిస్థితులు ఏర్పాడతాయని ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి బీవీ రత్నమాల అన్నారు. సోమవారం 4,5 వార్డుల్లో ఆయా స్కూల్స్ హెడ్‌మాస్టర్లు, విద్యార్థులు, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డీఎన్ఆర్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ హెచ్ఎం నిర్మాలాదేవి, ఎస్‌హెచ్‌బీఆర్ఎం హైస్కూల్ హెచ్ఎం శ్రీహరిరాజు, సెయింట్ మేరిస్ హైస్కూల్ హెచ్ఎం, ఇన్నర్‌వవీల్ సభ్యులు గంధం శ్రీదేవి,శేషు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు

చిరంజీవి ఫ్యాన్స్ సేవా కార్యక్రమాలు

భీమవరం టౌన్ : మెగా ఫ్యాన్స్ అంతా ఆయన అడుగుజాడల్లోనే ఉంటూ రక్తదానం, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల్లో ముందుంటున్నామని జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు ఉండపల్లి రమేష్‌నాయుడు అన్నారు. పట్టణంలో డాక్టర్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. అరుణోదయ మనోవికాస కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అరుణోదయ మనోవికాస కేంద్రం విద్యార్థులచే కేక్‌ను కట్ చేయించి అందరికీ పంచారు.చిరంజీవి యువత పట్టణ అధ్యక్షుడు చల్లా రాము మాట్లాడుతూ చిరంజీవి సినీరంగ ప్రవేశం నుంచి ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. ఆగష్టు 22వ తేదీన చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని రక్తదానం, పేదలకు అన్నదానం తదితర సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తోట శేషు, యాతం స్వామి, యర్రంశెట్టి శ్రీనివాస్, ఆకుల జయ, సయ్యద్ ఖాజా, అనగాని సురేష్, ఎండీ ఖాజావల్లి, డైరెక్టర్ చింతలపాటి అరుణాదేవి తదితరులు పాల్గొన్నారు.


స్వామివారికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

సోమేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి

భీమవరం టౌన్ : పంచారామ క్షేత్రమైన గునుపూడిలోని సోమేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణమాసం అఖరు రోజు, అమావాస్య, సోమవారం రావడంతో గోధుమ వర్ణంలో ఉన్న సోమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామునుంచి భక్తుల రాకతో ఆలయం భక్త జనసందోహంగా మారింది. పదిగంటల ప్రాంతానికి క్యూలైన్‌లు భక్తులతో నిండిపోయింది.దేవస్థానం సిబ్బంది క్యూలైన్‌లను క్రమబద్ధీకరించారు. ఆలయ ఈవో కేశవ కుమార్,దేవస్థానం ఛైర్మన్ వేగేశ్నరంగరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్చకులు కందుకూరి సోంబాబు, చెరుకూరి రామకృష్ణలు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.


పేదలకు అన్నం పంపిణీ చేస్తున్న దృశ్యం

మిగిలిన ఆహార పదార్థాలు పడేయవద్దు

భీమవరం టౌన్ : మన ఇళ్ళల్లో శుభకార్యాలు నిర్వహించేటప్పుడు మిగిలిన ఆహార పదార్థాలను పడవేయ్యకుండా తమకు అందిస్తే కొంతమంది అన్నార్తుల ఆకలిని తీర్చగలుగుతానమని సుంకర దాసు మిత్రబృదం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డులోని సుమారు 200 మందికి భోజనాన్ని అందించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమని అటువంటి దైవ ప్రసాదాలైన పదార్థాలను అకలితో ఉన్న వారికి అందిస్తే వారి ఆకలి తీరుతుందన్నారు. కార్యక్రమంలో సుంకర దాసు, అల్లు శ్రీనివాస్, విజయ్, శాంత కుమార్,మౌళీ, ధర్మా పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలు వినియోగించుకోండి

భీమవరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా వృద్ధులకు, వికలాంగులకు. వితంతువులకు 14 సంవత్సరాలలోపు అనాథలైన బ్రాహ్మణులను ఆదుకునేందుకు కశ్యప, ఆశయ, ఆహార కల్పన పథకాలు తిరిగి ప్రారంభించారని, నియోజకవర్గ కార్పొరేషన్ సమన్వయకర్త చెరుకుపల్లి సంతోష్ తెలిపారు. వివరాలకు చెరుకుపల్లి సంతోష్ 9059 691543 నెంబర్‌లోగానీ, అధికారిక వలంటీర్ వేలూరి శ్రీధర్, 99853 99905 నెంబర్‌లల్లో సంప్రదించాలని కోరారు.


ధర్నా చేస్తున్న డాక్ సేవక్ సిబ్బంది

సమస్యలు పరిష్కారం కోసం తపాలా డాక్ సేవక్‌ల ఆందోళన

భీమవరం టౌన్ : ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు భీమవరం డివిజన్ తపాల శాఖ డాక్ సేవక్స్ నిరవధిక సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం డివిజన్ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద తమ నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ డివిజన్ కార్యదర్శి పమ్మి జయంతరావు,అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమ పట్ల చిన్నచూపు చూస్తోందని జీడీఎస్ కమిటీలు పలు సానుకూల సవరణలను ప్రతిపాదించినా అమలుకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం దారుణమన్నారు. తమ డిమాండ్లను సాధించేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. పాలకొల్లు బ్రాంచి నుంచి సేవక్స్ ర్యాలీగా వచ్చి ధర్నాలో పాల్గొన్నారు. జీడీఎస్ కమిటీ రిపోర్టులను తక్షణమే అమలు చెయ్యాలని, 8 గంటల పనిని కల్పించి రెగ్యులరైజ్ చెయ్యాలని, టార్గెట్‌ల పేరుతో వేధించటం ఆపాలని నినాదాలు చేశారు.నాయకులు బీఎస్ఆర్ నాగరాజు, జి.గణపతిరావు డి.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.


వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

చవితి పండుగ సరదాగా నిర్వహించండి

ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ గురించి ప్రతీఒక్కరికీ తెలియచేయండి

దొంగతనాలు అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి : వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వరరావు

భీమవరంక్రైం : దొంగతనాలు అరికట్టేందుకు పోలీస్ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్ఎంఎస్) యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, దాన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని భీమవరం వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు సంస్థలు, యువత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సోమవారం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ ద్వారా ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే వారిని వెంటనే పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని, దీన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.అనంతరం ఈ నెలలో వచ్చే వినాయకచవితి ఉత్సవాలను ప్రతీఒక్కరూ ఆనందంగా గడుపుకోవాలని కోరారు. ఎవరైనా సరే విగ్రహాలను ఏర్పాటు చేస్తే నిబంధనలు తప్పక పాటించాలని, పోలీస్, మునిసిపాలిటీ, రెవెన్యూ అధికారుల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. మైక్, కార్యక్రమాలు, తదితర ఊరేగింపులు జరిపే వారు ముందస్తుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో రాతపూర్వకంగా తెలియచేయాలని, పోలీస్ వారు అనుమతిస్తేనే అది నిర్వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూచించారు.స్టేషన్ రైటర్ సత్యనారాయణ, సిబ్బంది మధు, రాజేష్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు కుంకుమపూజలు

భీమవరం టౌన్ : అమావాస్య సందర్భంగా గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో సోమవారం కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు శేషుకుమార్ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజను చేసుకున్నారు.అమ్మవారిని ప్రత్యేకంగా అలంకారం చేశారు.కార్యక్రమంలో దేవస్థానం ఈవో తోట శ్రీనివాస్, ఛైర్మన్ పుల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలి

భీమవరం అర్బన్ : దళిత క్రైస్తవులను వెంటనే ఎస్సీ జాబితాలోకి చేర్చాలని,దళిత క్రైస్తవులకు సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని దీనిపై తీవ్రమైన పోరాటం చేస్తామని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంటా సుందరకుమార్ అన్నారు. సోమవారం స్థానిక 13వ వార్డు బేతని గరల్స్ హైస్కూల్‌లో దళిత ఐక్యవేదిక, క్రైస్తవ పాస్టర్స్ సమావేశం నిర్వహించారు. సుందర కుమార్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు కావస్తున్న చాలా మంది దళితుల జీవితాలు మారలేదని, దళితక్రైస్తవులు సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరంగా తీవ్ర అణిచివేతకు గురైయ్యారన్నారు. దళితులకు, దళిత క్రైస్తవులకు శ్మశాన వాటికలు లేవని ప్రభుత్వం వాటిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు .

పబ్లిక్ సర్వెంట్



దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో కుల ధృవీకరణపత్రం జారీ

పాము సాల్మన్‌రాజు,
గునుపూడి వీఆర్వో, భీమవరం

విద్యార్థులు ప్రస్తుతం కుల ధృవీకరణపత్రం దరఖాస్తు చేసుకోవడానికి విధిగా వారి ఆధార్‌కార్డు, రేషన్ కార్డుతో పాటుగా టీసీ ఖచ్చితంగా జతచేసి మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే రెండు రోజుల్లో వారికి కుల ధృవీకరణపత్రం జారీ చేయబడుతుంది. అలాగే రైతులకు సంబంధించి ముటేషన్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే 21 రోజుల్లో ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుంది. అలాగే ఈ మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసే రైతులు విధిగా లింకు దస్తావేజుల జిరాక్స్, దస్తావేజుల జిరాక్స్‌లు, పన్ను రసీదు, ఆధార్‌కార్డు, ఫొటోతో మీసేవ ద్వారా ఆన్‌లైన్ చేసుకోవాలి. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులో పేర్లు, చిరునామా మార్పులకు సంబంధిత సర్టిఫికెట్లతో మీ సేవ ద్వారా చేర్పులు, మార్పులు చేసుకోవచ్చు.

● భీమవరం అర్బన్

వర్షం వస్తే చిత్తడి..చిత్తడే

వీరవాసరం: ఒక మోస్తరు వర్షం కురిస్తే వీరవాసరం వీధులు చిత్తడిగా మారతాయి. భారీ వర్షం అయితే వీధులన్నీ జలమయమే.. నీరు వెళ్ళాక మురుగులోనే నడక. ఇదీ వీరవాసరం వీధుల పరిస్థితి.. ఇంతకన్నా అధ్వాన పరిస్థితి ప్రభుత్వ కార్యాలయాల వద్ద కనపడుతుంది. కనీసం కార్యాలయంలోకి వెళ్ళాలంటే బురద అంటకుండా లోపలకు వెళ్ళలేని పరిస్థితులు ఉన్నాయి. వర్షం వస్తే కొన్ని కార్యాలయాల ముందు ఇలా కనబడుతుంది.

కార్యాలయాల ముందు బురద..బురద



టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయం ముందు..



వ్యవసాయ శాఖ కార్యాలయంలోకి...



జడ్పీహైస్కూల్ ముందు భాగంలో..



సౌభాగ్యనగర్‌లో పర్యటిస్తున్న టీడీపీ నాయకులు, 7వ వార్డు కౌన్సిలర్

వార్డులో సమస్యలు పరిష్కరిస్తా

భీమవరం అర్బన్ : వార్డులో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి త్వరిగతిన పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగిస్తానని వార్డు కౌన్సిలర్ దెందుకూరి ప్రభావతి అన్నారు. భీమవరం పట్టణంలోని 7వ వార్డు సౌభాగ్యనగర్‌లో సోమవారం ఆమె, టీడీపీ నాయకులు కాలనీని సందర్శించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు తమ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదని, పారిశుధ్యం, భారతీయ విద్యాభవన్స్ నుంచి సుమారు కిలోమీటరు రోడ్డు గోతులమయంగా ఉండటంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకువెళ్ళారు. దీనితో స్పందించిన వార్డు కౌన్సిలర్ ప్రభావతి, టీడీపీ నాయకులు వీధివీధికి తిరుగుతూ సమస్యలను గుర్తించారు. వార్డులో ఉన్న సమస్యలను మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైయినేజీ సమస్య, చెత్తకుండీల సమస్య లేకుండా ఏ రోజుకారోజు మునిసిపల్ పారిశుధ్య కార్మికులచే వాటిని శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోతులమయంగా ఉన్న రోడ్డును కూడా అధికారులతో మాట్లాడి త్వరలోనే వేయిస్తామని టీడీపీ పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గున్నేశ్వరరావు, వార్డు టీడీపీ ప్రెసిడెంట్ ఉప్పు ఏడుకొండలు తెలిపారు. కమిటీ సభ్యులు పెద్దిరాజు, వార్డు టీడీపీ కార్యకర్తలు పరిశీలించారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో, తదితరులు

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలకు 300 మంది హాజరు

వీరవాసరం : 2017-18 సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి సోపానం రఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈనెల 16 నుంచి 29 వరకు ఈ ఇంటర్వ్యూలు జరగనున్నాయి. సోమవారం వీరవాసరం ఇండియన్ బ్యాంక్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 2016-17, 2017-18 సంవత్సరానికి సంబంధించి బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి 367 మంది దరఖాస్తుదారులుండగా సోమవారం నాటి ఇంటర్వ్యూలకు 300 మంది హాజరయ్యారు. వీరందరికీ మూడు బృందాలుగా బయోమెట్రిక్ ఏర్పాటు చేసి వేలిముద్రలను స్వీకరించారు. బయోమెట్రిక్ యంత్రాలు మొరాయించడం, సర్వర్లు బిజీగా ఉండటం వంటి కారణాలతో అభ్యర్థులు బయోహాజరులో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి పొద్దుపోయే వరకు ఇంటర్వ్యూలు కొనసాగాయి. ఇంటర్వ్యూలను ఎంపీడీవో జగదాంబ, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, కొణితివాడ సర్పంచ్ యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు (చినబాబు), ఎంపీటీసీ రొంగల కృష్ణవేణి, నూకల రమేష్‌నాయుడు, ఇండియన్ బ్యాంకు మేనేజర్ ఫణికుమార్ తదితరులు నిర్వహించారు. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

తహసీల్దార్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికుల ధర్నా

వీరవాసరం: భవన నిర్మాణరంగ కార్మికులు ఆందోళనకు దిగారు. వీరవాసరంలో ఎంపీ తోట సీతారామలక్ష్మి మంజూరు చేసిన నిధులతో నిర్మించనున్న భవన నిర్మాణరంగ కార్మికుల భవనానికి సంబందించి విలేకరి అంటూ ఒకరు వేధింపులకు పాల్పడుతున్నాడని ఇతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు.డిప్యూటీ తహసీల్దార్ మహేష్ దేవరకు వినతిపత్రం అందచేశారు.



రైల్వేస్టేషన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

రైల్వేస్టేషన్ శుభ్రం చేసిన విద్యార్థులు

వీరవాసరం: ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ పిలుపు మేరకు ప్రతీపౌరుడు స్పందించి వారువంతు సహకారం అందించాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ సలహాసభ్యుడు చెరుకువాడ రంగసాయి అన్నారు. సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా వీరవాసరం డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులు రైల్వేస్టేషన్ శుభ్రపరిచారు. రైల్వే ప్రయాణికులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ రైల్వే శాఖ నిర్వహిస్తున్న రైల్వే పక్వాడా పక్షోత్సవాలలో స్వచ్ఛంధ సంస్థలు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొని రేల్వేస్టేషన్ పరిశుభ్రం చేయడం ఒక స్ఫూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కురెళ్ళ నరిసింహరావు, గుండా రామకృష్ణ, రైల్వేస్టేషన్ మాస్టర్ రామలింగేశ్వర్రావు,అరసవిల్లి సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మీకోసంలో ఏడు ఫిర్యాదులు

వీరవాసరం: సోమవారం తహాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో అధికారులకు ఏడు వినతి పత్రాలు అందాయి.చింతలకోటి గరువు గ్రామానికి చెందిన లంకలపల్లి సత్యనారాయణ, మరికొందరు రైతులు వినతిప్రతం అందజేశారు. తమసాగుభూమి సమీపంలో రొయ్యల సాగునకు చెరువులు తవ్వటానికి సన్నాహాలు చేస్తున్నారని అనుమతులు ఇస్తే తమ సాగుభూములకు నష్టం వాటిల్లుతుందని అనుమతులు ఇవ్వద్దు అని కోరారు. వీరవాసరం గ్రామం నుంచి ఐదు ఫిర్యాదులు అందాయి. నివాస గృహాల మధ్య విచ్చల విడిగా మాంసం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని వీటిని డైలీ మార్కెట్ కు తరలించేలా చర్యలు తీసుకోవాలని కాసాని సత్యనారాయణ ఫిర్యాదు చేశారు.అలాగే నక్కెళ్ళ శివరామకృష్ణ వేంద్ర దివాకర్, తంగేడి అప్పారావులు స్థానిక సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. మెంటేపూడికి చెందిన కొళ్ళా వెంకట్ మద్యం షాపుపై ఒక ఫిర్యాదు చేయగా భవన నిర్మాణరంగ కార్మికులు మరో ఫిర్యాదు అందించారు. ఎంపీడీవో జగదాంబ., డీటీ మహేష్ దేవర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'నంద్యాలలో టీడీపీకి ఓటేయొద్దు'

భీమవరంరూరల్ : జనాలకు వ్యతిరేకంగా నష్టపరిచేలా ఫుడ్‌పార్కు నిర్మాణం చేపట్టిన టీడీపీకి నంద్యాల ఎన్నికల్లో ఓటు వేయొద్దంటూ తుందుర్రు, జొన్నలగరువు, కంసాలబేతపూడి గ్రామాల్లోని గోదావరి మెగా ఆక్వాఫుడ్‌పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. తుందుర్రు గ్రామం నుంచి కంసాలబేతపూడి వరకు ర్యాలీ కొనసాగించి టీడీపీకి ఓటు వేయొద్దంటూ నినాదాలు చేశారు.

బస్సుల కోసం విద్యార్థుల అవస్థలు

గంటల తరబడి పడిగాపులు..ఆలస్యంగా పాఠశాలలకు

భీమవరం రూరల్ : ప్రాథమిక పాఠశాల విద్యవరకు విద్యార్థులకు పెద్దగా ఇబ్బందులు ఉండవు..క ఆనీ జిల్లా పరిషత్ పాఠశాలకి వెళ్ళాలంటే గ్రామాల్లో కొంత దూరం ప్రయాణం చేయాల్సిందే. ఇలాంటి తరుణంలో ఆర్టీసీ బస్సుల రాకపోకలు తగ్గిపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. దీంతో పాఠశాలలకు ఆలస్యంగా వెళుతున్నాం. ఉపాధ్యాయులతో దండన, చదువులో వెనుకబడటం వంటివి జరుగుతున్నాయి. భీమవరం మండలంలోని వెంప వెళ్ళేందుకు ఆటోలు, ప్రైవేట్ బస్సులు ఒకటో, రెండో ఉండటంతో పెదగరువు, చినగరువు గ్రామాలకు చెందిన విద్యార్థులు వెంప జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్ళడానికి పడిగాపులు కాయాల్సి వస్తోంది. 10 గంటలకు పాఠశాల సమయమైతే 8.30 నుంచి రహదారి మీదే వాహనాల కోసం ఎదురుచూడటం ఎప్పటకీ రాకపోవడంతో వారు నిరుత్సాహానికి లోనవుతున్నారు. ఎట్టకేలకు ఆటో వస్తే వాటిపై ఎక్కి పాఠశాలలకు వెళుతున్నారు.వారు కూడా అధిక మొత్తం తీసుకోవడంతో విద్యార్థులకు భారంగా మారుతోంది. ఆర్టీసీ సౌకర్యం ఏర్పాటు చేయాలని పలుమార్లు ఆ ప్రాంతవాసులు వినతులు ఇచ్చినా ఉపయోగం లేకుండాపోయింది. గొల్లవాని తిప్ప, దిరుసుమర్రు, నాగిడిపాలెం, తోకతిప్ప, గూట్లపాడు తీరప్రాంత గ్రామాల విద్యార్థులకు అరకొర ఆర్టీసీ బస్సులు ఉండటం, ఒక్కొక్కసారి అవి కూడా వెళ్ళకపోవడంతో ఆ ప్రాంతవాసులు కూడా చదువుకు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది..రహదారులు బాగున్నా ఆర్టీసీ బస్సులు వెయ్యక పోవడంపై ఆవేదన వ్యక్తం అవుతోంది.



వెంపలో వాహనాలు లేక పాఠశాలకు నడిచి వెళుతున్న విద్యార్థులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం	:	99854 11550
,, రూరల్	:	94414 48581
,, టౌన్	:	94406 25154
,, క్రైం	:	98665 93356
,, అర్బన్	:	99481 40404
వీరవాసరం	:	98667 41833

సినిమా గైడ్ :

వీరవాసరం :
వీరహనుమాన్ లై
రామకృష్ణ (కొణితివాడ) జయజానకీ నాయక